18-01Pg1exHMNWJQEBPRCKLT.qxd:18-01Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:11 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 14 వెల: 6.50






18-1pg2exHMNWJQERP.qxd:18-1pg2exHMNWJQERP.qxd 1/1/02 7:47 AM Page 1





క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి రూ.25లక్షల చెక్కును అందిస్తున్న సిఎం చంద్రబాబు

## నితీష్ కుమార్ రెడ్డిని అభినందించిన సిఎం చంద్రబాబు

### రూ.25లక్షల ప్రోత్సాహక బహుమతి అందజేసిన సీఎం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఆస్ట్రేలియా టూర్ లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డిని సీఎం అభినందించారు. సీఎంను ఆంధ్ర క్రికెట్ అసోసియషన్ అపెక్స్ బాడీతో కలిసి కలిసామని నితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆస్ట్రేలియాలో 100 చేసినా మ్యాచ్ కోల్పోవడం బాధ అనిపించిందని వెల్లడించారు. క్రికెట్ అనేది ఒక టీం గేమ్ అందరూ రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. లాస్ట్ రెండు ఇన్నింగ్స్ లో కాస్త తడబడ్డా అంతకు ముందు ఇన్నింగ్స్‌లో లైన్ చివరలో వచ్చినా దేశం కోసం రన్స్ సాధించానన్నారు. నితీష్ కుమార్ ను కలిసిన విషయాన్ని చంద్రబాబు "ఎక్స్"లో పోస్ట్ చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన నితీష్ తెలుగు జాతికి మెరుస్తున్న స్టార్ అని అన్నారు. తన ప్రయాణంలో అతనికి మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నితీష్ మరెన్నో సెంచరీలు సాధించి రానున్న రోజుల్లో విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరఫున సభ్యులు అందరం నితీష్ తో సీఎంను కలిసామని ఎంపీ చిన్ని వెల్లడించారు. నితీష్ ప్రతిభకు తాము ప్రకటించిన 25 లక్షల చెక్ సీఎం ద్వారా అందించామన్నారు.

# నేడు రాష్ట్రానికి అమిత్‌షా

>> సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి రాత్రి 8.30కి విజయవాడ విమానాశ్రయంలో దిగుతారు. రోడ్డు మార్గంలో ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి 9 గంటలకు చేరుకుంటారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ముఖ్య నేతలతో కలిసి భోజనం చేస్తారు. కూటమి ప్రభుత్వ పాలన, రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహకారం , ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారు. రాత్రి 10.30కు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. ఆదివారం 19వ తేదీ ఉదయం బీజేపీ రాష్ట్ర నేతలతో కాసేపు సమావేశమవుతారు. 11.30కు కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌కు చేరుకుంటారు. అక్కడ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(ఎన్ఐడీఎం) సౌత్ క్యాంప్‌సను ప్రారంభిస్తారు. అక్కడ జరిగే సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర హోంమంత్రి అనితతో పాటుగా ఉన్నతాధికారులతో కలిసి పాల్గొంటారు. విభజన చట్టం ప్రకారం ఎన్ఐడీఎం ప్రాంగణానికి విజయవాడ సమీపంలో 2018మే 22న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. నిర్మాణం పూర్తి చేసుకుంది. ఇక, అమిత్ షా పర్యటన వేళ రాజకీయంగానూ కీలక చర్చ జరిగే అవకాశం ఉంది.

# తమాషాలు చేస్తే ఇబ్బందులే..

>> అని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు... ఇన్చార్జ్ మంత్రులు, ఎంపీలు, జిల్లాల వారీ పనితీరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ర్యాంకుల్లో కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చివరి మూడు స్థానాల్లో కడప, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి జిల్లాలు నిలిచాయి. సోషల్ మీడియా వినియోగంలో మంత్రి ఫరూక్ చివరి స్థానంలో నిలిచారు. ఈ విషయంలో చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలని అన్నారు. గత ఎన్నికల్లో 53 శాతం అనుకూల ఓటింగ్ నమోదైందని, దాన్ని 60 శాతానికి తీసుకెళ్లడంపై అందరూ కృషి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



పులికాట్‌లో పక్షుల విన్యాసాలు

## పులికాట్ తీరంలో నేటి నుంచి పక్షుల పండుగ

### ప్రారంభించనున్న మంత్రి దుర్గేష్

**సూళ్లూరుపేట, జనవరి 17 ప్రభాతవార్త :** పులికాట్, నేలపట్టు పక్షుల విశిష్టతను చాటుతూ గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ తిరిగి 18, 19, 20 తేదీల్లో మూడురోజుల పాటు పులికాట్ తీరంలో సందడి చేయనుంది. శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను లాంఛనంగా స్థానిక జూనియర్ కాలేజి మైదానంలో ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేలపట్టులో పక్షుల వీక్షణ, ఫిలిం షో, స్నేక్ షో, అటకానితిప్పలో పక్షుల వీక్షణతో పాటు వన్యప్రాణి విభాగం వారి ఎగ్జిబిషన్ స్టాల్, మ్యాజిక్ షో, ఇతర అంశాలు ఉంటాయి. అనంతరం బివిపాలెం పడవల రేవులో పడవ విహారం సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నేతృత్వంలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడురోజులు పాటు స్థానిక జూనియర్ కాలేజి మైదానంలో వేదికపై సినీనటులు, స్థానిక కళాకారులచే నృత్య ప్రదర్శనలు, మ్యాజిక్ షోలు, కూచిపూడి నృత్యాలు, ఫ్లెమింగో నృత్యంవంటి అంశాలను సందర్శకులను అలరించేందుకు సిద్ధం చేశారు. అలాగే సూళ్లూరుపేట పట్టణాన్ని శుక్రవారం నుంచి శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. పండుగకళ తీసుకొచ్చేందుకు అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తున్నారు. శనివారంజూనియర్ కాలేజి మైదానంలో కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన,వకృత్వ పోటీలు కూడా నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు సూళ్లూరుపేట ప్రాంత వాసులకు సంక్రాంతి పండుగ తర్వాత ఈ పక్షుల పండుగ మరింత ఆనందం చేకూర్చే విధంగా అధికార యంత్రాంగం కృషి చేస్తోంది.

# కేసులు పెండింగ్ పెట్టకండి

>> లపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబందిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విషయం పవన్ కల్యాణ్ అధికారు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ విధంగా కేసులు అపరిష్కృతంగా ఉండటం మూలంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేరని పవన్ అభిప్రాయపడ్డారు. సిబ్బంది తమ ఉద్యోగ కాల పరిమితిలో పదోన్నతుల్లోనూ వెనుకబడిన వారున్నారని గ్రహించామన్నారు. విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అభియోగాలు వచ్చిన వారిపై విచారణ ప్రారంభించినపుడు దానికి తగిన పత్రాలు అందుబాటులో ఉండటం లేదనీ, ఇది విచారణ జాప్యానికి కారణం అవుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ తన శాఖల పరిధిలో విజిలెన్స్ రిపోర్టుల ఆధారంగా తీసుకునే చర్యల్లో వేగం పెంచేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను సూచించారు. ఏదైనా విషయంలో అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తే ప్రాథమిక విచారణ పకడ్బందీగా జరపాలన్నారు. ప్రాథమిక విచారణలోనూ బలమైన సాక్ష్యాలు సేకరించాలని, విచారణాధికారికి, ఆరోపణలు వచ్చిన ఉద్యోగికి మధ్య సన్నిహిత సంబంధాలు లేకుండా తొలి దశలోనే నిరోధించాలని స్పష్టం చేశారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన, సక్రమమైన రీతిలో తిరిగి విచారించి వేగంగా వాటిని పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు.

# ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివస్

## నెలకో థీమ్‌తో కార్యక్రమాలు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ నెల నుంచి 12 నెలల పాటు నెలకో థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్‌తోను, ఫిబ్రవరిలో సోర్సు - రిసోర్సు, మార్చిలో అవైడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీయూజబుల్స్ వంటి థీమ్‌లను అమలు చేయాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాలని చెప్పారు. కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవతంగా నిర్వహించేందుకు కలెక్టర్లు తగిన శ్రద్ధ చూపాలన్నారు. నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహించాలని సూచించారు.

## ముక్కోణపు పోటీ ఉన్నా 'మహిళల'పైనే ఫోకస్

### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి,హస్తం,ఆప్ సిత్రవిచిత్రాలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీప్రధాన రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లపై ఫోకస్‌ను పెంచాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికల్లో మహిళా ఓట్లే గెలుపునకు కీలకం కావడంతో ఇపుడు బిజెపి కూడా మహిళా ఓటు బ్యాంకుపై ఫోకస్‌పెంచింది. వీటికితోడు 2015లో 67 స్థానాలు సాధించిన ఆప్ కూడా ఇపుడు మహిళా ఓట్లపైనే గురిపెట్టి మొదటినుంచి ఎక్కువ ప్రచారంచేసింది. ఆటోకార్మికులు, మహిళా ఓట్లతో హ్యాట్రిక్ సాధించవచ్చన్న ధీమాతో ఉంది. 2020లో 62 స్థానాలు గెలి చిన ఆప్ ఈసారి కూడా 70 స్థానాల్లో మూడొంతులు స్థానాలు మావేనని చెపుతోంది. ఇదిలా ఉంటే బిజెపి కూడా ఇపుడు మహిళలకు వరాలు కురిపిస్తోంది.

# పేదలకు భూపంపిణీ చర్యలు

>> కొన్ని రంగాలను లక్ష్యంగా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.బడ్జెట్ సమా వేశాలకు ముందు కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం.ఇళ్ల స్థలాలకు పట్టణాల్లో స్థలం లేకపోతే ఇల్లు ఇవ్వాలని నిర్ణయం. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి స్థలాలు సేకరణపై నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశాలు.అమరావతి, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇవ్వడంపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కేబినెట్.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చినా భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్ కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని భావించిన కేబినెట్. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ఉందని, అందుకు అనుగుణంగా ప్లాంట్‌ను నడపాలని భావించిన కేబి నఫ్రీ హోల్డ్‌లో ఉన్న 15 లక్షల 35 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్ అయిందని మంత్రి మనోహర్ చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం ఎంతో సహాయం చేస్తుందని అందువలన.. మనం కూడా కేంద్రానికి అదేవిధంగా సహాయం చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. శనివారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారని, ఆయనతో డిన్నర్ మీట్‌లో మూడు పార్టీల నేతలు కలుస్తారని సీఎం చెప్పారు. కొపర్తి, ఒర్వకల్లుతో పాటు రాయలసీమలోని పలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ల అభివృద్ధి కోసం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల్ని మినహాయిస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. పేదలందరికీ ఇళ్ల కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేసందుకు కేబినెట్ అను మతించింది. గతంలో ఏ పథకంలోనూ లబ్దిదారులు రుణాలు పొంది ఉం డకూడదని, ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలని వీటికి పరిమితులు పెట్టబోతున్నారు. గతంలో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లేఅవుట్ లు నివాస యోగ్యంగా లేనందున వాటిని రద్దు చేసి తిరిగి కొత్తగా కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. కొన్ని లేఅవుట్ లలో కొన్ని ఇళ్లు మాత్రమే కట్టి మిగతా ప్రాంతం ఖాళీగా ఉండటం వంటి కారణాల వల్ల ఇళ్లు కట్టుకోని వారి స్థలాల్ని రద్దు చేసి తిరిగి వేరే చోట ఇల్లు కట్టుకునేందుకు వారికి స్థలం కేటాయించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం ఉన్న సౌర విద్యుత్ యూనిట్లను పెట్టుకునేలా ప్రోత్సహించాలని మరో నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణలకు గురైన అభ్యంతరం లేని స్థలాల్లో పేదలకు నివాస స్థలాల్ని క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అందులో పనిచేసే ఉద్యోగులను కూడా పలు కేటగిరీలుగా విభజించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీన్ని రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ద్వారా అమల్లోకి తెస్తారు. గతంలో అనాలోచితంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు ప్రభావవంతంగా పనిచేయడం లేదనే ఆలోచన ఉన్నందున వాటిని మూడు కేటగిరీలుగా విభజించాలని కేబినెట్ నిర్ణయించింది. జనాభా ఆధారంగా సచివాలయాల్ని విభజిస్తారు. ప్రస్తుతం ఉన్న వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థ అలాగే కొనసాగుతుంది. అయితే జనాభా ఆధారంగా వాటి విభజన, ఉద్యోగుల కేటాయింపు ఉంటుంది. 3500 కంటే ఎక్కువ జనాభా ఉంటే 8 మంది సిబ్బందితో ఓ కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500- 3500 జనాభా ఉంటే ఏడుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500 కంటే జనాభా తక్కువగా ఉంటే ఆరుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయం ఏర్పాటవుతుంది. అందులో పనిచేసే ఉద్యోగుల్ని సైతం మూడు వర్గాలుగా విభజిస్తారు. టెక్నికల్, మల్టీపర్పస్, యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వీరిని విభజించాలని నిర్ణయించారు.సచివాలయాల హేతుబద్ధీకరణను పర్యవేక్షించేందుకు రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కమిటీలను నియమించబోతున్నారు. రాష్ట్ర స్థాయి కమిటీలో రెవెన్యూ మంత్రి ఛైర్మన్ గా, మున్సిపల్, హౌసింగ్ మంత్రులు, ఉన్నతాధికారులు ఉంటారు. జిల్లా కమిటీలో ఇన్ ఛార్జ్ మంత్రి ఛైర్మన్ గా, కలెక్టర్, ఎమ్మెల్యే, ఇతర అధికారులతో ఏర్పాటు చేస్తారు. నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించింది. వైఎస్సార్సీపీ హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఎన్నికల హామీ మేరకు పేదలకు స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా అమలుకు సిద్ధం కావాలని నిర్దేశించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ వెంటనే ప్రారంభమవుతుందన్న సీఎం అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్ ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదన పైనా కేబినెట్ లో చర్చించారు. అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయంమత్స్యకార భరోసా అమలుకు సిద్ధం కావాలని నిర్దేశించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ వెంటనే ప్రారంభమవుతుందన్న సీఎం అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు కీలక నిర్ణయాలు సూచనలు చేసారు.సచివాలయ వ్యవస్థలో సంస్కరణంశాలపై సీఎం చంద్రబాబు ఆలోచనలకు ఆయన సంఘీభావం తెలిపారు.

# 31 నుంచి పార్లమెంటు

**న్యూఢిల్లీ, జనవరి 17:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని మొదటి విడతగా ఫిబ్రవరి 13వ తేదీవరకూ జరుగుతాయని నిర్ణయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదోసారి బడ్జెట్ పత్రాలను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్ పార్లమెంటుకు వస్తుంది. అంతకుముందురోజు భారత ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు. బడ్జెట్‌సమావేశాలు ప్రారంభం కాగానే పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ సమా వేశం జనవరి 31వ తేదీ ఉంటుంది. వెనువెంటనే అదేరోజు ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు.ఆతర్వాత రెండో విడత సమావేశాలు మార్చి 10వ తేదీనుంచి ఏప్రిల్ 4వ తేదీవరకూ నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయిం చింది. మొదటి విడత మాత్రం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైనే చర్చలు జరుగుతాయి. అనంతరం రెండో విడత సమావేశాల్లో బడ్జెట్‌పై సమగ్ర చర్చలు నిర్వహిస్తారు. తర్వాత బడ్జెట్ ఆమోదం పొందిన తర్వాత సమావేశాలు నిరవధిక వాయిదా పడతాయి.

## వారం - వర్జ్యం

తేది : 18-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి పూర్తి
పుబ్బ మ.2.50
వర్జ్యం : రా.10.50-12.37
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.7.00-7.40
సా.3.20-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** గతస్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు జరుగుతాయి. రహస్య సమాచారము తెలుస్తుంది.

**వృషభం :** పథకము ప్రకారము పనులను ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామి సలహాలను ఆచరణలో పెడతారు.

**మిథునం:** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**సింహం:** సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. భూవివాదాలు తీరుతాయి.

**కన్య :** రాజకీయ రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**తుల :** వృత్తిపరంగా కొత్త విశేషాలు తెలుసుకుంటారు. కళలు, వైద్య రంగాలలోని వారికి అనుకూలం.

**వృశ్చికం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. మీ శత్రువర్గం పై మీరు విజయం సాధిస్తారు.

**మకరం:** విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి గాను ఉవ్విళ్ళూరుతారు. వస్తు, వస్త్ర లాభాలు.

**కుంభం:**రావలసిన బకాయిలు కొంతవరకు చేతికంది వస్తాయి. వాహన సౌఖ్యం.

**మీనం :** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకొని సహాయం పొందుతారు. వైద్యుని మార్పుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పసుపు బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి: ఎంపీ ధర్మపురి అరవింద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** ఇటీవల నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన జాతీయ పసుపు బోర్డుకు ఫిబ్రవరి 1న జరిగే కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఢిల్లీలో ఎంపీ ధర్మపురి అరవింద్ శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# విశాఖ ఉక్కును మళ్లీ కాపాడుకోగలిగాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వహణకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకున్నది ఎన్డీయే ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం ఈ ఫ్యాక్టరీపై ఆలోచన చేయలేదు.ఉద్యోగుల, స్థానిక అభ్యర్ధనలు పెడచెవిన పెట్టారు.స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సంబంధించి అసత్యాలు చెప్పారు.ప్రజలను నమ్మించాలని చేసారు.ప్లాంట్ భూములు దోచుకోవాలని,అమ్ముకోవాలని చూసారు.తాము ఎన్నికల్లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామని హామీ ఇచ్చామన్నారు.ఆ దిశలో ఎంతో పట్టుదలతో పనిచేశామన్నారు.. చిత్తశుద్ధితో ముందుకు పోయామన్నారు. ఏడు నెలలుగా చేసిన ప్రయత్నాలు ఈరోజు ఫలించాయి. ప్రధాన మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారు. అసాధ్యమనుకున్నది సాధ్యమైంది. ఇది విశాఖ ప్రజల అభీష్టం..కార్మికుల శ్రమ, విశాఖ ఉక్కును మళ్లీ కాపాడుకోగలిగాం రూ.11440 కోట్లు రివైవ్ ప్యాకేజీ ఇవ్వడం అరుదైన అనుభవమన్నారు.. స్టీల్ ప్లాంట్‌కు 20 వేల ఎకరాల భూమి ఉంది. ఏ స్టీల్ ప్లాంట్‌కు ఇంత భారీ భూమి లేదు. అందరం కలిసి కష్టపడి స్టీల్ ప్లాంట్‌ను అభివృద్ధి బాటలో నడిపించి మంచి పేరు తీసుకురావాలని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నా అని చంద్రబాబు తెలిపారు. మనపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి,కేంద్రానికి నమ్మకం ఉందన్నారు.కచ్చితంగా కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ఒక విజన్‌తో ముందుకు తీసుకుని వెళ్దామన్నారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** రాష్ట్రంలోని మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ మోనుమెంట్స్ ఫండ్(డబ్ల్యుఎంఎఫ్) జాబితాలో చోటు దక్కింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఆవశ్యకతను డబ్ల్యుఎంఎఫ్ గుర్తించింది. మూసీని ప్రక్షాళన చేయకపోతే ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు,సెంట్రల్ లైబ్రరీ,సిటీ కాలేజ్,మహిళా యూనివర్సిటీ,ఇతర చారిత్రక కట్టడాలకు మూసీ కాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పేర్కొంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టుతో చారిత్రక కట్టడాల పరిరక్షణకు మార్గం సుగమమవుతోందని డబ్ల్యుఎంఎఫ్ స్పష్టం చేసింది. ఇప్పటికే మూసీ ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లకు సంబంధించిన మార్కింగ్ చేయడంతో పాటు ఇండ్లను కూడా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే.



లండన్‌లో కుటుంబసభ్యులతో మాజీ సీఎం జగన్

## గర్వపడేలా చేశావు.. చిన్న కుమార్తెను అభినందిస్తూ మాజీ సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్విటర్ వేదికగా తన సతీమణి భారతి, వారి ఇద్దరు కుమార్తెలతో కలిసిఉన్న ఫొటోను ట్విటర్ లో షేర్ చేశారు. ఈ సందర్భంగా చిన్న కుమార్తె వర్షారెడ్డిని అభినందిస్తూ.. మేము గర్వపడేలా చేశావని పేర్కొన్నారు. జగన్ తన సతీమణి భారతితో కలిసి లండన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. వారి చిన్నకుమార్తె వర్షారెడ్డి లండన్ లోని ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి ఎంఎస్సీ ఫైనాన్స్ పట్టా అందుకుంది. ఈ క్రమంలో ఈనెల 16న జరిగిన కుమార్తె డిగ్రీ ప్రధానోత్సవ స్నాతకోత్సవంలో సతీమణితో కలిసి జగన్ పాల్గొన్నారు. ప్రపంచ ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఫైనాన్స్) పట్టా అందుకున్న సందర్భంగా కుమార్తె వర్షారెడ్డిని జగన్ మోహన్ రెడ్డి అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ లో సతీమణి భారతి, ఇద్దరు కుమార్తెలతో ఉన్న ఫొటోను షేర్ చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన కింగ్స్ కాలేజ్ లండన్‌లో చదివి పట్టభద్రురాలవడంతోపాటు, డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించి మాకు ఎంతో గర్వకారణమయ్యావు. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్న అంటూ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ లో పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ ఈ నెల 14న లండన్ పర్యటనకు కుమార్తె డిగ్రీ తీసుకునే కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం సీబీఐ కోర్టు అనుమతితో వెళ్ళారు.

# ప్రైవేటు బస్సును ఢీకొన్న టిప్పర్

>> తంజావూరు జిల్లా కుంభకోణంకు చెందిన ప్రశాంత్ మృతి చెందారు. అలాగే భానుప్రకాష్‌రెడ్డి, చిన్నయ్య, సుబ్రమణ్యం, శివాని, కార్తీక, తేనేశ్వరీలు చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వివేక్‌కుమార్, చరిత, శరవణ, రాజశేఖరన్, మౌనిక, దిలీప్, సెల్వసుందర్, హాసినిరెడ్డి, సెల్వరాజ్‌లు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రతిరోజు తిరుపతి నుండి తమిళనాడులోని మధురైకు రాత్రి 9.45 గంటలకు వెళ్తుంది. ప్రతిరోజు తరహాలోనే గురువారం రాత్రి 9.45 గంటలకు ఈ బస్సు తిరుపతి నుండి మధురైకు బయలుదేరింది. స్లీపర్ బస్సు కావడంతో తిరుపతి నుండి బస్సు బయలుదేరిన కొద్ది సమయానికే ప్రయాణీకులు నిద్రలోకి జారుకున్నారు. ఈ క్రమంలో బస్సు చిత్తూరు-తచ్చూరు రహదారి నిర్మాణ ప్రదేశంలో చిత్తూరు-చెన్నై జాతీయ రహదారిలో గంగాసాగరం గ్రామం వద్దకు చేరుకొంది. అదే సమయంలో జాతీయ రహదారి పనులు చేస్తున్న ఓ టిప్పర్ మట్టి లోడ్డు తీసుకెళ్తు బస్సును ఓ ప్రక్కగా ఢీకొంది. టిప్పర్ ఒక్కసారిగా బస్సును ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఒక్కసారిగా భయాందోళనలు చెంది పెద్దగా కేకలు పెట్టారు. అప్పటికే జరుగాల్సిన ప్రమాదం జరిగిపోయింది. టిప్పర్ జోరుగా బస్సును గుద్దడంతో బస్సు చిన్నపాటి గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృత్యువాత పడ్డారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. అప్పటికే సమాచారం తెలుసుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. ఆపై చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. ఈ ఘటనను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 14 వెల: 6.50

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు 14యేళ్ల జైలు శిక్ష 4లో

ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్: పిఎం మోడీ

# పేదలకు భూపంపిణి చర్యలు


గ్రామాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

వచ్చే ఆర్థికసంవత్సరం నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం తక్షణమే ఆరంభం

అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కుకు కేంద్రం నిధులివ్వడంపై సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు

నిషేధిత భూములపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు



శుక్రవారం కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ.జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాం తాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పోల వరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేద లకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. 2024-25 ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం అవసరమైన రూ.700కోట్ల నిధుల్ని ఎన్సీడీసీ నుంచి తీసుకునేందుకు పౌరసరఫ రాల కార్పొరేషన్ కు బదిలీ చేసేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఏపీ ఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల విద్యుత్ సుంకంలో గతంలో ఇచ్చిన తగ్గింపుల్ని మరో ఆరునెలలు పొడిగించాలని నిర్ణయించారు. 62 నియో జకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మెరుగ్గా ఈపథకం అమలు చేయాలని నిర్ణయించింది. తోటపల్లి బ్యారేజ్ మీద హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు.

తల్లికి వందనం పథకం అమలు విషయంపై లోతైన చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను వెంటనే ప్రారంభించామని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభమ వుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు.ఫ్రీ హోల్డ్ లాండ్స్‌పై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ. 12 లక్షల ఎకరాలు విడుదలపై చర్చించారు.ఇన్‌చార్జి మంత్రులను జిల్లాల వారీగా మీటింగ్ పెట్టి, సమీక్ష చేసి, వచ్చే కేబినెట్ సమావేశానికి నివేదికలు తీసు కురావాలని నిర్ణయిం చారు.జీఎస్‌డి వృద్ధి సాధించేందుకు >>2



## 31 నుంచి పార్లమెంటు

ఫిబ్రవరి 1నే సాధారణ బడ్జెట్

ఎనిమిదోసారి పద్దులు సమర్పించనున్న సీతారామన్

ఫిబ్రవరి 13 దాకా సమావేశాలు 2లో

మలివిడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 దాకా..

# విశాఖ ఉక్కుకు కొత్త ఊపిరి

రూ.11,440 కోట్ల ప్యాకేజిని ప్రకటించిన కేంద్రం

ప్రైవేటుపరం కాదని హామీ


ఇది చరిత్రాత్మక నిర్ణయం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిద్ధమైన కేంద్రం రూ.11 వేల 440ల తో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌కు తిరిగి పూర్వవైభవం వస్తుందనే అభిప్రాయం వ్యక్తమగుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ కూడా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామితో సమావేశమై స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఆర్థిక సహాయం కావాలని చంద్రబాబు కోరారు. దీనిపై విభిన్నకోణాల్లో చర్చలు జరిపిన తర్వాత కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీని ఆమోదించింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థం ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాం 202324లో రూ. 4548.86 కోట్లు, అలాగే 202223లో రూ.2858.74 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో వర్కింగ్ క్యాపి టల్ కోసం చేసిన అప్పులు పెరగడంతో ఈ పరిశ్రమకు నష్టాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్‌పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం, సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్రక టనతో ముందడుగు పడినట్లైంది.

**చరిత్రాత్మక నిర్ణయం - చంద్రబాబు:** స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్యాకేజీ చరిత్రాత్మకనిర్ణయమని సీఎం చంద్రబాబు అన్నారు.ఇదిఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని చంద్ర బాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్ర ప్యాకేజీపై ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిర్మలాసీతారామన్,కుమారస్వామికి సైతం ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ రోజు ఉక్కుతో చెక్కిన ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుందంటూ సీఎం చంద్రబాబుట్వీట్ చేశారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్ల సాయంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చేస్తున్న వీడియోనూ ఈ ట్వీట్‌కు జత చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కేంద్రం యొక్క స్థిరమైన ప్రయత్నాలకుప్రతిస్పం దనగా వైజాగ్ స్లీట్‌ప్లాంట్‌కు రూ. 11140కోట్లు కేటా యించారని చంద్రబాబుసంతోషం వ్యక్తం చేశారు.

**కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు హర్షం:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రత్యేక ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ నష్టాలను అధిగమిం చేందుకు కేంద్ర ప్రత్యేకప్యాకేజీ ఉపయుక్తమవు తుందని రామ్మోహన్ తెలిపారు. ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాటకు ప్యాకేజీ దోహదం పడుతుందని వెల్ల డించారు.ఏపీ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



## నేడు రాష్ట్రానికి అమిత్‌షా

సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌తో కీలక సమావేశం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల18 సాయం త్రానికి ఏపీ వస్తున్నారు.రెండురోజుల పాటు ఆయన విజయవాడ పరిసరాలల్లో పర్యటిస్తారు. ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయనే నేపథ్యంలో అమిత్‌షా పర్యటనకు ప్రాధాన్యత పెరిగింది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తయింది. పాలనా పరంగా రాజకీయం గా ఏడు నెలల పనితీరు పైన సమీక్ష మొదలు అయింది. ఇదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అమరావతికి వస్తున్నారు. సీఎం చంద్ర బాబు నివాసంలో డిన్నర్‌కు హాజరు కానున్నారు. పవన్‌తో పాటుగా కూటమి ముఖ్యనేతలతో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశంకానున్నారు. ఈ సమా వేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉం దని తెలుస్తోంది. ఈ మేరకు అధికారి కంగా షెడ్యూల్ ఖరారైంది. ఢిల్లీ నుంచి >>2

# తమాషాలు చేస్తే ఇబ్బందులే..

మంత్రివర్గ సహచరులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తమాషాలు చేయకండి. ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోండి,ఏం కాదనే ధీమాతో వ్యవహ రించారో ఇబ్బంది పడతారని చంద్రబాబు టీడీపీకి చెందిన తన మంత్రి వర్గ సహచరులకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.విధి నిర్వహణ విషయంలో సీఎం చంద్రబాబు ఎంత కచ్చితంగా ఉంటానో నన్ను 40ఏళ్ళగా అనుసరించి ఉన్న మీకు నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వ్యూహత్మాక తప్పిదాలతో అధికారం కొల్పోయాం,.మళ్ళీ ప్రజా మద్దతుతో గెలిచాం.విజయం సాధించగానే అంతా మన నన్నుల్లో ఉం డాలను కోవడం సరిరాదు. మారండండి తాజాగా, అలసత్వం ప్రద ర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు కావాల్సింది ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు..నాకు కావాల్సింది ఫలితాలు అని వారితో నిర్మొహమాటంగా చెప్పారు. ముఖ్యంగా, సోషల్ మీడియా వినియోగంలో విఫలమయ్యారంటూ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో, పార్టీ సమా వేశానికి ఎంపీలు రాకపోవడం ఏంటని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును ప్రశ్నించారు.పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ముఖ్యమా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రుల సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి సమస్యలను ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరి ష్కరించాలని,ఎమ్మెల్యే తప్పు చేస్తే ఇన్చార్జి మంత్రిదే బాధ్యత >>2

# కేసులు పెండింగ్ పెట్టకండి

విజిలెన్స్ కేసులపై 3 వారాల్లో నివేదిక ఇవ్వాలి: డి.సిఎం పవన్



**విజయవాడ, జనవరి17, ప్రభాత వార్తప్రతి నిధి:** ఉద్యోగుల పనితీరు మీద సున్ని తమైన విజిలెన్స్ ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యా నించారు. వారు అప్రమత్తంగా, అత్యుత్త మంగా పని చేయడానికి ఇది ఉప యోగ పడుతుందన్నారు. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శ నిలా పని చేస్తుందన్నారు. అయితే ఉద్యో గులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖా పరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్ లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపిస్తుంద్ధి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన తన పరిధిలోని మంత్రిత్వశాఖాధి కారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన క్రమశిక్షణ చర్యలు, శాఖపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంశంపై ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించారు. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్. డబ్ల్యూ.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖా పరమైన కేసుల వివరాలు, అవి ఎంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, అందుకుగల కారణా >>2




గంగా సాగరం వద్ద ఘోర ప్రమాదం

## ప్రైవేటు బస్సును ఢీకొన్న టిప్పర్

నలుగురు మృతి

15 మందికి తీవ్రగాయాలు


**చిత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో గుడిపాల మండలం గంగాసాగరం వద్ద గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి ప్రయాణీకులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సును జాతీయ రహదారి పనులు నిర్వహిస్తున్న ఓ ట్రిప్పర్ మట్టి లోడ్డుతో వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే నలుగురు మృతి చెందగా, 15 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు వుండగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు వున్నారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయా ణిస్తున్న తిరుపతి సప్తగిరి నగర్‌కు చెందిన ఎం.పొంచాద్రి(33), తిరు పతి ఎన్జీఓ కాలనీకి చెందిన కె.శ్రీధర్(21), తమిళనాడు రాష్ట్రం కన్యా కుమారి జిల్లా తొవలా తాలుకాకు చెందిన జీవ(40), >>2



18-1Pg5.qxd OK:18-1Pg5.qxd 1/1/02 7:54 AM Page 1



# గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం




## మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీలు కురిపిస్తున్న తాయిలాలు లెక్కకుమించి ఉన్నాయి. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే పోలింగ్ కోసం బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మహిళలే లక్ష్యంగా ఈసారి అన్ని పార్టీలు మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ఇపుడు బిజెపి కూడా అదే బాటులోకి వెళ్లింది. గర్భిణీలకు ఒక్కసారి రూ.21 వేల రూపాయలు ఆర్థికసాయం అందుతుందని, ఆరు పౌష్టికాహార కిట్లు కూడా గర్భిణీలకు అందిస్తామని హామీలు ఇచ్చింది. అలాగే మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు చొప్పున అందచేస్తామని ప్రకటించింది. మహిళా సమృద్ధియోజన కింద మహిలలకు నెలకు రూ.2500 ఇస్తామని బిజెపి ప్రకటించింది. నెలకు మహిళలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్న ఆప్ విఫలం అయిందని బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శించారు. పంజాబ్‌లోకానీ ఢిల్లీలో కానీ ఆప్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేకపోయాయ యన్నారు. ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్లకు ఐదు వందల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి అధ్యక్షుడు ప్రకటించారు. దీపావళి, హోలికి రెండుసిలిండర్లు అదనంగా ఇస్తామని ప్రకటించారు. బిజెపి అదికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యపథకం ప్రకటిస్తామని మొదటి కేబినెట్‌సమావేశంలోనే ఆమోదిస్తామని అన్నారు. ఆప్ ప్రభుత్వం కేంద్ర స్కీంను మొదటినుంచి వ్యతిరేకిస్తూ వచ్చిందని, ఇపుడు బజెపి అధికారంలోకి రాగానే ఆస్కీం అమలుకు తెస్తామన్నారు. అయితే ఆప్‌సర్కారు మాత్రం ఆయుష్మాన్‌కంటే మంచి పథకాలు మేం అమలుచేస్తున్నామని కేంద్రపథకాన్ని తిరస్కరించింది. అలాగే బిజెపి ఇపుడు తన మేనిఫెస్టోలో అదనపు హెల్త్‌కవర్ సీనియర్ సిటజన్లకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా హెల్త్‌కవరేజి పదిలక్షలకు పెరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్ రెండువేల నుంచి 2500 వరకూ ఇస్తామని, 60 నుంచి 70 ఏళ్లవారికి ఈపథకం అమలుచేస్తామని, 70 ఏళ్లకుపైబడిన వారికి మూడువేలు ఇస్తామని, దివ్యాంగులు, వితంతువులకు సాయం కూడా మూడువేలకు పెంచినట్లు తెలిపారు. అటల్ కేంటీన్లను ఏర్పాటు చేస్తామని, ప్రతి మురికి వాడలో కూడా కేవలం ఐదురూపాయలకే పూర్తి భోజనం అందేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యమంత్రి కూడా అయిన జెపి నడ్డా ఆప్ మొహల్లా క్లినిక్‌లను విమర్శించారు. అవినీతికి కేంద్రాలుగా మారాయని, రూ.300 కోట్లమేర అవినీతి జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే అన్ని ఆరోపణలను దర్యాప్తు చేస్తామని, ఎవరి ప్రమేయం ఉన్నా వారిని జైళ్లకు పంపించక తప్పదని అన్నారు.



## పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్‌కు

# 14 యేళ్ల జైలు శిక్ష

### ఆయన భార్య బుష్రా బీబీకి కూడా ఏడేళ్ల జైలు, జరిమానా

**ఇస్లామాబాద్, జనవరి 17:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 యేళ్ల జైలుశిక్ష పడగా, ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాలకు 10 లక్షలు, 5 లక్షల పాకిస్థానీ రుపాయల జరిమానా విధించారు.
ఇమ్రాన్ దంపతులతోపాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో (ఎన్ఎబి) 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమచేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వ విద్యాలయానికి హుసేన్ 57ఎకరాలను బహు మానంగా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్‌ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కుపైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు. అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమెకోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్

### భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 17:** దేశంలో విద్యుత్‌మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్‌టాటా, ఒసాము సుజుకీ వంటివారు భారత్ ఆటోరంగం వృద్ధికి ఎంతో సహకారం అందించారని ప్రధానిమోడీ అన్నారు. మధ్యతరగతి ప్రజల కలలను సాకారంచేసేందుకు వీరి కృషి ఎంతో అమూల్యమైనదని అన్నారు. మొబిలిటి రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలనుకుంటున్న ప్రతి ఇన్వెస్టరుకు భారత్ అత్యుత్తమ పెట్టుబడుల హబ్‌గా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భారత్‌మ ఒబిలిటీ ఎక్స్‌పో 2025ను ప్రారంబించి అనంతరం మాట్లాడిన మోడీ గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత్



దృష్టిసారిస్తోందన్నారు. మేకిన్ ఇండియా కార్యాచరణ మన దేశంలో ఆటోపరిశ్రమ అభివృద్ధికి కీలకంగా నిలిచిందని అన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి విద్యుత్ వాహనాల అమ్మకాలు ఎనిమిదిరెట్లుపెరుగుతాయని అన్నారు. ఐదేళ్లక్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8వేలకోట్లకుపైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని అన్నారు. దీనితో 16 లక్షలకుపైగా విద్యుత్ బస్సులు ఏర్పాటుచేసామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారత దేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలుచేయడానికి ఆసక్తి చూపించకపోయేవారని ప్రధాని అన్నారు. ప్రస్తుతం ఆపరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి సుమారు 2.5 కోట్ల కార్లు అమ్ముతున్నారని గుర్తుచేసారు. పెరుగుతున్న మధ్యతరగతి వేగ వంతమైన పట్టణీకరణ సరసమైన వాహనాలు భారత దేశంలో ఆటోరంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని అన్నారు. సుమారు 25 కోట్లమందిప్రజలు పేదరికం నునంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధానిమోడీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసామన్నారు. న్యూఢిల్లీలోని భారత్‌మండప్‌లో ప్రారంబం అయిన భారత్‌మొబిలిటి ఎక్స్‌పో 22 వరకూ జరుగుతుంది. యశోభూమి, గ్రేటం నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు,

## క్రిప్టో కరెన్సీకి జాతీయస్థాయి ప్రాధాన్యం

### డొనాల్డ్ ట్రంప్ యోచన!



**వాషింగ్టన్, జనవరి 17:** అమెరికా తదుపరి అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంతో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ జోరుమీదుంది. క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా ట్రంప్ సర్కారు నిర్ణయాలు ఉండొచ్చన్న అంచనాలతో దీని విలువ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ క్రమంలో అమెరికా జాతీయ ప్రాధాన్యత అంశంగా క్రిప్టో కరెన్సీని మార్చే దిశగా ట్రంప్ ఉత్తర్వులు ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రిప్టోపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. అలాగే క్రిప్టో రంగానికి సంబంధించిన విధివిధానాల నిమిత్తం క్రిప్టో కరెన్సీ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు క్రిప్టో పరిశ్రమ నుంచి భారీ మద్దతు లభించింది. ఆయన పదవీస్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఆ సంస్థల నుంచి నిధులు అందాయి. అలాగే కొత్త ప్రభుత్వంతో సంబంధాలను చాటుకునేలా వాషింగ్టన్‌లో 'ఇనాగరల్ క్రిప్టోబాల్' పేరిట శుక్రవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి.
ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో క్రిప్టో రంగం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయితే ట్రంప్ తీసుకువస్తారని భావిస్తోన్న ఉత్తర్వుల్లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులకు సంబంధించిన తన విధానాలను సమీక్షించుకునేలా ఆదేశాలు ఉండొచ్చని ఆ కథనం పేర్కొంది.
అలాగే ఆ సంస్థలపై కొన సాగుతోన్న వ్యాజ్యాలను నిలిపివేయడంపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ చర్యలు గనక అమలైతే ట్రంప్ హయాంలో క్రిప్టో రంగం దూసుకెళ్లనుందని అంచనాలు వ్యక్తమవుతు న్నాయి. ఇదిలా ఉంటే ట్రంప్ సన్నిహితుడు, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ క్రిప్టో కరెన్సీకి మస్క్ మద్దతు ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే.



## మెట్రోలో విద్యార్థులకు 50% రాయితీ

## ఉచితంగా బస్సు ప్రయాణం

### ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ కొత్త హామీలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీలో మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరు స్కూలు, కళాశాల పిల్లలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తామని ఆప్ నేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఎన్నికల గడువు సమీపించేకొద్దీ రాజకీయ పార్టీలు తమతమ హామీలను పెంచుకుంటూ పోతున్నాయి. మెట్రో రైళ్లలో విద్యార్థులకు 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. ఢిల్లీప్రభుత్వంలో కేంద్రం ఇందుకు సంబంధించి సహకరిస్తే అందుకయ్యే వ్యయం 50శాతం భరిస్తామని వెల్లడించారు. ఈప్రకటనకు ముందే కేజ్రీవాల ప్రధానిమోడీకి లేఖరాసి 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. దేశ రాజధానిలో ప్రధాన రవాణా మార్గం విద్యార్థులకు మెట్రోరైల్ అని ఆదిశగా కేంద్రం ముందుకురావాలని కోరారు. ఆర్థికభారం కాకుండా ఉండేందుకు ఆర్థిక వ్యయంకారణంగా వారి చదువులు నిలిచిపోకుండా ఉండేందుకు కేంద్రం మెట్రోరైళ్లలో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. దేశాభివృద్ధికి విద్యకూడా కీలకమేనని, ఎంతో మంది అట్టడుగు వర్గాలపిల్లలు చదువుకోలేక పోతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఇప్పటికే డజనుకుపైగా సంక్షేమ హామీలను ఢిల్లీప్రజల కోసం గుప్పించారు. ఢిల్లీలో ఎక్కువ మంది విద్యార్థులే ఉంటారని, మొదటిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థులను పరిగణనలోనికి తీసుకుని వారికి రాయితీ కల్పించాలనికోరారు. ఢిల్లీకి జీవనాడి మెట్రోరైల్ అని అన్నారు. ఇందుకోసం ఫిఫ్టీ ఫిఫ్టీ చొప్పున కేంద్ర రాష్ట్రాలుభరించాలని సూచించారు. ఢిల్లీప్రభుత్వం అందుకు సిదమేనని అన్నారు. ఈ రాయితీని కేంద్రరాష్ట్రాలు చెరిసగం పంచుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యాచరణ కేవలం ప్రజాసంక్షేమం దృష్టిలో ఉంచుకుని మాత్రమేనని, రాజకీయకోణంలో కాదని ఆయన అన్నారు. ప్రధాని ఈ సూచనకు అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని, యువత, విద్యార్థులపట్ల ప్రధానికి కూడా ఆపేక్ష ఉందన్నారు. ఎన్నికల తర్వాత మేం విద్యార్థులకు ఉచిత బస్ ప్రయాణం ఆమోదిస్తామని, మెట్రో విద్యార్థులకు 50శాతం రాయితీని ఇస్తామన్నారు.
మేం విద్యార్థులకు 50శాతం రాయితీ కోరుతున్నామని, బిజెపి ఈ అంశాన్ని తన మేనిఫెస్టోలో ఉంచాలని బిజెపి అంగీ రించక పోతే మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యార్థులు వారికి ఎందుకు ఓటువేయాలని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# నాసిరకం రోడ్లు నిర్మిస్తే జైళ్లకే..

### కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

**న్యూఢిల్లీ, జనవరి 17:** నాసిరకం రోడ్డు నిర్మాణాలను నాన్‌బెయిలబుల్ నేరంగా పరిగణించాలని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ పేర్కొన్నారు. ఇంజనీర్లను రోడ్డుప్రమాదాలకు బాధ్యులను చేసి జైలుకు పంపించాలని రవాణామంత్రి అభిప్రాయం వ్యక్తంచేసారు. సిఐఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల్లో భారత్‌ప్రపంచంలోనే ఫస్ట్‌లో ఉందని రోడ్డుప్రమాద మరణాలను 2030 కల్లా సగానికి తగ్గించాలని తాము లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 2023లో దేశంలో ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 1.72 లక్షలమంది చనిపోయారన్నారు. వీరిలో 1.14 లక్షలమంది 18 నుంచి 45 ఏళ్లవయసువారు కాగా చిన్నారులు పదివేలమంది ఉన్నారన్నారు. హెల్మెట్‌ధరించని



కారణంగా 55 వేలమంది చనిపోగా సీటు బెలుట్ పెట్టుకోకపోవడంవల్ల 30వేలమందిమృత్యువాత పడ్డారన్నారు. హైవేలపై ప్రమాదకర ప్రాంతాలను మెరుగుపరిచేందుకు రూ.40వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి గడ్కరీ అన్నారు. తీవ్రంగా ఉన్న డ్రైవర్లకొరతను పరిష్కరించేందుకు డ్రైవర్ల శిక్షణ ఫిట్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి సిఐఐ ప్రతినిధులను కోరారు. డ్రైవర్లు డ్యూటీలో అలసట, నిద్రలేమితో ఉన్నట్లయితే గుర్తించేందుకు ట్రక్కుల్లో ప్రత్యేక డివైస్‌లను అమర్చాలని నిర్ణయించామన్నారు. చాలా దేశాల్లో డ్రైవర్లు8 గంటలు దాటితే పనిచేయరని, మనవద్ద మాత్రం 15 గంటలు, 18 గంటలు దాటినా నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటారన్నారు. రహదారి భద్రతకోసం ఈ సమస్యలను మనం గుర్తించాలని, 5-11 తరగతుల విద్యార్థులకు రోడ్డుభద్రతకు రాయబారులుగా తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి అన్నారు. రోడ్డు రవాణా హైవేల కార్యదర్శి వి.ఉమాశంకర్ మాట్లాడుతూ రహదారి భద్రత కార్యాచరణ ప్రజా ఉద్యమంగా మారాలని అభిప్రాయపడ్డారు.



## ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడిన


## 12మంది భారతీయులు మృతి, మరో 16 మంది అదృశ్యం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన కేరళకు చెందిన బినిల్‌బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పనిచేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయపౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలిఉన్నట్లు తెలిపారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీనుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

# మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంటే మీరేంచేస్తున్నట్లు?

### తమిళనాడు గవర్నర్ వైఖరిపై సుప్రీం తీవ్ర స్వరం

**న్యూఢిల్లీ, జనవరి 17:** తమిళనాడు గవర్నర్, సీఎం స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య సుదీర్ఘకాలంగా



నలుగుతున్న వివాదాలను వెంటనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అధికారంలో ఉన్న డిఎంకెకు గవర్నర్ ఆర్ఎన్‌రవి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్న చందంగా వివాదాలు పెరిగాయి. జస్టిస్ ఎస్బీ పార్థీవాలా అధ్యక్షతన ఉన్న బెంచ్ పిటిషన్లను విచారణకు స్వీకరించి అనేక పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని, అలాగే వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులు వెంటనే క్లియర్‌చేయాలని, వచ్చే వాయిదా తేదీనాటికి పరిష్కారం అయితే మంచిదేనని లేనిపక్షంలో మేమే పరిష్కరిస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీలకు గౌరవ కులపతి హోదాలో ఉపకులపతులను తానే నియమించాలన్న పట్టుదలతో గవర్నర్ ఉన్నారు. తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఈ వర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలల్లో గవర్నర్‌కే తుది అధికారాలుంటాయని ఆర్ఎన్ రవి స్పష్టం చేస్తూ వీరి నియామకాలకోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసారు. మద్రాస్ యూనివర్సిటీ, భారతిహార్ యూనివర్సిటీ, తమిళనాడు టీచర్ ట్రైనింగ్ యూనివర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలకోసం ఒక కమిటీని ప్రకటించారు. అయితే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం దీనిపై గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రప్రభుత్వం ఈచర్య అక్రమమని కమిటీని మళ్లీ నియమించింది. యుజిసి సభ్యులను తొలగించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోనడిచే యుజిసి సభ్యులను మినహాయించి కమిటీని ఏర్పాటు చేసింది. అయితే గవర్నర్ తర్వాత తాను నియమించిన సెర్చికమిటీలను ఉపసంహరించారు. అంతకుముందు డిఎంకె సుప్రీంకోర్టును ఆశ్రయించి గవర్నర్ అన్ని బిల్లులను క్లియర్ చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. వాటిలో రెండు గతంలో ఎఐఎడిఎంకె ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులు కూడా ఉన్నాయని తెలిపింది. బిజెపి నియమించిన ఆర్ఎన్‌రవి కావాలనే ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని, ఎన్నికయిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకనచేసేందుకు గవర్నర్లను బిజెపి పాచికలుగా వాడుకుంటున్నదని ఆరోపించింది. గతంలో నవంబరు 2023లో కోర్టు ఈ ఆరోపణలను తీవ్రంగాపరిగణించింది. 2020 నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్లుగా మీరేంచేస్తున్నట్లు అని ప్రశ్నించింది. పదిబిల్లులను ఆర్ఎన్‌రవి వెనక్కిపంపించారని, అవే బిల్లులపై ఇపుడు విచారణజరుగుతోందని ఈ తరహా బిల్లులే ఇపుడు పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో కూడా పెండింగ్‌లో ఉన్నాయని అవికూడా విచారణక వచ్చాయని గుర్తుచేసారు. అసెంబ్లీకి పంపించకుండా గవర్నర్ ఏ బిల్లును అయినా తన సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచవచ్చా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారంమూడు ఆప్షన్లు ఉంటాయని, గవర్నర్‌కు వచ్చిన బిల్లులు క్లియర్‌చేయడం, లేదా పక్కనపెట్టడం, లేదంటే రాష్ట్రపతికి పంపించడం మూడు అంశాలు కీలకంగా ఉంటాయన్నారు. గవర్నర్ తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌రవి మాట్లాడుతూ గవర్నర్ అంటే టెక్నికల్ సూపర్ వైజర్‌కాదని బిల్లులు పాస్ చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.



## ఆగిఉన్న బస్సును ఢీకొన్న మినీ వ్యాన్

# 9మంది దుర్మరణం

**ముంబయి, జనవరి 17:** ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పదిగంటల సమయంలో పూణె, నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళుతున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపు తప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది. కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# హెచ్‌వన్‌బి ఉద్యోగుల వేతనాలు భారీగా పెంచాలి

### సెనేటర్ బెర్నీ శాండర్స్ ప్రతిపాదన

**వాషింగ్టన్, జనవరి 17:** మంచి వేతనాలు అందుకునే అమెరికన్ ఉద్యోగులను తొలగించేందుకే హెచ్‌వన్‌బి ఉపయోగపడుతోందని అమెరికన్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఆరోపించారు. వారి స్థానంలో తక్కువ వేతనాలకే వచ్చే విదేశీ కార్మికులను అధిక సంఖ్యలో కంపెనీలు నియమించుకుంటున్నాయని తెలిపారు. హెచ్‌వన్‌బి వీసాలకు అవకాశం కల్పిస్తున్న లాకెన్ రిలే చట్టాన్ని సవరించాలని కోరుతూ చట్టసభలో ఒక ప్రతిపాదనను శాండర్స్ ప్రవేశపెట్టారు. హెచ్‌వన్‌బి వీసాల కోసం కంపెనీలు చెల్లించాల్సిన రుసుములను రెట్టింపు చేయాలన్నారు. తద్వారా లభించే ఆదాయంతో 20 వేలమంది అమెరికన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వవచ్చని తెలిపారు. హెచ్‌వన్‌బి కార్మికులకు కంపెనీలు చెల్లించే వేతనాలను కూడా భారీగా పెంచాలని డిమాండ్ చేసారు. తక్కువ వేతనాలకు వచ్చే విదేశీ కార్మికులను నియమించుకోవడం ద్వారా కార్పొరేట్ సంస్థలు భారీ మొత్తంలో డబ్బును మిగుల్చుకుంటున్నాయని విమర్శించారు. హెచ్‌వన్‌బి వీసాలను సమర్థిస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారతీయ అమెరికన్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలపైనా శాండర్స్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు.



18-01pg7exHMNWJQEL.qxdO/P:18-01pg7exHMNWJQEL.qxd 1/1/02 7:44 AM Page 1



# రఘురామకృష్ణరాజు కేసులో నిందితుడు తులసి బాబు బెయిల్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగం కేసులో అరెస్ట్ అయిన కామేపల్లి తులసి బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇందులో తమను కూడా ప్రతివాదిగా చేర్చుకోవాలని రఘురామ కృష్ణంరాజు వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను ధర్మాసనం అనుమతించింది. ఆర్ఆర్ఆర్ ఇంప్లీడ్ పిటిషన్ తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. తులసి బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రఘురామ కృష్ణం రాజుపై థర్డ్ డిగ్రీ చేసిన వ్యవహారంలో అతనికి సంబంధం లేదని, దీనికి సంబంధించి ప్రాసిక్యూషన్ కూడా ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయిందని తులసి బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వ తరపున న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ.. తులసిబాబు పోలీసు కస్టడీలో ఎటువంటి వివరాలు వెల్లడించలేదని, అందువల్ల పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్ ప్రస్తుతం సెషన్స్ కోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు. కస్టడీ పిటిషన్‌పై రేపు విచారణ ఉందని కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో ఈ కేసును జనవరి 20కి వాయిదా వేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు. దీంతో ఈకేసు విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రైవేటు వ్యక్తి అయిన తులసిబాబును ఈనెల 8న సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు విచారణ జరిపిన పోలీసులు ఆపై అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోలీసు కస్టడీలో ఉన్న రిటైర్డ్ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను తులసి బాబును ఒకే చోట కూర్చోబెట్టి ప్రశ్నలు సంధించారు. అనంతరం విజయ్‌పాల్‌ను పంపించి వేసి తులసి బాబు ప్రత్యేకంగా విచారించారు. ఈ క్రమంలో కొంత మేర సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. అయితే పోలీసుల విచారణకు సహకరించకపోవడంతో పాటు బలమైన ఆధారాలు ఉండటంతో తులసిబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఇద్దరు పిల్లలున్నవారికే స్థానిక ఎన్నికల్లో అవకాశం : సిఎం చంద్రబాబు




**విజయ వాడ, జన వరి17 , పభాత వార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అవకాశం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం సీఎం చంద్రబాబు కేబినేట్ మీట్ తరువాత టీడీపీకి చెందిన మంత్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంలోనే స్థానిక సంస్థల్లో పోటీకి అభ్యర్థికి ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉండకూడదనే నిబంధన మన ప్రభుత్వం ఎత్తి వేసిందన్నారు. ఈ స్థాయిలో పోటీకి అర్హతను ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలనే కీలక ప్రతిపాదన చేసే అంశంపై మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే కొత్త అర్హత తెర పైకి తీసుకొచ్చారు. ఈ మేరకు చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. రాబోయే రోజు ల్లో క్ల చెప్పుకొచ్చారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవారికే అవకాశం దక్కేలా కొత్త చట్టం సిద్ధం అవుతోంది. రాబోయే రోజు ల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవారికే అవకాశం దక్కేలా కొత్త చట్టం సిద్ధం చేయాల్సి ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గటం పైన ఆసక్తికర విశ్లేషణ చేసారు. 2026 లో ఏపీ జనాభా 5.38 కోట్లు ఉంటుందని అంచనాగా చెప్పారు. అయితే, క్రమేణా మార్పులు చేసుకుంటూ..2051 నాటికి 5.41 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ఇది ప్రమాదకరమని పేర్కొన్న చంద్రబాబు ప్రతీ జంటకు 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే జనాభా సక్రమ నిర్వహణ సాధ్యం అవుతుందని విశ్లేషించారు. అందులో భాగంగా ఎన్నికల్లో పోటీ చేసే వారి కోసం కొత్త చట్టం తెచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చట్టం ద్వారా కొత్త విధానం ప్రకారం, సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేషన్ చైర్మన్, లేదా మేయర్ వంటి పదవులకు పోటీ చేయాలనుకునే వ్యక్తులు కనీసం ఇద్దరు పిల్లలను కలిగి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. గతంలో జనాభా పెంపు వద్దని చెప్పే పరిస్థితులు ఉండేవని.. జనాభా నియంత్రణ కోసం ప్రోత్సాహకాలు ఇచ్చే అవసరం ఉండేదని చంద్రబాబు గుర్తు చేసారు.

కానీ, ఇప్పుడు పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. జనాభా ప్రోత్సహించేలా ఎన్నికల నిర్వహణలో కొత్త చట్టం దిశగా ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

# దళితుల విభజన దేశానికి ప్రమాదం

## - కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్




**గూడూరు, జనవరి 17 ప్రభాతవార్త :** దళితులను విభజిస్తే దేశం నాలుగు ముక్కలవుతుందని, దళిత విభజన వద్దు అది దేశానికి ముద్దు అని అన్నారు. ఇది తప్పు అని వెంటనే విరమించుకోవాలని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ డిమాండ్ చేసారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, గూడూరు టవర్ క్లాక్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు ఆందళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు అన్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఉంది. దీన్ని నేను ఖండిస్తున్నాను. ఇండ్లల్లో కూర్చొని దళితుల మోనంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు ఊహించుకుంటున్నాడు. కానీ ఏరోజైనా, ఏ క్షణమైనా, దళితులు రోడ్లపైకి రాక తప్పదు అన్నారు. విభజించి పాలించాలనే కుట్రలు జరుగుతావుంది. అందులో భాగంగానే కొంతమంది దుష్టశక్తులు సుప్రీం కోర్టుకి వెళ్లారు. పనికిమాలిన జడ్జిమెంట్ తెచ్చారు. దాన్ని అడ్డం పెట్టుకుని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకసభ్య కమిషన్ వేశారు. మిశ్రా దళితుల ఇళ్లకు ఎప్పుడూ పోలేదు. కనీసం దళితులకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. మొన్న మిశ్రా ఒంగోలెల్లి దళితుల మధ్య తగాదా పెట్టాడన్నారు. భారత రాజ్యాంగంలో దళితులను విభజించమని, ఎక్కడా రాయలేదు. దేశానికి స్వాతంత్రం రాకముందు అంటరానితనం ఘోరంగా ఉండేది. ఇంకా పూర్తిగా పోలేదు. కొన్ని రాష్ట్రాల్లో అంటరానితనం ఇంకా ఉంది. మన ప్రాంతంలో కూడా అక్కడక్కడా వుంది. అంటరాని తనంలో ఉన్న దళితులకు కాంగ్రెస్ పార్టీ, గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ కృషి వల్ల దళితులకు 15 శాతం, గిరిజనులకు 7:30 శాతం రిజర్వేషన్లు వచ్చాయి. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ కృషి వల్ల వెనుకబడిన వర్గాలకు 27 శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించబడిందన్నారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ దయవల్ల ఎమ్మెల్యే అయ్యాడు. మంత్రయ్యాడు. నేడు నాలుగోసారి ముఖ్యమంత్రై ఆయన చేయాల్సింది ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో నిరుద్యోగులున్నారు. ధరలు పెరిగిపోయింది. టాక్సు విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచించకుండా, ఎస్సీ వర్గీకరణ పై పడ్డాడు. విభజన చట్టంలో రెండో అతి ముఖ్యమైన అంశంగా దుగరాజ పట్టణ ఓడరేవును తీసుకొచ్చాము. దాని గురించి చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. అమరావతి, పోలవరం అంటాడే తప్ప, దుగురాజపట్నం పోర్టుకు ఆలోచన చేయడం లేదు. వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాను. పక్షుల పేరు పెట్టి 6 కోట్లు తెచ్చారు. దీంట్లో అవినీతి దాగివుంది. తిరుపతి జిల్లా కలెక్టర్ జాగ్రత్త 6 కోట్ల రూపాయల్లో అవకతవకలు జరిగితే నేనూరుకోను అని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు.

# ఆర్టీసి బస్సుల్ని డ్రైవర్లు ప్రమాదరహితంగా మార్చాలి

## - ఆర్టీసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, జనవరి 17 ప్రభాతవార్త :** ఆర్టీసీ సంస్థలో ప్రమాదాలను డ్రైవర్లు సున్నాశాతానికి తీసుకురావాలని ఎపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్స వాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడారు. ప్రస్తుతం ఆర్టీసీలో ప్రమాదాల శాతం 0.06గా ఉందన్నారు. దీన్ని సంపూర్ణ ంగా సున్నాకు చేర్చాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాల నివారణకు తమవంతు సహకారం అందించాలని కోరారు. విధుల్లో ఉన్నపుడు మానసికంగా, శారీరకంగా ఉత్తేజితులై ఉండాలన్నారు. వందలాది మంది ప్రయాణీకుల జీవితాలు తమ చేతుల్లో ఉంటాయనే విషయం మరువరాదన్నారు. బస్సులు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం వంటివి మానుకోవాలని సూచించారు. ఆర్టీసీ సంస్థలో ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో మరలా ఆర్టీసీని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో లాభాల పట్టించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇదివరకు వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన నైటౌట్ నగదును సైతం తమప్రభుత్వం మరలా మంజూరు చేసిందనా న్నరు. కుప్పం డిపోను 70 కోట్లతో మోడల్ బస్‌స్టేషన్‌గా నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ గోపీనాథ్, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, జనసేన నరేష్, చిరువ్యాపారుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్, ఆర్టీసీ నేతలు బలరాంమూర్తి, మునెప్ప పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పై ప్రభుత్వం కీలక నిర్ణయం

## - నేటి నుంచే నూతన డయాఫ్రం పనులు ప్రారంభం!

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక డయాఫ్రం వాల్ నిర్మాణం పనులు ముందుకు సాగనున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి ఈ నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ సిద్దం అవుతోంది. ఈ మేరకు కేంద్ర జల సంఘం తమ నిర్ణయాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీకి స్పష్టం చేసింది. దీని పైన చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వెంటనే డయాఫ్రం నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని అనుసరించి శనివారం నుంచే పనులు ప్రారంభించేందుకు పూర్వరంగాన్ని సిద్దం చేస్తున్నారు, పోలవరం ప్రాజెక్టులో కీలక నిర్మాణం పై నిర్ణయం జరిగింది. ప్రాజెక్టులో అనేక తర్జన భర్జనల తరువాత డయాఫ్రం వాల్ నిర్మాణానికి సంబంధించి బిగ్ అప్డేట్ వచ్చింది. సెంట్రల్ సాయిల్‌మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ ప్రతిపాదించిన టీ5 ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్నే నిర్మాణంలో ఉపయోగించాలని కేంద్ర జల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి తన నిర్ణయాన్ని తెలియజేసింది. దీంతో, సీఎం చంద్రబాబు ఆమోదిస్తే రేపటి నుంచే ఈ పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు యంత్రాలు, నిపుణులను కూర్చుకున్న బావర్ సంస్థ కూడా ఇందుకు సంసిద్ధంగా ఉంది. డయాఫ్రం వాల్ నిర్మాణంలో ఎల్ అండ్ టీ సంస్థతో కలసి బావరే టీ5 మిశ్రమాన్ని ఉపయోగిం చింది. ఇప్పుడూ ఇదే వాడాలని జల సంఘం ఆదేశించింది. కానీ, కాంక్రీట్ మిశ్రమంపై అమెరికా, కెనడా నిపుణులకు అవగాహన లేదని పీపీఏ, జల వనరుల శాఖ తో పాటుగా కేంద్ర సంస్థలు తమ అభిప్రాయం వెల్లడించాయి. గతంలో జలసంఘం బాధ్యతలు చేపట్టిన ఏబీ పాండ్యా మాత్రం ఆ నిపుణుల మాటకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. వారు టీ16 మిశ్రమాన్ని వాడాలని సూచించారు. కాగా.. అంతర్జాతీయ నిపుణులు పోలవరంపై ఇప్పటిదాకా ఇచ్చిన సలహాలన్నీ వృథాగా మిగిలిపో యాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే పనులు ఇప్పుడు రెండు వారాలు ఆలస్యమైనప్పటికీ ఈ ఏడాది చివరిలోగా డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తిచేసి తీరాలని బావర్‌కు జలవనరుల శాఖ లక్ష్యం విధించింది. ఇప్పుడు కేంద్ర జల సంఘం ఆమోదంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ డయాఫ్రం వాల్ నిర్మాణం పైన ఏపీ ప్రభుత్వానికి ఇచ్చిన తాజా సమాచారం పైన ఈ రోజు ముఖ్యమంత్రి సమీక్షించి నిర్ణయం తీసుకున్నారు.



డయా ఫ్రం వాల్ నిర్మాణానికి పునాదుల తవ్వకాలకు సిద్ధం చేసిన కట్టర్,గ్రాబర్లు

# ప్రకాశం బ్యారేజ్ దిగువన వరద రక్షణ గోడను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం

## - సమాచార మంత్రి కొలసు పార్థసారథి




**విజయవాడ,జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నది కుడివైపు హద్దులో లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలసు పార్దసారథి తెలిపారు.?రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పలు అంశాలు మీడియాకు వివరించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్ లో 0.9 కి.మీ నుండి 2.61కి.మీ వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు ఈ రోజు నిర్వహించిన రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని వివరించారు.. ప్రతి ఏడాది వర్షాకాలంలో కృష్ణా నది వరద ఉధృతి కారణంగా తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాదు కాలనీ తదితర ప్రాంతాలు ముంపునకు గురై బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వరద సమయంలో ఈ ముంపు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక పునరావాస కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తున్నది. విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో 11.43 లక్షల క్యూసిక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా కాపాడటం జరిగింది. ఇదే తరహాలో కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించాలని తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాదు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెల్పింది. నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమ హెడ్ స్లూయిస్‌కు కుడివైపున 2.7 మెగావాట్ల మినీ హైడల్ స్కీమ్‌ను ఏర్పాటు చేయడానికి మే ఎన్‌కాన్స్ లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ మినీ హైడల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ అనుకూల గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది. ప్రాజెక్ట్ సమీప ప్రాంతాల్లో వోల్టేజ్ పరిస్థితులను మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి మరియు నీటి రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూరనుంది. భవిష్యత్తులో ఏర్పాటు చేసే చిన్న చిన్న పవర్ ప్లాంట్లలో ఎస్.హెచ్.జి. మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారత సాధనకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని, ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా పెంచాలనే అంశంపై కూడా మంత్రిమండలిలో చర్చించడం జరిగింది. స్వర్ణాంధ్ర విజన్ 2047 ఆశయాల సాధనకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చేందుకు పూర్తి స్థాయిలో అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించడం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల పిసిపిఓగా సిద్ధార్థ కట్టి

**గుంతకల్లు రైల్వే,జనవరి 17,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న పిసిపిఓ పోస్టును భర్తీ చేస్తూ రైల్వే బోర్డు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా సిద్ధార్థ కట్టిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం రైల్వే బోర్డు యాజమాన్యం విభాగం ప్రత్యేక డిప్యూటీ కార్యదర్శి ఆశా మురళీధరన్ ఆదేశాలు జారీ చేశారు. 1996లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఆయన ఐఆర్‌పిఎస్ క్యాడర్‌కు ఎంపికైన అధికారి సిద్ధార్థ కట్టి ప్రస్తుతం తూర్పు తీర రైల్వే జోన్‌లో పిసిపిఓగా పనిచేస్తున్నారు.

# తిరుమల సమాచారం

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో నేడు శ్రీవారి కల్యాణోత్సవం

## - ఉత్తరాదిభక్తులకు అరుదైన అవకాశం



**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన ,పవిత్రమైన ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో శనివారం శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. కోట్లాదిమంది భక్తులు దేశంనలుమూలల నుండి ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ టిటిడి ప్రత్యేకంగా శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మించి భక్తులకు స్వామివారి సేవలు, నిత్యకైంకర్యాలు జరిపింపజేస్తోంది. మహాకుంభమేళా దశాశ్వమేధ ఘాట్ వద్ద ఈ కల్యాణోత్సవం వైభవంగా జరిపించనుంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఫిబ్రవరి 26వతేదీ వరకు జరిగే ఈ మహాకుంభమేళాలోజనవరి 18, 26వతేదీ, తిరిగి ఫిబ్రవరి 3,1తేదీల్లో భక్తుల సౌలభ్యంకోసం శ్రీవారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఉత్తరాధి భక్తులు విశేషంగా పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్లుపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మాం, ఐటి జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవితో కలసి సమీక్షించారు. అలాగే జనవరి 29వతేదీ మౌని అమావాస్య, ఫిబ్రవరి 3న వసంతపంచమి, ఫిబ్రవరి 12న మాగపౌర్ణమి, 26న మహాశివరాత్రి పర్వదినాలు ప్రధానరోజులుగా టిటిడి పరిగణించి అధికంగా భక్తుల రద్దీ ఉంటుందని అంచనా. టిటిడి విజిలెన్స్ అధికారులు, ప్రయాగ్‌రాజ్‌పోలీసులు సమన్వయంగా భక్తులకు క్యూలైన్ల ఏర్పాటు, క్రమద్దీకరణ , అవసరమైన సౌకర్యాలు కల్పించుకోవాలని, చిన్నలద్దూలను అందుబాటులో ఉంచుకోవాలని ఇఒ సూచించారు.

# వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందం

## - శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో శుక్రవారం ఉదయం సినీ నిర్మాత అంబికా కృష్ణ, దర్శకుడు రాజమౌళితండ్రి విజయేంద్రప్రసాద్, తమిళ సినీనటి నీలిమారాణి, సినీనటి దివివైద్య, నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్, రిలయన్స్ సిఇఒ పిఎంఎస్ ప్రసాద్, విశ్రాంత డిజిపి ఆర్‌పి ఠాకూర్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరూ సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో భక్తిని చాటుకున్నారు. వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. పలువురు అభిమానులు ,భక్తులు ఆలయం వెలుపల సినీప్రముఖులతో ఫోటోలు తీసుకునేందుకు ఆసక్తిచూపారు.

# కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు వెల్లువెత్తినఆదరణ

**హైదరబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు గత పది సంవత్సరాలుగా రసజ్ఞుల నుంచి ఆదరణ పెరుగుతోంది. హైదరాబాద్‌లో ఐదురోజులపాటు గాత్రం, వాయిద్యాలు, హిందుస్తానీ అభంగ్ సంకీర్తనలు, హరికథలు, సంకీర్తనల ఝరితో సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు కళా న్వితంగా జరిగాయి. సాంప్రదాయ ట్రస్ట్ సంకీర్తనోత్సవం 16 రోజులపాటు నిర్వహించారు. పది సంవత్సరాల వేడుక పురస్కరించుకొని యువ కర్ణా టక సంగీత విద్వాంసులతో యువ సంకీర్తనోత్సవం పేరుతో నాంది పలి కారు. ప్రతిరోజు ప్రధానకచేరికి ముందు స్వరభంగిమ, స్వరలయ, స్వర భారతి విద్యార్థులతో స్వల్పకాలిక కచేరీలు కూడా నిర్వహించారు. హోలీప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ సుజన రంజని, తుంబురు మ్యూజిక్ అకాడమి సౌజన్యంతో వీటిని నిర్వహించారు. కెఎస్‌రావు, కె.సునీతా సంగీత శైలిని సమీక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Rc.No.03/2025/TO STN No.01/2024-25 తేది: 16.01.2025
విశాఖపట్నం కంబాలకొండ EDCలో వాటర్‌బాడీ దగ్గర 2నంబ ఉడెన్ కాటేజీల యొక్క నిర్మాణానికి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా ధర రూ.30.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 17.01.2025 ఉ.10.00గం. నుండి. ముగింపు తేది: 24.01.2025 మ.12.00గం. వరకు. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును. లేదా మొబైల్ నం. 9440810194 మరియు 9949363348 ద్వారా పొందవచ్చును.
సం/-. జిల్లా అటవీ శాఖాధికారి (FAC), విశాఖపట్నం.
DIPR.NO. 15160/CL/ADVT/1/1/2022-23 తేది: 17.01.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Rc.No.68/2025/TO STN No.11/2024-25/TO తేది: 07.01.2025
విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌లో (ఈము రాత్రి గృహం ప్రక్కన) నైట్ హౌస్‌చే రెడ్ నెక్ వాల్ యొక్క నైట్ హౌస్ అదనపు ఐటమ్. అంచనా ధర : రూ.3.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 20.01.2025 మ.12.00గం. వరకు. తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in వీక్షించండి. ఫోన్ : 9440168997.
సం/-. క్యూరేటర్, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్, విశాఖపట్నం.
DIPR.NO. 15152/CL/ADVT/1/1/2022-23 తేది: 17.01.2025

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: దేవేంద్ర బాబు-9700003700/కాగిత కిషోర్-9966111777

[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంటన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNGJW0HL-11210020242 బ్రాంచి : గాజువాక రుణగ్రహీత-సత్తిబాబు గొర్లి సహ-రుణగ్రహీత(లు): నాగ లక్ష్మి గొర్లి | 26/12/2023 రూ.5,89,395/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల తొంభై ఐదు మాత్రమే) 12/12/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.7,31,000/- రూ.73,100/- రూ.10,000/- | 06/02/2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఆస్తి కలిగి ఉన్నది: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, యల్లమంచిలి సబ్ రిజిస్ట్రార్, యల్లమంచిలి మండలం, ఏరివరం గ్రామం మరియు పంచాయతీ, సర్వే నం.140 ఆఫ్ నం.31, చే కవర్డ్ కొత్త అస్సెట్ నం.1137006959 పాత అస్సెట్ నం.6652, ఇ.నం.3-105, బిల్డింగ్ యొక్క 460 చ. లేదా 42.735 చ.మీటర్లు ప్లింత్, ఆర్.సి.సి. బిల్డింగ్‌తో కలిపి 55.55 చ.గజాలు లేదా 46.45 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం కొలత స్థలం యొక్క ఆస్తి మొత్తం అందంతా, నాలుగు సరిహద్దులు: తూర్పు: పూడి బాబూరావు యొక్క ఇల్లు, పడమర: మునిసిపల్ రోడ్, ఉత్తరం: గొర్లి కుటుంబరావు యొక్క ఇల్లు, దక్షిణం: కాటికాయల అప్పారావు యొక్క ఇల్లు.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auctions.inventon.in యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి. 3. కాగోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెలి.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా manoj.das@inventon.net లేదా NHFPL, యొక్క అధీకృత అధికారి శ్రీ దేవేంద్రబాబు- 9700003700/కాగిత కిషోర్- 9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రమరణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 18.01.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

18-01pg6exHMNWJQET.qxd:18-01pg6exHMNWJQET.qxd 1/1/02 7:28 AM Page 1



# యేడాది తరువాత అంతరాలయ దర్శనం టిక్కెట్టు రూ.500లు ఖరారు



**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంతరాలయ దర్శనానికి టిక్కెట్లు ఖరారు చేస్తూ 2024 జనవరి 17న దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. అయితే ఇఓల బదిలీలతో ఈ ఉత్తర్వులు అమలు జరగలేదు. కొంత కాలం ఇక్కడ పరిపాలించిన ఇన్‌చార్జి ఇఓ ఉన్నతాధికారిగా సమీక్ష జరిపి ఈ ఉత్తర్వులు ఎందుకు అమలు జరగలేదు. అంటూ ప్రశ్నించారు.దాంతో ప్రస్తుత ఇఓ శుక్రవారం నుంచి అంతరాలయ దర్శ నాల టిక్కెట్లును ప్రయోగాత్మకంగా అమలు చేసారు. అయితే అధికారుల అంచనాలకు మించి శుక్రవారం 250టిక్కెట్లు అమ్ముడు పోయినట్లు దేవస్థానం ప్రకటించింది.ఇందులో సాధ్యా సాధ్యాలను సమగ్రంగా పరిశీలించాలని ఇఓ బాపిరెడ్డి తన సిబ్బందికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు అంతరాలయ దర్శనాలకు సంబంధించి దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలను శుక్రవారం నుంచి అమలు చేసారు.గతంలో నలుగురు ఇఓలు మారారు. అయితే ఎందుకో ఈ ఆదేశాలను ఆమలు చేయలేదు.కానీ ప్రస్తుత ఇఓ టి.బాపిరెడ్డి అమలుకు ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మరో అడుగు ముందుకేసి రూ.5వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులకు కూడా అంతరాలయ దర్శనానికి అనుమతించారు.దాంతో భక్తుల్లో మంచి స్పందన వచ్చింది.అయితే గతంలో ప్రవేశ పెట్టిన ప్రత్యేక దర్శనం టిక్కెట్లు రూ.200 టిక్కెట్లు అమ్మకాలు తగ్గాయి. రూ.500ల టిక్కెట్లు పెరిగాయి.అయితే నిబంధనల మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి అంతరాలయంలోకి ఒక్కరినే అనుమతించుటకు ఆదేశించారు.దీంతో కొంత వివాదాలుచోటు చేసుకున్నాయి. కొందరు డ్రెస్ కోడ్ చెప్పక పోవటంతో ప్లాంట్లు ధరించి వచ్చి సిబ్బందితో వివాద పడ్డారు.

## దేవాదాయ శాఖ ఆదేశాలు అమలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశ పెట్టె ప్రతి పథకం దళారులకు వరంగా మారుతుంది. ఇక కొత్తగా ప్రవేశ పెట్టిన అంతరాయానికి టిక్కెట్లుతో ప్రవేశం దళారులు లాడ్జిల్లోనే ఒప్పందం చేసుకొని వారి నుంచి సొమ్ములు గుంజుకొని ఒకటి అర టిక్కెట్లు కొనుగోలు చేసి సిబ్బందితో చేతులు కలపి దోచుకోవటానికి అవకాశం అయ్యింది. ఇక శ్రీశైలం,కాణిపాకం గర్భగుడులకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో గర్భగుడికి ఎంతో భేదం ఉంటుంది. ఓ వైపు విఐపిలు అతరాలయంలో ఉండగా టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు వస్తే పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. స్థానికుల వత్తిడి అధికంగా ఉంది. ఇక్కడ ఈ పథకం అమలు కష్టసాధ్యమే.

# పూర్తిగా జారీ అయిన వైకుంఠద్వార దర్శన టోకెన్లు

## - 21నుండి సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

## - 20న విఐపి బ్రేక్ దర్శనం రద్దు

**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకోసం ఆఫ్‌లైన్‌లో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 19వతేదీకి సంబంధించి పూర్తిగా జారీచేశారు. మొత్తం 4.30లక్షల టోకెన్లు జారీఅయ్యాయి.ఇందుకోసం ఏర్పాటుచేసిన తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్‌లోని ప్రత్యేక కౌంటర్లను శుక్రవారం ఉదయం 9గంటలకు మూసివేశారు. ఈ కౌంటర్లన్నీ తిరిగి ఈనెల 21వతేదీ తెల్లవారుజామున తెరచుకోనున్నాయి. శ్రీవారి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయి. అప్పటి వరకు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులకే దర్శనాలు ఉంటాయి. ఇదిలా ఉండగా సాధారణ సర్వదర్శనం 20వతేదీ ఉదయం నుండి యధావిధిగా మొదలవుతాయి. ఎలాంటి టిక్కెట్లు, టోకెన్లు లేని సామాన్యభక్తులు తిరుమలకు చేరుకుంటే వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా రద్దీని బట్టి కంపార్టుమెంట్లలోనికి అనుమతించి ఆ తరువాత ఆలయంలోనికి పంపుతారు. రద్దీలేకుంటే కొన్ని సందర్భాల్లో భక్తులను నేరుగా క్యూలైన్లనుండి ఆలయంలోనికి అనుమతించే అవకాశం ఉంది. 20వతేదీ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి టోకెన్లు జారీచేయబోరు. సర్వదర్శనం క్యూలైన్‌లో మాత్రమే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాల్సి ఉంటుంది. గత ఎనిమిదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు 5,40,405మంది భక్తులు గురువారం రాత్రివరకు దర్శనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం 6గంటల వరకు 48వేలమంది భక్తులు వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శించుకునేలా చూశారు. హుండీ ఆదాయం 27.50కోట్ల రూపాయలు చేకూరింది. తిరుమలకు చేరుకున్న టైమ్‌స్లాట్ భక్తులు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ భక్తులకు అందరికీ మహాలఘులోనే వైకుంఠద్వారం నుండి శ్రీవారిని దర్శించుకునేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రశాంతంగా భక్తులకు దర్శనాలు చేయించేలా చూస్తున్నారు.

**- 20న బ్రేక్ దర్శనాలు రద్దు:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఈనెల 9వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అమలవుతుండటంతో టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు ఆలయంలోనికి అనుమతించడంలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో 4.30లక్షల సర్వదర్శన టోకెన్లు జారీకూడా పూర్తయ్యింది. 19వతేదీ ఆదివారం అర్ధరాత్రికి వైకుంఠద్వారాలు మూతబడనున్నాయి. ఆ తరువాత సామాన్యభక్తులను యదావిధిగా ఆలయంలోనికి అనుమతించనుండటంతో 20వతేదీ సోమవారం పూర్తిగా సిఫార్సులేఖలపై, శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. కేవలంప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. ఈ కారణంగా 19వతేదీ ఆదివారం తిరుమలలో బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ఈ విషయాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు తెలిపారు. 20వతేదీ సోమవారం వేకువజామున 3గంటల నుండి పూర్తిగా సామాన్యభక్తులకే శ్రీవారి దర్శనం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకు మరీ తక్కువసంఖ్యలోనే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు జారీ చేస్తారు.

**- 21నుండి ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు:** తిరుమలకు వస్తున్న సామాన్యభక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతిదేవస్థానం సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లతిరుపతిలో జారీచేస్తోంది. ఈ టోకెన్లను ఏరోజుకారోజు దర్శనాలకు సంబంధించి శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్‌లలోని కౌంటర్లలో భక్తులు ఆధార్‌కార్డు ఆధారంగా దర్శన టోకెన్లు అందుకునే వెసలుబాటు ఉంది. ఇప్పుడు 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టైమ్‌స్లాట్ టోకన్లు జారీముగియడంతో 21నుండి యధావిధిగా సాధారణసర్వదర్శనం టోకెన్లు జారీచేసేలా టిటిడి అధికారులు చూస్తారు. సోమవారం నుండి శుక్రవారం వరకు 20వేల టైమ్‌స్లాట్ టోకెన్లు, శని,ఆదివారాల్లో 25వేల టోకెన్లు ఇస్తారు.

# కుష్ఠు వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

**విజయవాడ.జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20 తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే రెండవ సారి లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్ (ఎల్‌సిడిసి)లో ఇంటింటి సర్వే నిర్వ హించాలని ప్రజా ఆరోగ్య. కుటుంబ సంక్షేమం సంచాలకులు డాక్టార్ కె. పద్మావతి తెలిపారు. ఈ కార్యాక్రమంలో అర్బన్ ఏరియా , గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆశా మరియు ఎఎన్ ఎం పరీక్షించి అనుమానిత కేసులను దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారికి పరిక్ష నిమిత్తం రెఫెర్ చేయాలన్నారు. శరీరం పై స్పర్శ లేని రంగు మారిన మచ్చలు , కళ్ళు, కాళ్ళు చేతులు అంగ వైకల్యం ఉన్నచో ఆశా మరియు ఎఎన్ ఎం దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫెర్ చేసి వైద్య అధికారి నిర్ధారణ తరువాత ఎండిటీ మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. మొదటి మచ్చ రూపంలో ముందుగా గుర్తించగలిగితే కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అవడమే కాకుండా , అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చే విషయాన్ని కర పత్రాల ద్వారా ప్రతి ఇంటికి చేరేలా, అలాగే ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.

# కోడుమూరులో ఘోర ప్రమాదం డిసిఎం, కారు ఢీ : ముగ్గురు మృతి

**కోడుమూరు,జనవరి 17, ప్రభాతవార్త :** మళ్లీ .. అక్కడే అదే ... రహదారిలోనే శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడుమూరు పట్టణానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులుగా గుర్తింపు. వీరిలో చేనేత కార్మికుడు కోడుమూరు తెలుగుదేశం పార్టీకి చెందిన 16వ పంచాయతీ వార్డు సభ్యుడు మాదుగుండు సోమశేఖర్ (56), మరో ఇద్దరు చేనేత కార్మికులైనబండా శ్రీను (45),రాజోలి సాయి శ్రీను (38)లు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతులంతా చేనేత వృత్తిపై జీవనం సాగిస్తూ వస్తున్నారు. వీరంతా ఉదయం వారు తయారు చేసిన చేనేత చీరలను విక్రయించడానికి వారికి చెందిన మారుతి ఐ20 ఎపి21బిఎఫ్ 2212 కారులో కర్నూలుకు వెళ్లారు. అక్కడ వారి పనులను ముగించుకొని తిరిగి స్వంత ఊరైన కోడుమూరుకు వస్తుండగా ప్యాలకుర్తి సమీపాన ఎదురుగా వస్తున్న ఎపి21టిఎఫ్ 2541 అనే డిసిఎం లారీ వేగంగా వస్తూ కారును ఢీకొనడంతో కారులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు చేనేత కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరంతా మరో ఐదు నిమిషాల్లో ఇంటికి వస్తున్నామని వారి బంధువులకు సెల్ ఫోన్‌లో సమచారం ఇచ్చిన ఆ క్షణంలోనే వారిని మృత్యువు వెంటాడి వారి ప్రాణాలు గాలిలో కలిసి పోయ్యాయి. వారి కోసం ఎదురు చూసిన వారి కుటుంబాలకు ఆ వెంటనే మృత్యువార్త చెవిలో పడడంతో నివ్వర పోయినా మృతుల కుటుంబాలంతా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన దగ్గర రోడ్డుపై చెల్లాచెదురైన వారిని చూస్తూ గుండెలు పగిలేలా రోదించారు. మృతులంతా మధ్య వయస్సుల్లో వున్న వారంతా రోడ్డు ప్రమాదం వల్ల మృతి చెందడంతో బంధువుల ఆర్తనాదాలు ప్రతి ఒక్కరిని కదిలించి వేశాయి. అలాగే మళ్లీ కోడుమూరు దగ్గరలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారంతా ఇక్కడి వారే అని తెలియడంతో వారిని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా ప్రమాద సంఘటనకు తరలివచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాదుగుండు సోమశేఖర్‌కు భార్య విజయలక్ష్మీ,ఇద్ద రు కూతుర్లు ఉన్నారు. అలాగే బండా శ్రీనుకు భార్య లత,ఇద్దురు కుమారులు,రాజోలీ సాయిశ్రీనుకు భార్య రాని,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ శ్రీనివాసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమ్మిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెల్పిన నేతలు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చేనేత కుటుంబాలను సాయంత్రం తెలుగుదేశం యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి,వేంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం మహిళా నాయకురాలు,మాజీ సర్పంచ్ సి.బి లతలు సంతాపం వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# అమిత్‌షా పర్యటనపై వామపక్షాల నిరసన

## రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ పై వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్‌షా పర్యటనను వ్యతిరేకించాలని, ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న నిరసనలను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దీనికి సంబంధించిన ఓ సంయుక్త ప్రకటనను శుక్రవారం వామపక్ష పార్టీల నేతలు విడుదల చేశారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విజయవాడ పర్యటన వ్యతిరేకిస్తూ జనవరి 19న రాష్ట్ర వ్యాపితంగా నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపునిస్తున్నాయన్నారు. అంబేద్కర్‌ను అభిమానించేవారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్‌గా మారిందనీ, ఆ జపం ఏదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంతరకరమైన అమిత్ షా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా కేంద్ర బిజెపి వైఖరిలో మార్పులేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అన్ని తరగతుల, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజాసంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని కోరారు. ఈనెల 19న చేపట్టనున్న నిరసనకు ప్రజలు తమ మద్దతునిచ్చి పాల్గొనాలని, జయప్రదం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(యంఎల్) న్యూడె మొక్రసీ నాయకులు వై.సాంబ శివరావు, సిపిఐ(యంఎల్) నేత జాస్తి కిషోర్‌బాబు, యంసిపిఐ(యు) నాయకులు కాటం నాగభూషణం, సిపిఐ(యంఎల్) లిబరేషన్ నేత యన్.మూర్తి, ఫార్వర్డ్‌బ్లాక్ లీడర్ పి.వి.సుందరరామరాజు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నేత జానకి రాములు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 17,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఘనంగా జరుపుకున్న సంక్రాంతి పండుగ అనంతరం తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మద్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07215ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 5.45గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లేనెంబర్ 07216ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం రాత్రి 9గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 7గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. అలాగే విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08509ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 6.20గంటలకు విశాఖ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08510ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08551ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 6.20గంటలకు విశాఖ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 6.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

చర్లపల్లి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08552ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08549ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 7.45గంటలకు విశాఖ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 7గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 08550ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి ఆదివారం అర్ధరాత్రి(సోమవారం తెల్లవారుజామున) 2.15గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

# రాష్ట్రంలో సంక్రాంతి వేళ భారీగా మద్యం అమ్మకాలు

## 3 రోజుల్లో 400 కోట్ల విక్రయాలు

## - కల్లు గీత కార్మికులకు రాష్ట్రంలో 340 మద్యం షాపుల కేటాయింపుకు రంగం సిద్ధం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి వేళ మద్యం భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా రూ 99 కే క్వార్టర్ మద్యం అందుబాటులోకి తెచ్చింది. కొత్త సంవత్సరం వేళ భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి... ఇప్పుడు సంక్రాంతికి ఆ రికార్డు బ్రేక్ అయింది. తాజాగా సంక్రాంతి 3 రోజుల్లో 400 కోట్ల అమ్మకాలు జరిగాయి. సాధారణం కంటే 160 కోట్లు ఎక్కువగా అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం ద్వారా లిక్కర్ సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఇక, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లు గీత కార్మికుల కు రాష్ట్రంలో 340 మద్యం షాపుల కేటాయింపుకు రంగం సిద్దమైంది.ఏపీలో మరిన్ని మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు జిల్లాల వారీగా కొత్త మద్యం దుకణాల నోటిఫికేషన్ జారీకి రంగం సిద్ధం అవుతోంది. కొత్త మద్యం పాలసీ అమలు తరువాత ఏపీ లో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. సంక్రాంతి వేళ మద్యం సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఏకంగా మూడు రోజుల్లో రూ 400 కోట్ల మేర అమ్మకాలు జరిగాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం జరిగినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత ఉపకులాల వారీగా వారం రోజుల్లో వీటికి నోటిఫికేషన్ జారీ చేయనుంది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటు మద్యం షాపుల పాలసీలో 3,396 షాపులకు లైసెన్సులు జారీచేశారు. అందులో 10శాతం ఇప్పుడు గీత కులాలకు ఇవ్వనున్నారు. అలా వచ్చే 340 షాపుల్లో నాలుగు షాపులు సొండి కులానికి విడిగా కేటాయిస్తారు. గతంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కుటుంబానికి ఒక షాపును కేటాయించనున్నారు. మిగిలిన 335 షాపులకు నోటిఫికేషన్ జారీచేస్తారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. దరఖాస్తు రుసుము రూ.2లక్షలుగా ఉంది. అయితే లైసెన్స్ ఫీజులు సగం చెల్లిస్తే సరిపోతుంది. 2016లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వేని కులాల జనాభాకు ప్రామాణికంగా ఈ దుకాణాల ఏర్పాటుకు నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో అత్యధికంగా 23 షాపులు గీత కులాలకు కేటాయించారు. అల్లూరి జిల్లాలో ఒక్క టీ లేదు. అనంతపురంలో 14, శ్రీసత్యసాయిలో 9, అన్నమయ్యలో 11, చిత్తూరులో 10, తూర్పు గోదావరిలో 13, కాకినాడలో 16, కోనసీమలో 13, బాపట్లలో 12, గుంటూరులో 13, పల్నాడులో 13, కడపలో 14, కృష్ణాలో 12, ఎన్టీఆర్‌లో 11, కర్నూలులో 10, నంద్యాలలో 11, నెల్లూరులో 18, ప్రకాశంలో 18, పార్వతీపురం మన్యంలో 4, శ్రీకాకుళంలో 18, అనకాపల్లిలో 15, విశాఖ 14, విజయనగరంలో

16, ఏలూరులో 14, పశ్చిమగోదావరిలో 18 షాపులు గీత కులాలకు కేటాయించ నున్నారు. ఇందు కోసం గీత కులాలను మూడు కేటగిరీలు చేశారు. ఎకేటగిరీలో యాత, బికేటగిరీలో గౌడ, ఈడిగ, గౌడ(గమళ్ల), కలాలీ, గౌండ్ల, శ్రీసాయన, సొండి, శెట్టిబలిజ కులాలు ఉన్నాయి. ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రెండు రాష్ట్రాల సిఎంలు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలి

## రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్



**కర్నూలు విద్య,జనవరి 17, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. మాకు రావాల్సిన ఆస్తులు, భవనాలపై తెలంగాణ నాయకత్వం ముందుకు రావాలి. తెలంగాణ ఆర్థికంతా అభివృద్ధి చెందింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం బదులుగా ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మాణం చేయాలని కేంద్రమంత్రి గట్కరిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాడింది టీజీ వెంకటేష్, రాయలసీమ వాసులు అన్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు అనుకూలంగా వ్యవహారించారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర విభజనకు ఒప్పుకోలేదు. మూడు నాలుగు సంవత్సరాల పాటు రాష్ట్ర విభజన జరగకుండా చూశాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ కావాలని పోరాడింది రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అన్నారు. కొంత మంది న్యాయవాదులు రంగులు పూసుకొని మాట్లాడారు. అందుకే హైకోర్టు రాలేదు. చిరంజీవి బిజెపిలో వస్తునా న్నరన్న వార్తల్లో నిజం లేదు. చిరంజీవి, పవన్‌కళ్యాణ్, మోడీతో మంచి అనుబంధం ఉంది. అంతమాత్రాన పార్టీలో చేరతారని ఎలా చెపుతారన్నారు. కర్నూలులో పారిశ్రామిక విప్లవం వస్తుందని మంత్రి టీజీ భరత్ కృషితో ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. ఏడు నెలల్లో పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చారు. హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు ఈప్రభుత్వం పూర్తి చేయాలని, కృష్ణబోర్డుకు బదులుగా కృష్ణా జలాలు మకు పూర్తిగా కేటాయించాలని టీజీ వెంకటేస్ పేర్కొన్నారు.

# సంకటహార చతుర్థి హోమాలు



సంకట హారచతుర్థి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వెలసిన బుజి బుజి వినాయక ఆలయం వద్ద శుక్రవారం సంకటహర చతుర్థి పూజల సందర్భంగా ప్రత్యేక హోమాలను నిర్వహించారు. గతంలో ఆలయం తరపునే నిర్వహించే పూజలను ఓ సేవగా మార్చారు. భక్తుల భాగ స్వామ్యంతో పూజలు నిర్వ హిస్తున్నారు.ఇఓ టి. బాపిరెడ్డి స్థానిక ఉత్సవాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో సంకటచతుర్థి హోమాలు పూజలు, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు.ఉత్సవాలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్వహిస్తున్నారు. దాంతో భక్తుల నుంచి కూడా విశేష స్పందన వస్తుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం వినాయకుని కలశ స్థాపన గావించారు. ఆలయ ఎస్ఓ నాగభూషణం యాదవ్ సంకల్పంతో ఆలయ అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాసులు గురుకుల్ స్థానిక సంప్రదాయం, ఆచారాల మేరకు పూజలు నిర్వహించారు. హోమాలు ఏర్పాటు చేసారు. హోమాలు నిర్వహించి పూజలు జరిపారు.భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఇక్కడి బుజ బుజ వినాయకుని ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇక్కడ మొక్కులుమొక్కుకున్నవారి మనోభీష్టాలు నెరవేరు తాయనే నమ్మకం ఉంది. ఈ నేపథ్యంలో సంకటహార చతుర్థి పూజలు నిర్వహించారు.

# విశాఖ ఉక్కును కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,జనవరి 17,ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,300కోట్లతో కేంద్రం రివైవల్ ప్యాకేజీ ప్రకటించడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు.శుక్రవారం మంత్రి మీడియా మాట్లాడుతూ రూ.10,300కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వం పనితీరుకి నిదర్శనం,ఉత్తరాంధ్ర మణిహారం విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,300కేటాయించినందుకు ప్రధాని మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత పాలకులు విశాఖ ఉక్కుని నాశనం చేసేందుకు కుట్రలు చేశారు.స్టీల్ ప్లాంట్ ఆస్తుల్ని కబ్జాచేసేందుకు పోస్కో కంపెనీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ మొత్తాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేసినట్లు మాజీ సిఎస్ బయటపెట్టారు.కూటమి అధికారంలోనికి రాగానే విశాఖ కేంద్రం గా రూ.2లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం.ఇప్పుడు విశాఖు తలమానికంగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆదుకోవడానికి రూ.10,300కోట్లు సాధించాం.విశాఖ ఉక్కు విషయంలో కూటమి ప్రభుత్వం చొరవ పట్ల ఉక్కు దిగ్గజం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కుట్రలు చేయడం తప్ప అభివృద్ధి చేతకాని వైసీపి నేతలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి.జగన్ అండ్ కో రాజధాని పేరుతో విశాఖలో లూటీ చేశారు.ఋషికొండకు బొడుగుండు కొట్టి ప్రజల సొమ్ముతో జల్సా చేశారు.కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుండి అభివృద్ధి పై దృష్టి పెట్టాం.ప్రజల కోసం ఆలోచించే వారికి..ప్రజల్ని పీక్కు తినేవారికి తేడాను ప్రజలు తెలుసుకున్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ప్రకటించారు.

# ఫిబ్రవరి 17నుండి తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

**విజయవాడ, జనవరి 17, ప్రభాతవార్త :** అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో (ఐటిసిఎక్స్) రెండవ ఎడిషన్‌తో మహోన్నతంగా ప్రారంభిస్తున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాల మద్దతుతో టెంపుల్ కనెక్ట్ ఇండియా ద్వారా అభివృద్ధి చేసిన ఐటిసిఎక్స్, ప్రపంచవ్యాప్తంగా దేవాలయాల సమగ్ర నిర్వహణకు ప్రత్యేకంగా అంకితమైన ప్రతిష్టాత్మక వేదికగా నిలుస్తుందన్నారు.

# రాష్ట్రానికి అదనపు పని దినాలు కేటాయించండి

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అదనపు పని దినాలు కల్పించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఉపాధి పనిదినాలు పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు పనిదినాలు కోసం ప్రతిపాదనలు పంపింది. 2024- 25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 21.50 కోట్ల పనిదినాలను మన రాష్ట్రానికి కేటాయించింది. వాటిలో ఇప్పటికే 20.45 కోట్ల పనిదినాలను కల్పిస్తూ పనులు చేపట్టడంతో ఇక 1.55 కోట్ల పనిదినాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మార్చి నెలాఖరు వరకు కూలీలకు పనులు కల్పించాలంటే అదనపు పనిదినాలు అవసరమవుతాయి. ఏటా మన రాష్ట్రానికి 25 కోట్ల పనిదినాలతో లేబర్ బడ్జెట్ కేటాయిస్తారు. ఇప్పటికే 21.50 కోట్లు పనిదినాలు కల్పించినందున మిగిలిన 3.50 కోట్ల పనిదినాలు కూడా కల్పించాలని గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు ప్రతిపాదనలు పంపారు.

# సిఐడి మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పివి సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీ నియామకం



సిఐడి మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి**సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. :సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఎంక్వయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అథారిటీ కి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేతృత్వం వహించనుండగా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాధ్యమైనంత త్వరగా సునీల్ కుమార్‌పై ఉన్న అభియోగాలపై నివేదిక ఇవ్వాలని అథారిటీని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.



# ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ భరత్

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:**
స్టీల్ ప్లాంట్‌కు 11,500 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిన ప్రధాని మోదీకి విశాఖ ఎంపీ శ్రీ భరత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుని ఆయన అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన ప్యాకేజీతో ప్లాంటు కు పూర్వవైభవ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎడతెగని పోరాటం చేసిన స్టీల్ ప్లాంట్ కార్మికులకు ఆయన అభినందనలు తెలియజేశారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేసింది. కేవలం 7 నెలల్లో కేంద్రాన్ని ఒప్పించి, ఈ ప్యాకేజీ సాధించడంలో కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది అని ఆయన అన్నారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని భరత్ పేర్కొన్నారు.

## నా రాజీనామా నిర్ణయానికి సార్థకత

### స్టీల్ ప్లాంట్ పరిశ్రమ కాదు.. తెలుగువారి ఆత్మ గౌరవం

### 'పునరుజ్జీవ ప్యాకేజీ' పై భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:**
స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవానికి కేంద్రం రూ.11,500 కోట్ల ప్యాకేజీ ప్రకటించడంతో తన రాజీనామా నిర్ణయానికి సార్థకత లభించిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి.కాలనీలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను తెలుగు వారెవరూ ఒక పరిశ్రమగా చూడరని, ఆంధ్రుల ఆత్మ

వివరాలు 8లో..

## 'ఉక్కు' హామీని నిలబెట్టుకున్నాం..

### రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్ వెల్లడి



**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**
విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు.. విశాఖ ఉక్కును కాపాడుకుంటామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని రాష్ట్ర విద్య , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేశారు. విశాఖ కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీని ప్రకటించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ కష్టాల్లో కూరుకుపోయిన విశాఖ ఉక్కు కర్మాగారానికి

వివరాలు 8లో..

# ఉక్కు.. ఉల్లాసం




**ఆంధ్రుల హక్కు.. విశాఖ ఉక్కు నినాదం...పలువురి ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం గత కొంతకాలంగా ఒడిదుడుకుల్లో పడింది. ఆంధ్ర ప్రజలు సెంటిమెంట్ గా భావిస్తున్నా ఈ ఉక్కు కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వం కినుకు వహించి, దీనిని ప్రైవేటు పరం చేయాలన్న ఆలోచనలో ఉందన్న ప్రచారం విస్తృతంగా సాగింది. ఈ క్షణమైనా విశాఖ స్టీల్ వేరొకరు చేతుల్లోకి వెళ్లిపోతుందన్న ఆందోళన అటు కార్మిక సంఘాల్లోనూ, ఇటు ప్రజల్లోనూ రోజురోజుకు పెరుగుతూ వచ్చింది. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చాలా కాలంగా మౌనంగా వహిస్తుండడంతో ప్రజల్లో అసహనం పెరిగిపోయింది. దీంతోపాటు గడచిన నాలుగు నెలలుగా ప్లాంటు ఉద్యోగులకు జీతాలు లేకపోవడం, ప్లాంట్ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారి జీతాలు లేని సంక్రాంతిని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులు జరుపుకోవాల్సి వచ్చింది.**

- రూ 11,500 ప్యాకేజీపై కేంద్రం అధికారిక ప్రకటన
- స్టీల్ ప్లాంట్ కార్మికుల్లో నూతన ఉత్సాహం
- సంబరాల్లో కూటమి నేతలు
- ఇది ఒక చారిత్రక నిర్ణయం అన్న సీఎం చంద్రబాబు
- ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఫలించిన 1420 రోజుల కార్మికుల దీక్ష
- ఊపిరి పీల్చుకున్న స్టీల్ కార్మిక కుటుంబాలు

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:**
స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్లాంట్ కార్మిక సంఘాలు 1400 రోజులకు పైగా ఉద్యమాలు చేసినా ప్రభుత్వాల నుంచి ఎటువంటి స్పందన కనిపించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ కు మంచి రోజులు వస్తాయని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సవాలుగా తీసుకొని ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కేవలం కర్మాకారమే కాదు తెలుగు ప్రజల సెంటిమెంట్ తో కూడిన పరిశ్రమని కేంద్ర పెద్దల వద్ద వీరు తమ వాణిని వినిపించారు. గత నెల రోజులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ అంశంపై చర్చలు జరిగాయి. ఎట్టకేలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను తిరిగి గాడిలో పెట్టడానికి కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. అంతేకాదు 11,500 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని కూడా ప్రకటించింది ఇందులో

వివరాలు 8లో..



**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు:**
విశాఖ స్టీల్ ప్లాంట్ కేవలం పరిశ్రమ మాత్రమే కాదు. ఇది ప్రజల సెంటిమెంట్తో కూడుకున్న కర్మాగారం. స్టీల్ ప్లాంటుకు పూర్వ వైభవం రాబోతోంది. ఈ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఏపీ ప్రజలకు మళ్ళీ మంచి రోజులు వచ్చినట్టే.



**కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్:**
తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను పునరుజ్జీవింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇక స్టీల్ ప్లాంటు మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకుంటుంది.



**కేంద్ర మంత్రి కుమారస్వామి:**
విశాఖ స్టీల్ ప్లాంట్ 35 వేల కోట్ల అప్పులో ఉంది. ఈ అప్పుల నుంచి స్టీల్ ప్లాంట్ ను బయటకు తీసుకువచ్చి మళ్ళీ పూర్వపు వైభవాన్ని చూడాలన్నది కేంద్ర నిర్ణయం. అందులో భాగమే ఈ ప్యాకేజీ ప్రకటన



**మంత్రి లోకేష్ :**
లక్షలాది మంది జీవితాలు మార్చే నిర్ణయం ఇది. ఆర్థిక ప్యాకేజ్ తో స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం వస్తుంది. స్టీల్ ప్లాంట్ స్టీల్ ఉత్పత్తిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకుంటుంది. ప్లాంటును ఆదుకున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు.



**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు:**
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదాన్ని కేంద్రం కాపాడింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న స్టీల్ ప్లాంట్ ను ఆదుకున్న ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. కూటమి ప్రభుత్వం సంయుక్త కృషితో దీనిని సాధించాం.





**ఎంపీ సి.ఎం రమేష్:**
ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్ నష్టాల భారి నుంచి బయట పడటంతోపాటు, ప్లాంట్ అభివృద్ధికి కూడా దోహద పడే అవకాశ%శీ% ఉంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఇంత కాలం ఆందోళనలు జరిగినప్పటికీ కేంద్రం ఉక్కు విషయంలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించం ద్వారా మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.



**మంత్రి డోలా వీరాంజనేయ స్వామి**
విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనేదానికి ఈ ప్యాకేజినే నిదర్శనం. వైసీపీ హయాంలో స్టీల్ ప్లాంట్ ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నారు.మోదీ, బాబు జోడితోనే స్టీల్ ప్లాంట్ కి పూర్వ వైభవం

## అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ విజయవంతం చేయాలి

### జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి



**అనకాపల్లి, జనవరి 17, ప్రభాత వార్త :**
అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్ కార్యక్రమం విజయవంతం చేయాలని జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. శనివారం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జాయింటు కలెక్టర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.
జిల్లాలో శనివారం నిర్వహించే కార్యక్రమంలో జిల్లా స్థాయి

వివరాలు 8లో..

## టిడిపి శ్రేణుల సంబరాలు



**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:**
విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీలో ఆనంద ఉత్సవాలు కనిపించాయి. పార్టీ శ్రేణులు స్థానిక టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నాయి అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్యశాల చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడతూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఫలించి విశాఖ ఉక్కు పరిశ్రమకు రివైవల్ ప్యాకేజీ కింద కేంద్ర ప్రభుత్వం 11,500 కోట్లు ప్రకటించిందని చెప్పారు . గత వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పై కనీసం దృష్టి పెట్టలేదు.జగన్ సొంత ప్రయోజనాలు కోసం కేంద్రంతో సంప్రదింపులు జరిపారు తప్ప ఒక్కసారి స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడలేదు.గత ఐదేళ్లలో వైసిపి ప్రజలకు మేలు చేసే ఒక్క పని చేయలేదు. నాకు ఎంత మీకు ఎంత అన్నచందంగా గత ఐదు

వివరాలు 8లో..

## వైసిపి నుంచి జనసేన లోకి భారీగా చేరికలు...



**ఎలమంచిలి జనవరి 17 ప్రభాతవార్త:**
అచ్చుతాపురం మండలంలోని మార్టూరు గ్రామంలో కేవీ రమణ కేకే హరిబాబు త్రిమూర్తులు ఆధ్వర్యంలో మార్టూరు గ్రామానికి చెందిన వైసిపి మాజీ సర్పంచ్ లక్ష్మి వార్డ్ నెంబర్లు చంటి ,సన్యాసిరావు లక్ష్మి ,రాము ,అప్పలరాజు వార్డు మెంబర్లతో పాటు సుమారు 200 మంది నాయకులు జనసేన పార్టీలోనికి చేరారు. వీరికి ఎందుకంటే అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పెట్టిన జగన్ వైకాపా నాయకులు మాట తీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్'ని విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:**
దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, దానికి తగిన కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే

వివరాలు 8లో..

# 'ఉక్కు' ఉల్లాసం

1140 కోట్ల రూపాయలు వర్కింగ్ క్యాపిటల్గా ఉండబోతోంది. అలాగే మూడో బ్లాస్ట్ ఫర్ ఫర్నేస్ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆర్థిక సహకారాన్ని కేంద్రం ప్రకటించింది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల్లో గూడు కట్టుకున్న ఆందోళన ఒక్కసారిగా తొలగిపోయింది. స్టీల్ ప్లాంట్ కార్మికులు, వారి కుటుంబాలు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకుంటున్నారు.

**ఇది కూటమి విజయం**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాలు చేసిన ఉద్యమానికి కూటమి నాయకులు ఒక మోస్తరుగా మద్దతు తెలిపారు. దీనిని కార్మిక సంఘాలు తీవ్రంగా తప్పుపట్టాయి. ఈనెల ఎనిమిదో తేదీన ప్రధాని మోదీ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పై ఆయన ప్రకటన చేయలేదని, ఆయన పక్కనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్టీల్ ప్లాంట్ విషయంపై మాట్లాడలేదని ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలు అవాస్తవమని కూటమి పెద్దలు చేతల్లో చేసి చూపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాని మోదీతో సహా కేంద్రంలో అనేక మందిని ఒప్పించి, స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ వచ్చేలా కృతకృత్యులయ్యారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

**ఇది ఒక చారిత్రక విజయం**

స్టీల్ ప్లాంట్ ఆవిర్భావాన్ని ఒక చారిత్రక ఘట్టంగా ఇప్పటివరకు మనం పేర్కొంటూ వస్తున్నాం. అనేక విజయాలు సాధించిన ఈ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యంత నిలిచింది. ఒకప్పుడు ఉన్నత శిఖరాలను అందుకున్న ఈ ప్లాంటు గత కొద్దిరోజులుగా వైభవాన్ని కోల్పోయింది. తాజాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయంతో విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ తలెత్తుకుని పూర్వ వైభవాన్ని . పొందుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## నా రాజీనామా నిర్ణయానికి సార్థకత



గౌరవానికి అది ప్రతీక అని పేర్కొన్నారు. విశాఖ నార్త్ నుంచి ప్రాతినిధ్యం వహించినప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను నిరసనగా 2021 ఫిబ్రవరి 12 న స్పీకర్ ఫార్మెట్ లో తాను రాజీనామా చేశానని గుర్తు చేశారు. తన రాజీనామా అప్పట్లో కార్మిక లోకానికి నైతిక స్థైర్యాన్ని ఇచ్చిందన్నారు. 32 మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను కేంద్రం మద్దతుతో కాపాడుకుని శాశ్వతంగా లాభాల బాటలోకి తీసుకు వెళ్లాల్సిన కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పారిశ్రామిక క్రితం కేంద్రం ప్రైవేటీకరణ ఆలోచన చేసినప్పుడు దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు ఆధ్వర్యంలో 29 మంది లోకసభ, 14 మంది రాజ్యసభ టీడీపీ సభ్యుల బృందాన్ని ప్రధాని వాజ్ పేయి దగ్గరకు పంపించి ఆ ప్రతిపాదన విరమించుకోవడానికి కారణం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడి భారీ ప్యాకేజీని ప్రకటించేలా చేశారని ప్రశంసించారు. స్టీల్ ప్లాంట్ సహా దాని అనుబంధ సంస్థల ఏర్పాటు కారణంగా వేలాది మందికి ఉపాధి లభించిందని, విశాఖ ముఖచిత్రమే మారిపోయిందన్నారు.

**స్టీల్ ప్లాంట్ కు దన్నుగా కూటమి ప్రభుత్వం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విజయనగరం జిల్లా గర్భాం మాంగనీస్ గనుల లీజును విశాఖ స్టీల్ ప్లాంట్ కు మరో 10 ఏళ్లు పెంచామని చెప్పారు. 4,200 మంది కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాలను నిలబెట్టామని, రెండు బ్లాస్ట్ ఫర్నేస్ లను వినియోగంలోకి తీసుకు వచ్చామని తెలియజేశారు. ప్రైవేటీకరణ ప్రతిపాదన రాగానే అప్రమత్తమై పోరాటాన్ని సాగించిన కార్మిక, ఉద్యోగ సంఘాలకు గంటా అభినందనలు తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడానికి అయిదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. సొంత కేసుల కోసం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చేయగా, చంద్రబాబు అజెండాలో స్టీల్ ప్లాంట్ అంశం విధిగా ఉండేదని తెలిపారు.

**పాలనను పోల్చి చూడండి**

రాష్ట్రానికి అనుకూలంగా కొత్త ఏడాదిలో అన్నీ శుభవార్తలు వెలువడుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈనెల 8 న ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ.2.10 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి విశాఖ అంటే ప్రత్యేక అభిమానమన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ ప్రతి నెల 1 వ తేదీన క్రమం తప్పకుండా పెన్షన్లు, ఉద్యోగులు జీతాలు ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా మెగా డీఎస్సీతో 16,347 పోస్టులు భర్తీ చేస్తున్నామని, రూ.5 కే భోజనం పెట్టే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. దీపం -2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతు భరోసా పథకాలకు విధివిధానాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. రూ.7,200 కోట్లతో గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేపట్టామన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనను ఏడు నెలల కూటమి పరిపాలనతో పోల్చి చూడాలని రాష్ట్ర ప్రజానీకాన్ని కోరారు.

**విశాఖను ఐటీ హబ్ చేయడమే లక్ష్యం**

విశాఖను ఐటీ హబ్ గా నిలబెట్టడం కోసం ప్రపంచంలో టాప్ 10 ఐటీ కంపెనీలను ఇక్కడకు తీసుకురావడానికి ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ ఐటీ సంస్థల ఏర్పాటుతో యువతకు ఉన్నత ఉద్యోగావకాశాలు వస్తాయని తెలియజేశారు. ఐటీలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కేంద్రం విధివిధానాలను ప్రకటించిన తర్వాతే పునరుజ్జీవ ప్యాకేజీ ఏ రకంగా ఉండబోతోందన్నది తెలుస్తుందని చెప్పారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. స్టీల్ ప్లాంట్ కు భారీ మొత్తాన్ని ప్యాకేజీగా ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి, సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు విశాఖ ప్రజల తరపున గంటా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, డి.ఎ.ఎన్.రాజు, కోరాడ రమణ, దామోదరరావు, గంటా నూకరాజు, బి.ఆర్.బి.నాయుడు, తాత్రాజు అప్పారావు, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ విజయవంతం చేయాలి

నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది, ప్రజలు అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆమె తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సంబందించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని, మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలన్నారు. పంచాయితీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక - పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగిన విధంగా ఆయా శాఖల అధికారులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ప్రజల భాగస్వామ్యంతో మానవహారాన్ని నిర్వహించాలని, ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ప్రతి అంశాన్ని యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్" థీమ్ తో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేది నుండి వచ్చే 12 నెలల పాటు నెలకు ఒక థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జాయింటు కలెక్టర్ తెలిపారు. జనవరి మాసంలో "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్" థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో "సోర్సు - రిసోర్సు" , మార్చిలో "అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్", ఏప్రిల్ లో "ఇ-చెక్, మే లో "నీరు-మీరు", జూన్ లో "బీట్ ది హీట్", జులై లో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్", ఆగస్టు లో "మాన్ సూన్ హైజినిక్", సెప్టెంబరు లో "గ్రీన్ ఏ.పి", అక్టోబరులో "క్లీన్ ఎయిర్", నవంబరులో "పర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్", డిశంబరు మాసంలో "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" థీమ్ లతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్, ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణి, నియెజకవర్గాల, మండలాల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అదికారులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణుల సంబరాలు




సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం పాలన సాగింది అని ఎద్దేవా చేశారు. సైకో పాలన నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే బయటపడుతోందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీని ప్రకటించిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు , ఉరుకుటి నారాయణరావు , వార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ ఉరుకుటి గణేష్ , ఐతా మధు, కోరాడ చిన్న , బంగారు రవి శంకర్, సారిపల్లి మహేష్, గణపతి, ముక్కి రామకృష్ణ , షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉక్కు' హామీని నిలబెట్టుకున్నాం..

పూర్వవైభవం తీసుకొస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కొత్త ఊపిరి అందించిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామికి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇది ఆత్మగౌరవం కోసం పోరాడిన విశాఖ ఉక్కు కార్మికుల విజయం. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి అధికారాన్ని సొంత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం చూశాం. కేవలం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే కేంద్రాన్ని ఒప్పించి ప్రత్యేక ప్యాకేజీ సాధించిన ప్రజా నేత చంద్రన్న పాలనలో రాష్ట్రానికి జరుగుతున్న మేలు కళ్లారా చూస్తున్నాం. ఇంతటి చారిత్రక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోడీకి ధన్యవాదాలు తో పాటు, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రయత్నాలకు అభినందనలు తెలియజేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్'ని విజయవంతంగా నిర్వహించాలి

ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అంకితం కావాలని సూచించారు. జిల్లాలోని వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఇతర అధికారులతో శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వర్చ్యువల్ గా సమీక్షా సమావేశం నిర్వహించారు. "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని విజయంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపాలని, ప్రతి విషయంలోనూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జనవరి నుంచి డిసెంబర్ వరకు 12 నెలల పాటు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి నెలకొక థీమ్ తో ముందుకు సాగాలని హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, డీఆర్వో బీహెచ్. భవానీ శంకర్, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవమునకు ఏర్పాట్లు పూర్తి...

ఎలమంచిలి జనవరి 17 ప్రభాతవార్త



పట్టణంలోని ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవమునకు ఏర్పాట్లు పూర్త య్యాయని ఉత్సవ కమిటీ వారు తెలియ జేశారు. ఈనెల 19 ఆదివారం అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించేందుకు భక్తులు తెల్లవారు జామునుండే వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాటులు పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ కొటారు సాంబశివరావు తెలియజేశారు. ఉత్తరాంధ్ర లోనే ఎంతో పేరుగాంచిన కనకమాలక్ష్మి అమ్మవారి తీర్థమునకు భారీ ఎత్తున భక్తులు ప్రజలు హాజరవుతారని తెలిపారు. ఆదివారం తీర్థ మహోత్సవం రోజున మధ్యాహ్నం భారీ అన్న సమారాధనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అమ్మవారి గుడి పరిసర ప్రాంతాలు మెయిన్ రోడ్డు వరకు భారీ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. పలు స్టేజ్ ప్రోగ్రాములతో పాటు సంస్కృతి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## డోలి మోతలే మాకు దిక్కు - మారెదెపుడు మా బతుకు

### నిండు గర్భిణిని డోలిమోతతో ఆసుపత్రికి తరలించిన గ్రామస్తులు -ప్రభుత్వాలు మారిన పట్టించుకోని వైనం - ఇప్పటికైనా తీరేనా గిరిజనుల కష్టం



గూడెంకొత్తవీధి, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలో పలు ప్రాంతాలలో డోలిమోత కష్టాలు తీరడం లేదు. రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అత్యవసర అనారోగ్య పరిస్థితులలో ప్రాణాలు అరచేతులో పెట్టుకొని ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితులు నెలకొంటు న్నాయని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ప్రభు త్వాలు మారుతున్న మారుమూల గిరిజన గ్రామాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడిలా విలయ తాండవం చేస్తున్నాయంటూ మారెదెపుడు మా బతుకు లం టూ ఆవేదనతో కన్నీటి పర్యంతమవుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం దేవరపల్లి పంచాయితీ పరిధిలో గూనలలంక గ్రామానికి చెందిన నిండు గర్భిణీ గెమ్మెలి దేవికి పురిటి నొప్పులు రావడంతో ఆసుపత్రికి తరలించేం దుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు సాహసమే చేశారు.గ్రామానికి అంబులెన్స్ చేరుకోవడానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో కిలోమీటర్ల మేర వాగులు వంకలు దాటుతూ డోలిమోత సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా తమ బ్రతుకులు మారడం లేదని మారుమూల గిరిజన గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి మారుమూల గిరిజన గ్రామాలలో రహదారుల సౌకర్యం ఏర్పాటు చేసి డోలి మోతల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. రహదారుల సౌకర్యం మారుమూల గ్రామాలలో లేకపోవడంతో అనేకమంది గిరిజనులు సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేక మృత్యువాత పడుతున్నా రని వాపోయారు.ఈ విషయమై గునాలలంక పరిధి ఆసుపత్రి వైద్యులకు వివరణ కోరగా గ్రామానికి సమీపం దాకా అంబులెన్స్ పంపించడం జరిగిందని గ్రామానికి అంబులెన్స్ చేరుకునే వీలు లేక కిలో మీటర్ వరకు డోలిమోత సహాయంతో తీసుకువచ్చి చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు. గర్భిణీ పరిస్థితి నిలకడగా ఉందని మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు.

## సమ్మె విరమించండి.. ఫ్యాక్టరీ మనుగడకు సహకరించండి..

చోడవరం, జనవరి 17, ప్రభాతవార్త

తమకు జీతం బకాయిలు చెల్లిం చాలని కోరుతూ గత కొద్ది రోజుల నుంచి గోవాడ షుగర్స్ కార్మికులు ఆందోళన బాట పట్టారు. దీంతో ఫ్యాక్టరీలో గానుగాట ప్రారంభం కాలేదు. ఇప్పటికే కార్మికులు పలు మార్లు యాజ మాన్యంతో చర్చలు జరపడం ఇచ్చిన మాట నిల బెట్టుకుపోవడంతో ఎట్టకేలకు ఆందోళన దిగారు. ఈ నేపథ్యంలో పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు శుక్రవారం కార్మికులతోనూ కార్మిక సంఘాల నాయకులు సమన్వయ సమావేశం గోవాడ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన చర్చల్లో కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల వివరాలు, ఫ్యాక్టరీకి రావలసిన బకాయిలు వంటి వాటి కోసం చర్చించి ఫ్యాక్టరీకి చెల్లించాల్సిన వారితో ఫోన్లో మాట్లాడి కొంతమేర అయినా సర్దుబాటు చేయాలని కోరారు. త్వరలో జీతంబకాయలు చెల్లించి ఏర్పాట్లు చేస్తామని సమ్మె విరమించాలని ఎమ్మెల్యే కార్మిక వర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో కార్మికుల కూడా ఎండి పై తీవ్ర అగ్రహ వేసాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకుడు కే భాస్కర్ రావు మాట్లాడుతూ 6 కోట్ల రూపా యలు చెల్లించాల్సిందని ఎన్నిసార్లు కోరిన పట్టించుకోవడంలేదని కనీసం కోటి రూపాయలు చెల్లిస్తామని చెప్పారని అది కూడా చెల్లించకపోవడంతో పండగపూట కార్మికులు పస్తులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వీలైనంత త్వరగా తమ బకాయిలు చెల్లించాలని కోరారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## భారతదేశపు విలువైన వారసత్వ వస్త్ర సంపద ఒకేచోట

విశాఖపట్నం, జనవరి17, ప్రభాతవార్త

పండుగలు, వివాహాది వేడుకలలో భారతీయ వస్త్రదారణ గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. మీరు అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేషనల్ సిల్క్ ఎక్స్పో - ఎగ్జిబిషన్ కమ్ సేల్ - 2025 జనవరి 16 నుండి 20వ తేదీ వరకు హోటల్ గ్రీన్ పార్క్, వాల్తేరు మెయిన్ రోడ్, విశాఖపట్నంలో నిర్వహిస్తు న్నారు. పండుగలు మరియు వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవడానికి ప్రదర్శనను మరియు అమ్మకాలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతి సంప్రదాయాలు కలబోసిన వివిధ రాష్ట్రాలకు చెందిన మగ్గాల ఉత్పత్తులు అన్నింటిని ఒకే కప్పు క్రిందకు ఈ ఎక్స్ పో చేర్చినది. ఈ ఎక్స్పో సందర్శిచటం అంటే భారతదేశంలోని నేత సంప్రదా యాల చుట్టూ తిరిగి వచ్చిన అనుభూతిని పొందటమే. భారతదేశం అంతటా ఉన్న నేత కార్మికులు తమ ఉత్పత్తులను 50% వరకు తగ్గింపుతో వేల రకాల సిల్క్ మరియు కాటన్ డిజైన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజ్లు, కుర్తీలు మొదలైన వాటిని అన్నింటిని ఒకేచోట విక్రయిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి నేరుగా తయారీదారులు నుండి సేకరించినవి. అవి మహారాష్ట్ర నుండి సొగసైన పైథాని సిల్క్ చీరలు, కర్ణాటక వారి బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్, కాషిదా సిల్క్ చీరలు, మధ్యప్రదేశ్కు చెందిన ప్రసిద్ధ చందేరి మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ వారి బలూచారి, జమ్దానీ, టాంగైల్, ఢకాయ్ మాస్లిన్ సిల్క్ చీరలు లినెన్ శారీ కాంతా వర్క్ స్టిచ్ వస్త్రాలు మొదలైన అన్నింటిని ఒకే చోట చూడవచ్చు. ఇంకనూ ఈ ఎక్స్పోలో చీరలు, దుప్పట్లు మరియు సల్వార్ మెటీరియల్లు వివిధ డిజైన్లు ఉన్నాయి, వీటిలో బీహార్కు చెందిన టస్సార్, మట్కా, భాగల్పూర్ సిల్క్ చీరలు, గుజరాత్ సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ పటోలా చీరలు, తమిళనాడు నుండి కంజీవరంతో పాటు ఎంబ్రాయిడరీ సిల్క్ చీరలు మరియు కాశ్మీర్ జమ్ము తాబీ సిల్క్ చీరలు ఉన్నాయి. ఈ నేషనల్ సిల్క్ ఎక్స్పో 20 జనవరి 2025 వరకు మాత్రమే హోటల్ గ్రీన్ పార్క్ విశాఖపట్నం నందు ఉదయం 11 నుండి రాత్రి 9 గంటలు వరకు ఉంటుంది. ప్రవేశం ఉచితం, అన్ని డెబిట్, క్రెడిట్ కార్డ్లు స్వీకరించబడతాయి.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (Union Bank of India)
ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్-10561
సిరిపురం జంక్షన్, విశాఖపట్నం, ఫోన్: 9491646748, 9848137602

**బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం**

| నెం | రిజిస్ట్రేషన్ నెంబరు | కంపెనీ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1. | AP31EF0648 | MARUTHI CIAZ ZXI+ BSIV | 2017 | 4,50,000/- | 45,000/- |

ఋణగ్రహీత: శ్రీ యల్లా సుబ్బారావు & శ్రీమతి యల్లా చంద్రకళ, బకాయి: రూ. 5,86,439 + ఇతర ఛార్జీలు

1) వాహనం తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9491646748, 9848137602.
2) ధరావత్తు సొమ్మును NEFT ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.యు. క్యాంపస్ బ్రాంచ్ అకౌంట్ నెం.105611980050000, IFSC Code: UBIN0810568 కు చెల్లించవలెను.
3) వేలం జరుగు ప్రదేశం: ఎ.యు.క్యాంపస్ బ్రాంచ్, వేలం తేది: 12-02-2025, మధ్యాహ్నం 12.00 గం||లకు. (4) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
5) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అను పద్ధతిలో విక్రయించబడును.
6) వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు.
తేది: 17-01-2025 సం/- అధీకృత అధికారి



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్ట్లిన్స్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ కింతాడ గోవింద రావు, తండ్రి : కింతాడ తవుడు, ఫ్లాట్ నెం.116, నార్త్ బ్లాక్, వుడా అపార్ట్మెంట్స్, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046. శ్రీమతి సవలపురపు సువర్ణ, భర్త: కింతాడ గోవిందరావు, ఫ్లాట్ నెం.116, నార్త్ బ్లాక్, వుడా అపార్ట్మెంట్స్, రాజీవ్ నగర్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: హోమ్ లోన్ ఖాతా నెం. - 39831327740, బ్రాంచి : బిర్లా జంక్షన్ బ్రాంచ్ (20720), విశాఖపట్నం.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.26-12-2024 నాటికి రూ.12,36,036/- (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై ఆరు వేల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 26-12-2024. ఎన్పిఏ తేది: 24-12-2024
V) ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా మరియు గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం వద్ద 72.42 చ॥గ॥లు లేదా 60.55 చ॥మీ॥ల మొత్తంలో 14.75 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు కామన్ ఏరియా స్థల విస్తీర్ణంతో గల భవనం 5వ అంతస్తు నందు 651.85 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఎలక్ట్రికల్ కరెంట్ మీటర్ నెం.1635, మున్సిపల్ పాత అసెస్మెంట్ నెం.5201001088213310, కొత్త అసెస్మెంట్ నెం.1086349544, డి.నెం. 31-32-21/171తో గల ఫ్లాట్ నెం.LIG-I-515. హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.ఎల్ఐజి-518, దక్షిణం : కామన్ ఓపెన్ టాట్ -లాట్ స్పేస్, పడమర : సిసి రోడ్డు, ఉత్తరం : ఉమ్మడి మెట్లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/ హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/ హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 26-12-2024 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్ట్లిన్స్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ గీతా కుమార్ టెక్కం, డి.నెం.11-17-5, సింహగిరి కాలనీ, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: శ్రీ గీతా కుమార్ టెక్కం, ఫ్లాట్ నెం.401, 3వ అంతస్తు, డి.నెం.19-27-47/1, లక్ష్మీ రెసిడెన్సీ, చిన గంట్యాడ, పెద గంట్యాడ, విశాఖపట్నం - 530044.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: హోమ్ లోన్ ఖాతా నెం. - 40730963393, హోమ్ లోన్ ఇన్స్టా టాప్ అప్ ఖాతా నెం.42327011590, బ్రాంచి : గాజువాక బ్రాంచ్ (02716), విశాఖపట్నం.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.27-12-2024 నాటికి రూ.32,90,265/- (అక్షరాల ముప్పై రెండు లక్షల తొంబై వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 27-12-2024. ఎన్పిఏ తేది: 26-12-2024
V) ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చిన గంట్యాడ గ్రామం సర్వే నెం.147/పార్ట్ & 147/12ఎ పార్ట్ లోని 274 చ॥గ॥లు మరియు చిన గంట్యాడ గ్రామ సర్వే నెం.147/పార్ట్ లోని ప్లాట్ నెం.OB, 164 బి లోని 175 చ॥అ॥ల విస్తీర్ణంతో దక్షిణం, పడమర మరియు ఉత్తరం వైపున ప్రహరీ గోడతో గల 449 చ॥గ॥లు లేదా 375.22 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం. ఎమ్ఐజి-122, దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : సర్వే నెం.147/6 లోని స్థలం, ఉత్తరం : కరణం చిన అప్పల నాయుడు గారి స్థలం. కొలతలు: తూర్పు వైపు : 79.5 అ॥లు లేదా 24.23 మీ॥లు, దక్షిణం వైపు : 51.15 అ॥లు లేదా 15.59 మీ॥లు, పడమర వైపు : 79.5 అ॥లు లేదా 24.23 మీ॥లు, ఉత్తరం వైపు : 50.5 అ॥లు లేదా 15.39 మీ॥లు.,
దీనిలో 32.07 చ॥గ॥లు లేదా 26.81 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల లక్ష్మీ రెసిడెన్సీ మూడవ అంతస్తు నందు 1000 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియాతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్తో గల సెమి ఫినిష్డ్ లెవెల్ వరకు గల నివాస ఫ్లాట్ నెం.401. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ కారిడార్, లిఫ్ట్ & మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 27-12-2024 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 531019. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

**స్వాధీనత ప్రకటన**
రూల్-8(1)/స్వాధీనత ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజియన్-3, విశాఖపట్నం సబ్ అర్బన్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: శ్రీమతి బర్ల దైవగీత, భర్త : బర్ల దీన కుమార్, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్జి హోమ్స్ అపార్ట్మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026 మరియు శ్రీ బర్ల దీన కుమార్, తండ్రి : బర్ల సాంబ శివరావు, డి.నెం.27-1-82/1, ఫ్లాట్ నెం.310, ఎల్జి హోమ్స్ అపార్ట్మెంట్, విద్యా నగర్, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. యూనిట్: మెస్సర్స్ నయని బొటిక్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : బర్ల దైవగీత, భర్త : బర్ల దీన కుమార్, డి.నెం. 9-7-255, గాంధీ నగర్, కన్య థియేటర్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం జిల్లా - 530026. (MSME-CC-USUAL CC-SBF-MUDRA A/C NO:41720842535, MSME-TL-SBF-MUDRA NO:41720791600, HL CLSS A/C NO:39407832407, HL LOAN TOPUP A/C:41376108423) వారు తేది.01.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.31,81,941/-(అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది:02-10-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.03-10-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు తేది.07.11.2024న వార్త మరియు ది హన్స్ ఇండియా దినపత్రికలలో ప్రచురించబడినది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.13-01-2025న లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.01.10.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.31,81,941/-(అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది:02-10-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియుఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**
షెడ్యూలు-ఎ : అనకాపల్లి రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, లంకెలపాలెం సబ్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, గ్రేటర్ విశాఖ పరిధిలో, లంకెలపాలెం గ్రామం, సర్వే నెం.116 పార్ట్ లోని 4743.2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైభవ గ్రాండ్" క్రింది అంతస్తు నందు 910 చ॥అ॥ల విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్తో గల అసంపూర్ణ ఫ్లాట్ నెం.జి-17 యావత్తు ఆస్తి తేది.12.06.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1353/2020 ప్రకారం శ్రీమతి బర్ల దైవగీత మరియు బర్ల దీన కుమార్ గార్ల పేరున కలదు. మొత్తం విస్తీర్ణం ఎ.0.98 సెంట్లు లేదా 4743.2 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు: ఆర్.కె. మరియు రౌతు సన్యాసిరావు గార్లకు చెందిన భూమి, దక్షిణం : రోడ్డు, పడమర : ఆర్.కె.కు చెందిన భూమి, ఉత్తరం : సర్వసిద్ధి రామజోగారావు గారికి చెందిన భూమి.
షెడ్యూలు-బి : అపార్ట్మెంట్ పేరు : వైభవ గ్రాండ్, ఫ్లోర్ నెం.: క్రింది అంతస్తు, ఫ్లాట్ నెం. : జి-17, ఫ్లాట్ ఏరియా : 910 చ॥అ॥లు (కామన్ ఏరియా & బాల్కానీలతో సహా), స్థలం యొక్క అవిభాజ్యపు వాటా : 40 చ॥గ॥లు., ఫ్లాట్ నెం.జి-17నకు హద్దులు: తూర్పు : సెట్బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం : సెట్బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర : వరండా, సెట్బ్యాక్ ఓపెన్ స్పేస్, ఉత్తరం : సెట్బ్యాక్ ఓపెన్ స్పేస్.

తేది : 13-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## డాక్టర్ నారాయణరావు సేవలు పార్టీకి అవసరం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా



అనకాపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

డాక్టర్ కేకేవీఏ నారాయణరావు సేవలు ప్రజలకే కాకుండా పార్టీకి ఎంతో అవసరమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో డాక్టర్ నారాయణరావుకు పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చాలాకాలంగా అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులుగా నారాయణరావు పార్టీకి మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఒకవైపు ప్రముఖ వైద్యునిగా, మరోవైపు పార్టీ అధ్యక్షులుగా నారాయణరావు లాంటి విద్యాధికులు పార్టీ లో ఉండడం గర్వకారణమని అన్నారు. జిల్లాలో కీలకమైన అనకాపల్లిలో పార్టీని బలోపేతం చేయడంలో నారాయణ రావు కృషి ఎంతో ఉందని అన్నారు. డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కోటిమంది శాశ్వత సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో మంచి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వివాదరహితుడైన పల్లా కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం చంద్రబాబు తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: చీఫ్ సూపరింటెండెంట్ నాగన్నదొర

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

స్థానిక రెసిడెన్షియల్ స్కూల్ కేంద్రంగా ఆరవ తరగతిలో ప్రవేశాలకొరకు నిర్వహించనున్న నవోదయ ప్రవేశపరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ నాగన్నదొర శుక్రవారం తెలియజేశారు. శనివారం ఉదయం గం 11-30 నుండి గం1-30 వరకు జరుగు తుందని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, ఇన్వి జిలేటర్లు ఉదయం పదిగంటలకే హాజరుకావా లని అన్నారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లుకు అనుమతిలేదన్నారు. త్రాగునీరు,విద్యుత్ వైద్యం వంటి సదు పాయాలతోపాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.పరీక్ష జరిగే సమయంలో ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు వ్రాయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారనిఆయన పేర్కొన్నారు. శుక్రవారం పరీక్షాకేంద్రంలో ఏర్పాట్లుపై జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు చీఫ్ సూపరింటెండెంట్ నాగన్నదొరతో స్థానిక మండల విద్యాశాఖాధికారులు కె.నరేష్, వేమగిరి నూకరాజులు చర్చించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి..



చోడవరం, జనవరి 17, ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలోని కార్మికులకు నెలలు తరబడి బకాయి పెట్టిన జీతాలు వెంటనే విడుదల చేయాలని కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. శుక్రవారం ఫ్యాక్టరీ ఆవరణలో కార్మికులతో ఎమ్మెల్యే రాజు జరిపిన చర్చల్లో సిఐటియు నాయకులు కూడా పాల్గొని ఎమ్మెల్యేకు సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని కోరారు.ఈ మేరకు సిఐటియు నాయకులు గూనూరు వరలక్ష్మి ప్రేమచంద్రశేఖర్, ఎస్.వి నాయుడులు మెమోరాండం అందజేశారు. గత వారం రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం, ఫ్యాక్టరీ యాజమాన్యం కనీసం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు వెంటనే సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కార్మిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయంపూడిలో అగ్ని ప్రమాదయి కట్టు బట్టలతో మిగిలిన కుటుంబం..!

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని మంటలు వ్యాపించడంతో మండలంలోని న్యాయం పూడి దళితపేటలో ఒక పూరిల్లు చర్చ్ దగ్ధమయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగి గ్రామానికి చెందిన గోరింట నూకాలమ్మ ఇంటిపై పడటంతో ఆ పక్కనే ఉన్న చర్చితో సహా ఈ అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు బాబులు కలిసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికి మంటలు అదుపులోకి రాకపోవడంతో నక్కపల్లి ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు ఐదు లక్షలు వరకు నష్టం వాటిలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తికి సమాచారం అందజేశారు. కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ రెడ్డి వరహాలు కోరారు.

## జోరుగా కోడిపందాలు, గుల్ల ఆట..

ఎలమంచిలి జనవరి 17, ప్రభాతవార్త



మునిసిపాలిటీ పరిధిలోని చిన్న గొల్లల పాలెం గ్రామంలో శుక్రవారం జోరుగా కోడిపందాలు గుల్ల ఆట నిర్వహించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడా కూడా కోడిపందాలు గుల్ల ఆటలు నిర్వహించరాదని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్న, ఇక్కడ మాత్రం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు నిర్వహించారు. పోలీస్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్న కొందరు వీటిని ఉల్లంఘించి మరీ ఆటలు నిర్వహిస్తున్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

ఎలమంచిలి, జనవరి 17, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే సుందర విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, గ్రామాల్లో కనీస వసతులను కూడా ఏర్పాటు చేయలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను సిసి రోడ్లను ప్రతి ఇంటికి మంచి నీరు అందించే బాధ్యత తీసుకుందని అన్నారు. ఇందులో భాగంగా సిమెంట్ రోడ్డును ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాలలో కంపెనీలో యువతకు మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారానికి 11,440 కోట్లు ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు ..

గాజువాక, జనవరి 17, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవడానికి 11,440 కోట్లు భారీ రివైవల్ ప్యాకేజీకి ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపిందని శుక్రవారం కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గాజువాక కూటమి నాయకులు బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ జనసేన ఇంచార్జ్ కోన తాతారావు ఆధ్వర్యంలో పాతగాజువాక కూడలిలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కి సిఎం చంద్రబాబు నాయుడికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎంపి శ్రీభరత్ కి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు,దల్లి గోవింద్ బాటా శ్రీను గూటూరు శంకరరావు రంగనాయకులు జగదీష్ కృష్ణారెడ్డి అనేక తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మద్దిగ్రామం వద్ద వ్యక్తి మృతి

పద్మనాభం, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో ముత్యాలమ్మ గుడి సమీపంలో ఊరులోకి వెళ్లే రోడ్డుపై శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు పద్మనాభం సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై ఆయన అందించిన వివరాలు ప్రకారం మద్దిగ్రామానికి చెందిన జుత్తిక అప్పన్న (35), మద్ది జంక్షను నుండి తన ఇంటికి నడిచి వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అప్పన్న తల నుజ్జునుజ్జయింది. దీంతో అప్పన్న అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.చెప్పారు.

## మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్: జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ

పాడేరు,జనవరి17, ప్రభాతవార్త:



: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ దివస్ కార్యక్రమాన్ని న్విహిం చాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ నిర్వహణపై అధికా రులకు పలు సూచనలు అయన చేసారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చి దిద్దాలనే లక్ష్యంతో 12 నెలలకు 12 ధీమ్లుతో ఈ ప్రోగ్రాం నిర్వహిస్తార న్నారు. మండల ప్రత్యేకాధికారులు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్య క్రమంలో పాల్గొనాలని స్పష్టం చేసారు. ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు ప్రొగ్రాంను నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. కె.పద్మాపతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త

యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు సూచించారు. శుక్రవారం ఊర్లకులపాడు గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్.ఐ యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా నేరమని అన్నారు. గంజాయి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబరుకు కానీ నేరుగా తన మొబైల్ నెంబర్‌కు తెలుపవచ్చునని అన్నారు. సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో బాటు ప్రోత్సాహాన్ని ఇస్తామన్నారు. సారా, బెల్ట్ షాపులు ద్వారా మద్యం విక్రయాలపై తెలుప వచ్చునని వెల్లడించారు. అక్రమ విద్యుత్‌తో వన్యప్రాణులను వేటాడటం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు,, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## పాడేరు మోదకొండమ్మ వారినీ దర్శించుకున్న తమిళనాడు స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గోపాల్ దంపతులు

పాడేరు,జనవరి17,ప్రభాతవార్త



శుక్రవారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని తమిళనాడు స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గోపాల్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గోపాల్ దంపతులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు. అలాగే స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గోపాల్ దంపతులతో పాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తమ్మర్భ బాబురావు నాయుడు, దంపతులు అమ్మవారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు స్పెషల్ చీఫ్ సెక్రెటరీ గోపాల్ దంపతులు, రిటైర్డు ఐఎఎస్ బాబూరావునాయుడు దంపతులకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోతిబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ ట్రెజరీ అధికారి రొబ్బా నాగ భూషణంరాజు, రిటైర్డు టీచర్ పలాస కృష్ణారావు, శ్రీ శ్రీ ఉమా నీలకంతేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, డా తమ్మర్భ విశ్వేశ్వరనాయుడు ఉపాధ్యాయులు కిల్లు రామ్మూర్తి నాయుడు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రముఖ కంపెనీలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు..

పాడేరు, జనవరి 17, ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పిం చడానికి చర్యలు తీసుకున్నామని జిల్లా నైపు ణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి డా.పి.రోహిణి తెలిపారు. అందులో భాగంగా పదవ తరగతి, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ పూర్తి చేసి 21 నుండి 24 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ యువతకు స్టైఫెండ్ కింద నెలకు అయిదారు వేల రూపాయలు చెల్లిస్తూ ఏడాది పాటు ఇంటర్న్ షిప్ కల్పిస్తామని వివరించారు. ఆ సమయంలో భీమా సౌకర్యం, పీఎం జీవన్ జ్యోతి, బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన లాంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కింద లబ్ది పొందదలచిన అభ్యర్థులు వెబ్‌సైట్‌లో నమోదుచేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రూ.800 కోట్ల ఖర్చుతో ప్రముఖ టాప్-500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీమ్ ఉద్దేశించబడిందని తెలిపారు. అయితే అభ్యర్థులు ఆన్‌లైన్, దూరవిద్య కోర్సులను అభ్యసించవచ్చు కానీ, రెగ్యులర్ కోర్సులలో నమోదు అయిన వారు అనర్హులని, అదేవిధంగా ప్రస్తుతం ఫుల్ టైం ఉద్యోగం చేస్తున్న వారు కూడా అనర్హులని వివరించారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల మించి ఉండరాదనీ, ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండ రాదనీ తెలిపారు. పూర్తి వివరాలకు 9988853335, 8712655686, 8790117279 నంబర్లలో సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

## పివిటిజిలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేయాలి




రంపచోడవరం, జనవరి 17, ప్రభాతవార్త

ఏజెన్సీలోని పివిటిజిలకు మంజూరై గృహాలు సకాలంలో పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటీజీలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహా చలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో పివిటీజీ లకు మంజురైన పీఎం జన్మన్ పథకం ద్వారా ఒక్కొక్క మండలంలో అదేవిధంగా సచివాలయ పరిధిలో ఎన్ని గృహాలు మంజూరు అయినవి ఇప్పటివరకు ఎన్ని గృహాలకు పనులు ప్రారంభించింది మండలాల వారీగా, సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. టీవీటీజీలకు మంజూరైన గృహాలకు పొజిషన్ సర్టిఫికెట్ కావాల్సి ఉన్న యెడల పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మంజూరైన గృహాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు ఈనెల 30 నాటికి సర్వే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని సచివాలయాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. వై.రామవరం మండలం. మారేడుమిల్లి మండలాల్లో పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి అదేవిధంగా ఏడు మండలాలకు సంబంధించిన ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు ఫిబ్రవరి 15 నాటికి అన్ని మండలాల్లో పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. టీవీటీజి గ్రామాలకు సంబంధించిన జన్మన్ పథకం ద్వారా ఏమైనా పెండింగ్లో ఉన్న కరెంటు పనులు అదేవిధంగా త్రాగునీటి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాల్లోని మారుమూల గ్రామాలలో సెల్‌ఫోన్ టవర్లు మంజూరైనవి ఎక్కడెక్కడ పనులు జరుగుచున్నవి ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నవి తదితర విషయాలు ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం గృహాలు సగాలను మంజూరు చేసే విధంగా సంబంధిత అధికారులు సిబ్బంది సంబంధిత అధికారుల అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం ద్వారా పివిటిజి లకు మంజూరైన గృహాలకు రెవెన్యూ శాఖ పరంగా నిబంధనల ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్లు పరిశీలించి మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఈ పథకం పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆమె అన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన కల్పించండి : జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

పాడేరు, జనవరి17, ప్రభాతవార్త



రహదారి భద్రతపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో భద్రతా మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. రహదారి భద్రతా కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగుతాయన్నారు. వాహన దారులు తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ హవర్లో ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. ప్రమాదాలు జరిగినపుడు సకాలంలో స్పందించాలని సూచించారు. ద్విచక్రవాహన దారులు హెల్మెట్‌లు ధరించాలని అన్నారు. డి.ఆర్.ఓ. కె.పద్మలత, జిల్లా రవాణా అధికారి లీలా ప్రసాద్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్ బాషా, రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి తీర్థ మహోత్సవం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఆలయకమిటీ

పాడేరు,జనవరి17, ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వే శ్వర రాజు ఆధ్వర్యంలో ఈ నెల 19న జరగ నున్న పాడేరు శ్రీ మోదకొండ అమ్మ వారి తీర్థ మహోత్సవం క్యాలెం డర్ ఆవిష్కరన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అలాగే ఈనెల 19వ తేదీన జరగనున్న ముత్యాల ముగ్గులు పోటీలలో అధిక మంది మహిళలు హాజరై ముగ్గుల పోటీల్లో పాల్గొని అలాగే సాయంత్రం ఐదు గంటలకి జరగనున్న ఊరేగింపులో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, సభ్యులు రామకృష్ణ, వెంకటరమణ, రాధాకృష్ణన్ నాయుడు, దన్నేటి పలాసిరావు, వెంకటరమణ, చంద్రమోహన్ లకే రత్నం బాయ్ ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ, గుమస్తాలు సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టమాటకు గిట్టుబాటు ధర కరువు

డుంబ్రిగుడ రూరల్, జనవరి 17, ప్రభాతవార్త

గిరిజన రైతులు పండించిన టమాటాకు గిట్టుబాటు ధర లేక గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం అరకు వారపు సంతలో రైతులు పండిం చిన టమాటా విక్రయానికి తీసుకొస్తే కనీస ధర కూడా లేకపోవడంతో ఉద యం నుంచి సాయంత్రం వరకు వ్యాపా రుల కోసం ఎదురుచూపులు చూశారు. 30 కిలోల టమాట బుట్ట రూ.300 నుంచి రూ.400 విక్రయించారు. కొనేవారు లేకపోవడంతో గత్యంతరం లేక తక్కువ ధరకు విక్రయాలు చేశారు. దీంతో తీవ్ర నష్టపోయామని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కిరాణా షాపులపై... కొలతల అధికారిని అనురాధ తనిఖీలు

గొలుగొండ, జనవరి 17, ప్రభాతవార్త



కిరాణా షాపుల్లో నిలవలపై తూనికలు కొలతలు డివిజన్ అధికారి అనురాధ శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇటీవలే వెలుగులోకి వచ్చిన కొలతలు వ్యత్యాసంపై అందిన ఫిర్యాదుతో మండలంలో జోగంపేట కూడలిలో ఉన్న పలు షాపులపై ఆమె దాడులు జరిపి తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న నిల్వలు వాటి వివరాలు, వినియోగదారులకు అందిస్తున్న కొలతలు పై పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో ఏడు దుకాణాలపై దాడులు జరిపి కేసులు నమోదు చేశామని అన్నారు. వ్యత్యాసాలు గుర్తించి కొన్ని షాపుల్లో కొలతల యంత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కిరాణా షాపుల యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కొలతలు నిర్దేశించిన విధంగా ఉండాలని అన్నారు. పేరు పొందిన కంపెనీలు మార్కెట్లో జరుగుతున్న ప్యాకేజీ అమ్మకాలు విషయంలో కూడా వినియోగదారులు సరిచూసుకొని కొనుగోలు చేసుకోవాలన్నారు. దుకాణాల్లో కొనే నిత్యవసర వస్తువులు నాణ్యతతో పాటు, కొలతల విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నమ్మకంతోనే మోసాలు జరుగుతున్నాయని గుర్తించామన్నారు. ఈమె వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సాంప్రదాయాలు కాపాడుకునే బాధ్యత మన అందరిదీ



హుకుంపేట, జనవరి17, ప్రభాతవార్త

గిరిజన సంస్కృతిని కాపాడుకునే బాధ్యత మనందరిలో ఉందని మాజీ మంత్రి, జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో బాకురు గ్రామంలో సర్పంచ్ బాకురు వెంకటరమణరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం మన సంస్కృతి నిదర్శనం అన్నారు. ప్రస్తుత నవీనయుగంలో మన సాంప్రదాయాలు కొంతవరకు మరుగున పడుతున్నాయని వాటిని కాపాడుకునే బాధ్యత మన అందరిలో ఉందని మన సాంప్రదాయలు మనం మర్చిపోతే మన గిరిజన సంస్కృతి అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న ఊరు కన్నతల్లి నా ఎవరు ఎంత దూరంలో ఉన్నా సంక్రాత్రి పండగ సమయంలో అందరూ ఒక దగ్గర చేరి కన్నతల్లి దగ్గర చేరినట్టు మన సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా సంబరాలు చేసుకోవాలని కోరారు. మన గిరిజన సాంప్రదాయాలు కొన్ని పండగలకు భిన్నంగా ఉంటుందని వాటిని ఎల్లప్పుడూ కాపాడుకునే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, మండల అధ్యక్షులు కొర్ర తులసి రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు, ధారల సర్పంచ్ పాండురంగ స్వామి, శోభ పూట సర్పంచ్ శశిభూషణం నాయుడు, మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుపై చంద్రబాబు కృషి ఫలించింది



అనకాపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి చంద్ర బాబు కృషి ఫలించింది అని శాసన మండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని నాడు చంద్రబాబు నాయుడు లోకేష్ చెప్పిన ప్రకారం ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు పర్యాయాలు ప్రధాని మోడీ, అమిత్ షా కేంద్ర ఉక్కు శాఖ మాత్యులు కుమారస్వామి అర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్‌ని కలిసి విశాఖ ఉక్కు కర్మాగారంకు నిధులు మంజూరు చేసి ఉద్యోగులను కార్మికులను ఆదుకోవాలని చేసిన కృషి ఫలించిందని వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నష్టాలు నుండి గట్టెక్కించేందుకు 11,440కోట్లు నిధులు మంజూరు చేయించారని, ప్లాంట్ నిలదొక్కుకోవడానికి 18 వేల కోట్లు అవసరమని కేంద్రాన్ని కోరడం జరిగిందని అన్నారు. ప్రతిపక్ష వైసిపి పార్టీ ఐదు సంవత్సరాలు కాలంలో ఉద్యోగులను కార్మికులను మోసం చేస్తూ కేంద్రంపై ఏనాడు ప్రైవేటీకరణ ఆపాలని ఒత్తిడి తేలేదని సొంత కేసులు సిబిఐ ఈడి కేసుల కోసమే ఢిల్లీ పర్యటన చేశారని ప్రజా సంక్షేమం కోసం ఏనాడూ కూడా పాటుపడలేదని అన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకుంటాను..


చింతపల్లి, జనవరి 17, ప్రభాతవార్త



ఓటు వేసి అసెంబ్లీకి పంపించిన నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ఆ రుణాన్ని సాధ్యమైనంత వరకు తీర్చుకుంటానని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామానికి ఆయన విచ్చేశారు. ఎమ్మెల్యే అభిమాని చుండ్రు సూరి బాబు చుండ్రు చిన్నబ్బాయి ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రాజు గెలుపొందితే 101 కొబ్బరికాయలు కొడతామని మొక్కు కున్నారు. ఆ ముక్కును తీర్చుకునే క్రమంలో పండగ నిమిత్తం ఆహ్వానం మేరకు ఆయన సోమవారం గ్రామానికి విచ్చేశారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ఏర్పడిందని, సూపర్ సిక్స్ జాడే లేదన్నారు. అబద్ధపు, సాధ్యం కానీ హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటివరకు మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆ రుణాన్ని తీర్చు ఉంటానని ఆయన అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. స్థానిక సర్పంచ్ పాంగి సన్యాసిరావు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, మాజీ ఎంపీపీ భూసరి కృష్ణారావు, తమ్మింగుల సర్పంచ్ షమితు లక్ష్మయ్య, కుడుము సారి సర్పంచ్ ఆగూరు కోటి బాబు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వనగల బెల్లి బాబు, సుండ్రు చిన్నబ్బాయి, కిలో ఆనంద్, పీసా కమిటీ సభ్యులు వీర వెంకట సత్యనారాయణ, సీన్దేరి మహేష్, కింతులంగి కృష్ణ, భీమరాజు, సుండ్రు సూరిబాబు, శోభ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి -డీటీసీ ఆదినారాయణ

మాధవధార, జనవరి 17, ప్రభాతవార్త




జాతీయ రహరి భద్రత మాసోత్సవాలలో భాగంగా రెండవ రోజు అనగా శుక్రవారం మద్దిల పాలెం జంక్షన్ వద్ద, రహదారి భద్రత సామా జిక కార్యకర్తలతో పాటు, భుషన్ మాస్టర్, ట్రాఫిక్ పోలీసులు ఉప రవాణా కమిషనర్, డి.టి.సి జి.ఆదినారాయణ, రవాణా తనికి అధికారులు ఐ.వేణుగోపాల, బుచి రాజు, బాలాజీ, తదితరలతో కలిసి ప్లే కార్ట్స్,బ్యానర్లతో రహదారి భద్రత నియమాలు పాటించమని తెలియజేసారు. ఇందులో బాగంగా డి.టి.సి జి ఆదినారాయణ మాట్లాడుతూ ద్విచేక్రాల వాహనాళ్ళు నడిపెటపృుడు హెల్మెట్ లు తప్పనిసరిగా ధరించాలని, సేల్ఫోనే డ్రైవింగ్ చెయ్యరాదని, అధిక వేగంతో వాహనాలను నడుపరాదని, వ్యతిరేక దిశలో వాహనాలు నడుపరాదని, పాదచారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని, సిగ్నల్లును పాటించాలి అని తెలిపారు.

# నడవని ఆర్టీసీ సర్వీసులు

మక్కువ, జనవరి 17 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం నుంచి మక్కువ మండల కేంద్రానికి గత కొన్ని రోజులుగా ఆర్టీసీ సర్వీసులు నలిపివేశారు. చినబోగిలి నుంచి మక్కువ రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారు కావడంతో ఆర్టీసీ సర్వీసులు నిలిచిపోయాయి. గత పది రోజులుగా ఆర్టీసీ బస్సు నిలిపివేయగా గత మూడు రోజుల క్రితం హయ్యార్ సర్వీసులు కూడా నిలిపివేశారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి ప్రయాణించే ప్రయాణీకులు ప్రైవేటు వానాలను ఆశ్రయించడం వల్ల ప్రైవేటు వాహనదారులు అధిక మొత్తానిన్ని ప్రయాణీకుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలు పడ్డ రోడ్డును గుంతలు పూడ్చాలని పలువురు కోరుకంఉటున్నారు.

### ఈ రూటు బస్సులు పూర్తిగా దెబ్బతిన్నాయి

పార్వతీపురం డిపో మేనేజర్ కనకదుర్గను వివరణ కోరగా రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో అటువైపు తిప్పే బస్సులన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయని హయ్యర్ బస్సులు కూడా దెబ్బ తినడంతో సర్వీసులు నిలిపివేశారని ఆమె అన్నారు. ఆ రహదారి గుండా ఉన్న గ్రామాల ప్రజాప్రతినిదులకు గుమ్ములు పోడ్చమని చెప్పమని అయినా పోడ్చక పోవడంతో సర్వీసులు నిలుపుదల చేశామని అన్నారు. రాబోవు శంబర పోలమాంబ అమ్మవారి జాతరకు ఏ విధంగా సర్వీసులు తిప్పాలో అర్థం కావడం లేదని అన్నారు. ఇప్పటికే ఆర్అండ్‌బి అధికారులకు గుమ్ములు పూడ్చమని లెటర్ పెట్టామని ఆమె అన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : కలెక్టర్

శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం ఎస్.కోట మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న రేగ పుణ్యగిరి గ్రామాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామానికి పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని, మూడు నెలల్లో పక్క రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గంలో గిరిజన ప్రాంతాల్లో ఏ సమస్య వచ్చిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు పోడు పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఇలా పలు సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ సంబందిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేప పిల్లలను విడుదల చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, జనవరి 17 ప్రభాతవార్త



ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు గిరిజన ఉప ప్రణాళిక పథకంలో వందశాతం సబ్సిడీతో కురుపాం నియోజకవర్గంలో మంజూరైన చేప పిల్లలను చెరువులలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విడుదల చేశారు. శుక్రవారం ఇంప్లిమెంటేషన్ ఆఫ్ షిఫ్ పార్మింగ్ పొగ్రాంలో భాగంగా దుమ్మింగి సమీపంలో గల కిరండాల్ బ్యాంకులో విడిచిపెట్టారు. 25 వేలు చేప పిల్లలు విడుదల చేశారు. ప్రభుత్వ అంతిమ లక్ష్యమైన మహిళా సాధికారిత, ఆర్థిక భద్రత ఆరోగ్య భద్రత, స్వయం ఉపాధి కల్పన నెరవేరుతుందని ఆమె అన్నారు. ఐడిడిఎ పార్వతీపురం ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు గిరిజన ఉప ప్రణాళిక పథకంలో వందశాతం సబ్సిడీతో కురుపాం నియోజకవర్గం పరిధిలో గల జి.ఎల్.పురం, జియ్యమ్మవలస, కొమరాడ, డిప్సీ మండలాల్లో 151 బ్యాంకులలో ఏడు లక్షల 12 వేలు ఫిగర్ లిస్టు కట్లా, రాగండి, ఎరుమైల జాతికి చెందిన చేప పిల్లల్ని ఉచితంగా పంపిణీ చేయడం వల్ల 428 మంది గిరిజన మత్స్య రైతులకు లబ్ది చేకూరుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ క్రాంతికుమార్, జనసేన నియోకజవర్గ సమన్వయకర్త, ఇరిడి ఎంపిటిసి కద్రక మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్‌టి సెల్ అధ్యక్షుడు భూషణ్, ప్రదాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, నాయకులు పద్మావతి, సుధారామకీష్ణ, వెంకటరావు, రామారావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు ట్రైబల ఫిషర్ మెనక్ సొసైటీ అధ్యక్షుడు వి.ఎఫ్.ఎ.ఎస్ సురేష్, వెంగళరాయుడు, ఇంద్రజ, స్థానిక సీడ్ ఫామ్ ఇన్‌చార్జి పాలకొండ మత్స్యశాఖ అభివృద్ధి డి.గోపికృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఎంతోమేలు

పాచిపెంట, జనవరి 17 ప్రభాతవార్త :



రైతులకు పంటలలో ఆశించే చీడ పీడల విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వ ఎన్ పి.ఎస్.ఎస్, రాష్ట్ర ప్రభుత్వ ఏపీ ఎస్.ఎస్‌లను ఆవిష్కరించిందని ఈ పరిజ్ఞానం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ చరవాణి ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పంటపై ఆశించిన చీడపీడల పురుగుల ఫొటోలను తీసి పంపించి రైతుల వివరాలను నమోదు చేసిన వెంటనే సంబందిత చరవానికి నివారణ చర్యలు మెసేజ్ రూపంలో కనిపిస్తున్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని శుక్రవారం పెద్ద చీపురువలస, క్రివలస పంటలను పరిశీలించిన అనంతరం రైతుల మొబైల్ యాప్ ద్వాఆర తెలుసుకునే శిక్షణను ఇచ్చారు. వరిపంట నారుమడులలో అగ్గి తెగులు ఆకుమచ్చ తెగులు ఆశించి ఉన్నాయని పొటోలు తీసి పంపించిన వెంటనే అజాక్సిస్ట్రోబిన్ మందును పిచికారి చేయాల్సిందిగా మెసేజ్ వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఉదయం పూట పొగ మంచు పడుతూ పగలు రాత్రి ఉష్ణోగ్రతలలో తేడాలు అధికంగా ఉండటం వల్ల వరి నారుమడులలో అగ్గి తెగులు ఆశించిందని రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అధిక నత్రజని వాడినట్లయితే ఆకుమచ్చ తెగులు ఆశిస్తుందని కాబట్టి విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడొద్దని తెలిపారు. ఇనుము దాతులోపం వల్ల నారుమడులు తెల్లగా మారినట్లయితే వెంటనే నీరు పెట్టడం ద్వారా భూమిలో ఉన్న ఇనుము దాతువును పంటకు అందించే రూపంలోనికి మార్చడం ద్వారా ఇనుము లోపాన్ని నివారించవచ్చని ఈ కార్యక్రమంలో వీఎఎలు వినోద్‌కుమార్, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

# సాంప్రదాయ క్రీడలతో ఘనంగా కనుమ పండుగ వేడుకలు

చీపురుపల్లి, జనవరి 17 ప్రభాతవార్త :



సంక్రాంతి అంటేనే సంప్రాదాయ వేడుక. దీనికి అనుగుణంగానే పల్లె ప్రాంతాల్లో పండుగ వాతావరణ పూర్తిగా సందడిగా మారింది. చీపురుపల్లి మండలం గొల్లల ములగాం గ్రామంలో కూడా సంక్రాంతి రోజు నుంచి ముక్కనుమ ముగిసే వరకు సాంప్రదాయ క్రీడా పోటీలతో గ్రామమంతా పండుగ వాతావరణం సందడి జరిగింది. కాకినాడలో నివాసముంటున్న గ్రామ నివాసి స్టైలిస్ప బ్రాంచ్ మేనేజర్ మీసాల వెంకటరమణ తన స్నేహితుల సహకారంతో గ్రామంలో యువతీ యువకులకు చిన్న పిల్లలకు సాంప్రదాయ ఆటల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించుటకు ప్రోత్సహక బహుమతులు కూడా అందజేశారు. ప్రత్యేకించి మహిళలకు చిన్న పిల్లలకు ముగ్గుల పోటీలు, యువతకు కబడ్డీ పోటలు, పాటల పోటీలు డ్యాన్స్ పోటీలు కుర్చీలాట వంటి తదితర క్రీడలు నిర్వహించి సాంప్రదాయ బద్దంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, విద్యార్థినిలకు, యువకులకు, ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఏడాదికోసారి స్వగ్రామంలో ఇటువంటి వేడుకలు నిర్వహించడం గ్రామస్తులంతా సంతోషంగా కాలం గడపడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

రామభద్రపురం, జనవరి 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003, 1994-95 బ్యాచ్‌లు చెందిన పూర్వ విద్యార్థుల కలయిక ఎంతో మధురానుభూతులు నింపింది. ఈ బ్యాచ్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వారికి విద్యాబోదన చేసిన గురవులను కూడా ఈ సందర్భంగా సన్మానించుకున్నారు. ప్రస్తుత ప్రదానోపాధ్యాయులు శర్మ మాస్టార్ ఆద్వర్యంలో ఈ పూర్వ విద్యార్థుల కలయిక నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసకుని ఒకరిని ఒకరు అలింగనం చేసుకున్నారు. అవకాశం ఉన్న ప్రతీసారి ఈ విధంగా కలుపుకుని తమ మధురానుభూతులను పంచుకోవాలని విద్యార్థులు నిర్ణయించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు అడపా అప్పలకొండ, సానుబిల్లి శ్రీరామ్మూర్తి, రాజేశ్వరమ్మ, సూర్యనారాయణ, బుచ్చినాయుడు, అప్పారావు, రామకృష్ణ, గన్నేశ్వరరావు, అల్లు సత్యంనాయుడు తదితరులు దుశ్శాలువలతో సత్కరించారు. అలాగే 2002-03 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కూడా అపూర్వ కలయికతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానం చేశారు.

# ఇష్టారాజ్యంగా కాలువ నిర్మాణ పనులు

మెరకముడిదాం, జనవరి 17 ప్రభాతవార్త :

మండలంలో కొండలావేరు పంచాయతీ మధుర గ్రామమైన బాడంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కాలువల నిర్మాణానికి పది లక్షలు మంజూరైంది. కొత్తగా రహదారికి ఇరువైపులా నిర్మించిన కాలువలు సమాంతరంగా ఉన్న పాత కాలువలకి కలుపుతున్న తరుణంలో కొత్త కాలువలు నీరు పాత కాలువలకు రావడం రివాజు కాదని కొంతమంది వాదనకు దిగారు. సదరు కాంట్రాక్టర్ సమారంతరంగా కలపాల్సిన కొత్త కాలువని అడ్డంగా మరో పాత కాలువకి కనిపేందుకు సగం వరకు నిర్మాణం చేపట్టారు. అటువైపు వారు అడ్డుకోగా కాలువ పనులు మధ్యలో నిలిపివేశారు. దీంతో మురుగునీరు పేరుకుపోయి, దుర్గందం వెదజల్లుతోంది. అధికాఉలు తక్షణమే స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సత్వరమే కాలువ నిర్మాణాలు చేపట్టాల్సిందిగా బాడాం గ్రామస్తులు కోరుతున్నారు.

# తగినన్ని ఆర్టీసీ బస్సులు నడపని అధికారులు

గరివిడి, జనవరి 17 ప్రభాతవార్త :



అధికారులు తగినన్ని ఆర్టీసీ బస్సులు నడపక పోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు నడుమ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి తమ తమ గమ్య స్థానాలకు చేరుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ ఆదాయానికి గండి పడింది. ప్రయాణీకులకి కూడా చేతి చమురు వదిలింది. ఆర్టీసీ బస్సులు పండగ వేళ అధిక బస్సులు నడిపేందుకు ముందుస్తు చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయక పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు నడుమ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. ఉన్న కొద్దిపాటి బస్సుల్లో కిక్కిరిసిన ప్రయాణీకులతో బస్సులు నడిచే పరిస్తితి ఉత్పన్నమైంది. పండుగ వేళల్లో రద్దీ అధికంగా ఉంటున్న నేపథ్యంలో సంబందిత అధికారులు ప్రయాణీకులు అవసరానికి తగిన విధంగా బస్సులు నడపాల్సి ఉన్నప్పటికీ అవిధంగా నడిపే దాఖలాలు కనిపించలేదు. ప్రయాణీకులు ప్రైవేటు వాహనాల్ని ఆశ్ర యించి తమ తమ గమ్య స్థానాలకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రణాళిక బద్దంగా అధికారులు ఆర్టీసీ బస్సులను నడుపక పోవడంతో ఆర్టీసీ ఆదాయం ప్రైవేటు పరమైంది. ఇప్పటికైనా అధికారులు ప్రయాణీకులు రద్దీకి తగిన విధంగా బస్సులు నడపాలని ప్రయాణీకులు ముక్తకంఠంతో సంబందిథ అధికారులను కోరుతున్నారు.

# మారిక రహదారికి ఏడు కోట్లు మంజూరు : కలెక్టర్

వేపాడ, జనవరి 17 ప్రభాతవార్త :



అసంపూర్తిగా ఆగిపోయిన మారిక రోడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రకటించారు. శుక్రవారం వేపాడ మండలం కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజన గ్రామానికి చెందిన అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారితో కలిసి పరిశీలించారు. గిరిజనులు వారి సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే ఎదుట విన్నవించుకున్నారు. ఏన్నోఏళ్లుగా డోలి మోతల సమస్య ఉండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని నెలల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజనుల సమగ్ర అభివృద్దే తమ ప్రభుత్వ లక్ష్యమని, గిరిజనుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మండలంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి హామీ ఇచ్చారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథకంలో మందు నడుస్తుందని తెలిపారు. ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ, ఎంపిడివో సూర్యనారాయణ, తహశీల్దార్ రాములమ్మ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వీడివికె సభ్యులకు అవగాహన : ఏపిఎం జయమ్మ

సాలూరు, జనవరి 17 ప్రభాతవార్త :



సాలూరు మండలం పగులు చిన్నూరు కలడవలస అలాగే తోణాం గ్రామంలో ఏపిఎం జయమ్మ వీడివీకె సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గత ఏడాది లాగే వీడివీకల ద్వారా జీడి పసుపు చింతపండు పసుపు, అపరాలు కొనుగోలు చేయాలని సూచించారు. అంతేకాకుండా జీడి పిక్కల ప్రొసెసింగ్‌పై అవగాహన కల్పించారు. సీసీ లక్ష్మణ్, శంకర్, వివోఏలు ఇంకా గిరిజన మహిళలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ

కురుపాం, జనవరి 17 ప్రభాతవార్త :



ముమ్మరంగా వాహనాలను కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు తనిఖీలను చేపట్టారు. శుక్రవారం కురుపాం గ్రామ శివారు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీని చేపట్టారు. ముఖ్యంగా వాహనం నడిపే వ్యక్తికి లైసెన్స్ ఉన్నది లేనిది అలాగే బండి సి బుక్ బండికి అవసరమైన మిగిలిన సర్టిఫికేట్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. పండుగ సమయంలో ఏ విధమైన వాహన ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా వాహనాలు తనిఖీలు చేపట్టినట్లు ఎస్.ఐ నారాయణరావు తెలిపారు. అలాగే దండుసుర, గుమ్మడిగూడ తదితర గ్రామాలలో సైబర్ నేరాలపై అలాగే ట్రాఫిక్ రూల్స్‌పై గ్రామస్తులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన లేకపోవడంతో తొందరగా మోసపోతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిపై అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక లోడుతో వాహనాల్లో ప్రయాణాలు వద్దు



పార్వతీపురం, జనవరి 17 ప్రభాతవార్త :

అధిక లోడు వాహనాల్లో ప్రయాణాలు వద్దని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ విజ్ఞప్తి చేశారు. జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా సంక్రాంతికి సొంత ఊర్లకు విచ్చేసిన ప్రజల తిరుగు ప్రయాణంలో ఉన్నవారికి శుక్రవారం పార్వతీపురం రవాణాశాఖాధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గమ్య స్థానాలను తొందరగా చేరుకోవాలనే ఉద్దేశ్యంతో అధిక ప్రయాణీకులతో వెళుతున్న ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు, ఇతర వాహనాలలో ప్రయాణించరాదని కోరారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని ఆయన అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మందితో ద్విచక్రవాహనం నడుపరాదని ఆయన పేర్కొన్నారు. వాహనాలను అధిక వేగంతో నడుపరాదని అధికారులు సూచించారు. కుటుంబ భద్రత గర్తు పెట్టుకోవాలని ఆయన చెప్పారు. రహదారి సురక్షిత నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రతిఓణం జాగరూకతతో ఉండాలని, ప్రాణాలు అమూల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమాలు సక్సెస్ చేయాలి

నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :

స ్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ లో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం ప్రతి గ్రామ పంచాయితీలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు సూచించారు. ఈ నెల 18వ తేదీ ఉదయం పదిగంటలకు మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు, ప్రతిజ్ఞ, శానిటేషన్,వాష్ ప్రోగ్రాంలు నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు.

# సౌదీ అరేబియాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ఉత్తరాంధ్ర యువకుల ఆధ్వర్యంలో విజయవంతం

గజపతినగరం, జనవరి 17 ప్రభాతవార్త :



సౌదీ అరేబియాలోని దమ్మం ప్రాంతంలో మన విజయనగరం జిల్లాకు చెందిన తెలుగు వారు సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మన్యం జిల్లా రావుపల్లి గ్రామానికి చెందిన పల్లెం తేజేశ్వరరావు నాయకత్వంలో విశాఖకు చెందిన రాకేష్ బగ్గం, కాకినాడకు చెందిన కిషోర్ గురుజు, గాజువాకకు చెందిన మహిళా విభాగం అధ్యక్షురాలు సంధ్య , గౌరీశంకర్ అంకాబత్తుల ఆధ్వర యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సౌదీ అరేబియాలో తెలుగు వారి కీర్తి ప్రతిష్టలు మరింత రెపరెపలాడే స్తాయిలో ఈ వేడుకలు నిర్వహించినట్లు గజపతినగరానికి చెందిన నమ్మి రామారావు ఇక్కడి విలేకర్లకు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఆటలు, ముగ్గుల పోటీలు, రింగ్ గేమ్స్, బెలూన్ షూటింగ్ తదితర పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు నాలుగు బంగారు నాణేలతో పాటు పలు రకాల బహుమతులు అందజేసినట్లు తెలిపారు. అరటి ఆకుపై బంతి భోజనం ప్రత్యేక సంప్రదాయంగా నిలిచిందని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి శిల్పఫణీంద్ర,గౌరీ శంకర్, రమ్య అవినాష్, దివ్య సనాదుల,విజయలక్ష్మి గురుజు, ప్రవీణ పట్నాయిక్, తారక్ తదితరులు యాంకర్లగా వ్యవహరించి వేడుకలను ఆసాంతం విజయవంతం చేశారని రామారావు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# కనీస వేతనం రూ 300 వచ్చేవిదంగా చర్యలు తీసుకోండి

బొబ్బిలి, జనవరి 17 ప్రభాతవార్త :



కనీస వేతనం మూడువందలరూపాయుల వేతన దారునకు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఎపి డిఓ ఎం కిరణ్‌కుమార్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్‌స్థాయి ఉపాధి హామీ టెక్నికల్ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్నంనాయుడు, ఎంపిడిఓ పి రవి కుమార్, జే ఈ చక్రవర్తి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చేపలు చెరువులు, ఫాంపాంట్సు, రింగ్‌ట్రెంచ్,బౌడ్రీ టెంచెస్,అమృతసరోవర్ మొదలగు పధకాలును ప్రత్యేక శ్రద్దవహించి చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంమానికి డివిజనల్‌పరిదిలో ఉన్న టెక్నికల్ సహాయకులు హాజరయ్యారు.

# అపరాలు సాగు ఆదాయం బాగు

గరుగుబిల్లి, జనవరి 17 ప్రభాతవార్త :



మండలంలోని నాగూరు గ్రామంలో బొత్స సింహచలం, కేతిరెడ్డి చంద్రశేఖర్, పెద్దింటి సింహచలం, అల్లు సింహచలం పొలంలో శుక్రవారం నాడు పంట మార్పిడి విధానం ద్వారా వరి పంట తరువాత అపరాలైన పెసలు ప్రదాన పంటతో పాటు కట్టే జనుము, ఆముదాలు, జొన్నలు, గొంగూర, ముల్లంగి, బెండ తదితర విత్తనాల మిశ్రమం వేయించడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరిగినప్పుడు, పురుగులు తెగుళ్ళు తట్టుకునే శక్తి కలిగి ఉండే పంటలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను, అధిక పోషకాలు కలిగిన వాహార ఉత్పత్తులు అయినటువంటి పెసలు, మినుములు, ఉలవలు, శెనగలు, తదతర పంటలతో ఇతర పంటల విత్తనాలు కలిపిన మిశ్రమం విత్తనాలను వేయటం వల్ల ఆదాయం బాగా రావంటంతో పాటు, మొక్కలలో జీవ వైవిద్యం పెంపొందించడం జరుగుతుందని, భూమిని సారవంతం చేయడం జరుగుతుందని, ఏడాది పొడువునా పంటలు పండించడం వల్ల నిరంతరం ఆదాయం, నిరంతర పంటలు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కుటుంబం ఆహార భద్రత సాదించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రైతు సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా చిలకాం గ్రామంలో ఏగిరెడ్డి జగదీశ్, పి.శ్రీను, పొలంలో వరినారు పోసి మళ్ళీ దమ్ము చేసి ఊడుచుకోవడం పెట్టుబడులు పెరుగుతాయని, అలాకాకుండా వరి విత్తనాలను విత్తనశుద్ధి చేసి నేరుగా ఎద జల్లడం వల్ల ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పి.అన్నపూర్ణమ్మ, కె.సూరీడమ్మ, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, గౌరినాయుడు, తదిరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

### అధికారులు ఆపాలంటున్న ఆయకట్టు రైతులు

లక్కవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త :



మండలంలో పలు చోట్ల చెరువుల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. గృహ అవసరాలకు అని చెబుతూ రియల్ ఎస్టేట్స్‌కి కొత్తగా వేసే రోడ్లకి గ్రావెల్‌ని అధిక శాతం తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్లేపల్లి రెవెన్యూ పరిధిలో గల రాయివాని చెరువులో రాత్రి పగలూ తేడా లేకుండా జెసిబి సహాయంతో గ్రావెల్ తవ్వుతున్నా గ్రామ రెవెన్యూ అధికారి పట్టించుకోవడం లేదని ఇష్టం వచ్చినట్టు గోతులు తవ్వేస్తే లోతు పెరిగిపోయి గోతుల్లో నీరు నిలిచిపోయి ఆయకట్టుకు నీరు అందదని చెరువు కింద ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు వంద మంది రైతులకు ఈ చెరువు ద్వారా సాగునీరు అందుతుందని గోతులు తవ్వేసి గట్లు తవ్వేస్తుంటే ఆయకట్టుకు మదుములు ద్వారా నీరు అందదు అలాగే ఈ గోతుల్లో నీరు నిండినప్పుడు మనుషులు పశువులు ఈ చెరువుల్లోకి దిగినప్పుడు అధిక లోతు గల గోతుల్లోకి వెళ్ళి పోయే ప్రమాదం ఉంది ఈ విషయం వై.వి.ఆర్.ఓ శ్రీనివాసరావుని వివరణ అడుగుగా ఈ విషయం తనకి తెలియదని సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడుతూ రైతులకు ఉపయోగపడేలా ఉద్యోగులు పని చేయాలి ఇలా నిర్లక్ష్యంగా ఉంటే అక్రమార్కులు తమకు నచ్చినట్లు వారి పని వారు చేసుకుపోతారు. రాజకీయ నాయకుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అందుకే అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వకాలు అక్రమమా సక్రమమా నిగ్గు తేల్చి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : తహసీల్దార్ బి.సుదర్శనరావు



నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 25వ తేదీన అన్ని పోలింగ్ స్టేషన్‌లలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు బిఎల్‌ఓలు సన్నద్దం కావాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు సూచించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో బిఎల్‌ఓలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలోని ఓటర్ల జాబితాను, రిజిష్టర్‌లను అప్‌డేట్ చేయాలని అన్నారు. సీనియర్ ఓటర్ల జాబితాను తయారుచేసి నివేదికలు పంపించాలని ఆయన సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లను ఎంపిక చేసి ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. బిఎల్‌ఓలు విధులను స క్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ సుదర్శనం, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# సతివాడ హోమియో డిస్పెన్సరీ వైద్యురాలిగా డాక్టర్ సుమలత

నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :



మండలంలోని సతివాడ హోమియో డిసె ్పన్సరీకి నూతన వైద్యురాలు డాక్టర్ పి.సుమలత నియమితులయ్యారు. ఈమేరకు ఆమె విదుల్లో చేరారు. డిస్పెన్సరీలో హోమియో వైద్య సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు హోమియో డిసెన్సరీ సేవలను సది ్వనియోగం చేసుకోవా లని అన్నారు. అన్ని పనివేళల్లో తాను అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు.

# కోడిపందాలు, జూదంను నిరోధించండి



నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :

గ్రామాల్లో కోడిపందాలు, జూదం ఆడకుండా గట్టి చర్యలు చేపట్టాలని సచివాలయ మహిళా సంక్షేమ కార్యదర్శిలు (ఎంఎస్‌పి) అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్ఐ బి.గణేష్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మద్యం బెల్ట్ దుకాణాలు నడవకుండా నియంత్రించాలని అన్నారు.బాల్య వివాహాల నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# వైభవంగా రేగ మరిడి మాంబ తీర్థం

లక్కవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త



మండలంలోని రేగ గ్రామంలో గల గ్రామ దేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే గ్రామస్తులు అమ్మవారికి పసుపుకుంకమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఘటాల ఊరేగించి సంబరం నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ఆడలి అంటేనే హడలిపోతున్న పర్యాటకులు

సీతంపేట, జనవరి 17 ప్రభాతవార్త



సీతంపేట మండలం ఆడలి వ్యూపాయింట్ అంటేనే పర్యాటకులు హడలిపోతున్నారు. గడచిన మూడు నెలల వ్యవధిలో మూడు ప్రమాద సంఘటనలు జరగడంతో పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఆటోలు, బొలేరా వాహనాలు, ద్విచక్ర వాహనాలపై ఆడలి వ్యూ పాయింట్ సందర్శించడానికి ఎంతో ఉత్సాహంగా పర్యాటకులు వస్తున్నప్పటికీ తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న వాహనాలు అదుపు తప్పి ఘాట్‌రోడ్డులో బోల్తా పడిన సంఘటనలతో ప్రయాణీకులు కలత చెందుతున్నారు. ఈ ప్రమాదాలలో పలువురు మృత్యువాత పడగా మరొకొంత మంది తీవ్ర గాయాలు తగిలి అంగవైకల్యంతో బాధ పడుతున్నవారు లేకపోలేదు. బిడింది గూడ, వెలమగూడ మలుపు వద్ద ఇలాంటి ప్రమాదాలు తరచూ సంభవిస్తున్నాయి. అయినప్పటికీ ఐటీడీఏ అధికారులు ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం ప్రయాణీకుల పాలిట శాపాలుగా మారుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఆధ్వర్యంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. హెల్మెట్ ధరించని వారు ఆడలి వ్యూపాయింట్ సందర్శించడానికి వీలు లేదని ఆంక్షలు విధించారు. అయినప్పటికీ వరుస ప్రమాదాలు జరుగుతుండడం ప్రయాణీకులలో ఆందోళన వ్యక్తమవుతుంది. గురువారం రెండు ఆటోలు లోయలో పడి 13 మంది వరకు తీవ్ర గాయాలు తగిలిన పరిస్థితి నెలకొంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ఐటీడీఏ అధికారులు ప్రమాద మలుపుల వద్ద భద్రత వలయం ఏర్పాటు చేయవల్సిన అవసరం ఉందని పర్యాటకులు కోరుతున్నారు.

## విస్తరిస్తోన్న లాండ్రీ పోర్ట్ పోలియో

టెక్కలి, జనవరి 17 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఈ రోజు తమ సరికొత్త 9 కేజీ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. సమర్ధవంతమైన లాండ్రీ సొల్యూషన్స్‌లో కొత్త ప్రమాణాలను నిర్దేశించిన 12 కేజీ మోడళ్ల అద్భుతమైన విజయం తర్వాత కొత్త 9 కేజీ వాషింగ్ మెషిన్ల శ్రేణి అదే శక్తివంతమైన పనితీరు మరియు అధునాతన లక్షణాలను మరింత కాంపాక్ట్ పరిమాణంలో అందిస్తుందని సామ్‌సంగ్ ఇండియా డిజిటల్ ఉపకరణాల సీనియర్ డైరెక్టర్ ఘుఫ్రాన్ ఆలం అన్నారు.

## ఆటో ప్రమాదం క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

సీతంపేట, జనవరి 17 ప్రభాతవార్త



సీతంపేట మండలం ఆడలి వ్యూపాయింట్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారం పరామర్శించారు. ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగభూషణం కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు కార్పోరేషన్ డైరెక్టర్ గర్భనా సత్తిబాబు, కర్నేన అప్పలనాయుడు, పెనిగొండ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌ను విజయవంతం చేయండి : ఎంపీడీఓ ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, జనవరి 17 ప్రభాతవార్త




ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంను విజయ వంతం చేయాలని స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల తొలగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలని పనులు చేపట్టే ముందు ఆ కార్యాలయాల అధికారులతో మాట్లాడి వారిని సమన్వయపర్చి పనులు చేపట్టాలని సూచించారు. మండలంలో మంజూరైన గోశాలలు శతశాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికీ గోశాలల నిర్మాణాలు ప్రారంభించిన వాటిని రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.హరిప్రసాద్, టీసీ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## గోతులు రోడ్లుతో ప్రజలకు ఇక్కట్లు

ఆముదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పాలకొండ రోడ్డు నుంచి అక్కులపేట వైపు వెళ్ల ప్రధాన రహదారి గోతుల మయంగా మారింది. తిమ్మాపురం, లక్ష్ముడిపేట, బొడ్డేపల్లిపేట తదితర జంక్షన్‌లలో భారీ గుంతలు ఏర్పడడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో తూతూ మంత్రంగా ఈ రహదారి పనులు జరపడంతో ఎక్కడబడితే అక్కడ గుంతలు ఏర్పడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గతంలో పని చేసిన కాంట్రాక్టర్ రాత్రి సమయంలో పనులు చేయడం వల్ల అప్పట్లో ఏఈ పర్యవేక్షణ లేకపోవడం వల్ల రోడ్డు వేసే కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా రోడ్డు వేయడం వల్ల నేడు ఈ దుస్థితి వచ్చిందని పరిసర వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా రోడ్డు వేశారు కానీ ఇరువైపులా బెర్మ్‌లు (మట్టి) వేయకపోవడంతో రోడ్డు సైడ్ పూర్తిగా కిందకు దిగిపోయింది. దీని వలన వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజుల నుంచి యాత్రకు వచ్చే వాహనదారులు ఈ గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు దృష్టి సారించి ఈ గోతులను తారుతో కప్పాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి డీఈ గణపతిని వివరణ కోరగా ఏఈని పంపించి చర్యలు చేపడతామని తెలిపారు.

## సందర్శకుల కోసం బెడ్స్ కేటాయింపులో మహాకుంభమేళాతో ఒప్పందం

గార, జనవరి 17 ప్రభాతవార్త

ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరిగే 1025 మహా కుంభమేళాలో సందర్శకుల అనుభవాన్ని మెరుగుపర్చడానికి, వినూత్నమైన ఆలోచనతో సమస్యను నిర్వహించడానికి అమెజాన్ ఇండియా సిద్ధమైందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. జనవరి, ఫిబ్రవరిలో లక్షలాది భక్తులు ఈ 45 రోజులు పండగ కోసం ప్రయాగ్ రాజ్, ఉత్తరప్రదేశ్‌ను సందర్శిస్తారు. ఈ కార్యక్రమం జరిగే సమయంలో సౌకర్యవంతమైన విశ్రాంతి కోసం అమెజాన్ ఇండియా విలక్షణమైన చొరవను ప్రారంభించిందన్నారు. దీనిలో భాగంగా తమ సిగ్నేచర్ కార్డ్ బోర్డ్ ప్యాకేజింగ్ బాక్స్‌లను పొందికైన బెడ్స్‌గా మారుస్తాయని, మేళాకు హాజరైన వారికి ఎన్నో గంటల సౌకర్యవంతమైన నిద్రను కలుగజేస్తాయన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా వీటిని సందర్శకులకు ఉచితంగా అందజేస్తున్నారు. మేళా జరిగే మైదానంలో కీలకమైన ప్రాంతాలను గుర్తించడానికి అమెజాన్ మహా కుంభ్ అధికారులతో సన్నిహితంగా పని చేసిందన్నారు.

## ఆడలి వ్యూ పాయింట్ ఘాట్‌రోడ్డులో ఆటో బోల్తా

సీతంపేట, జనవరి 17 ప్రభాతవార్త



సీతంపేట మండలం ఆడలి వ్యూ పాయింట్ సందర్శించడానికి వచ్చిన పర్యాటకులకు చెందిన ఆటో బోల్తా పడిన సంఘటనలో పలువురు తీవ్ర గాయాలు చెందారు. వీరంతా గురువారం సీతంపేట పర్యాటక ప్రాంతమైన ఆడలి వ్యూ పాయింట్‌ను సందర్శించి తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డు దిగుతుండగా ఆటో అదుపు తప్పి లోయలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పాలకొండ మండలం వాటపాగు గ్రామానికి చెందిన 10 మంది పర్యాటకులు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందరికీ 108 అంబులెన్స్‌లో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరిలో పలువురుకు తీవ్ర గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఆటో ప్రమాద సంఘటన తెలుసుకున్న సీతంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆటో ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగభూషణ్ ఆటో ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు.



## స్వామివారి ఊరేగింపు

ఆముదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త

మండలం కొత్తవలస గ్రామంలో కోదండరామ ఆలయంలో వేంచేసియున్న సీతారామ సహిత ఆంజనేయస్వామి వారిని మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపు చేపట్టారు. ధనుర్మాస ఉత్సవాలు ముగింపు కావడంతో పెరుమాళ్లకు ప్రత్యేక పూజలు చేపట్టి గ్రామం పురవీధుల్లో ఊరేగింపు చేపట్టడంతో ప్రజలు పూజలు చేపట్టారు.

## ముగిసిన సంగమేశ్వర స్వామి జాతర

ఆముదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామం సమీపంలో గల సంగమేశ్వర స్వామి జాతర ఆఖరి రోజు ముక్కనుమతో ముగిసింది. గురువారం జాతర ఆఖరి రోజు కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఒడిశా రాష్ట్రం పర్లాఖిమిడి, విజయనగరం, విశాఖపట్నం నుంచి జాతరకు భారీ ఎత్తున యాత్రికులు తరలి వచ్చారు. చిన్నా పెద్దా తేడా లేకుండా జాతరలో కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. జాతరకు యాత్రికులు పోటెత్తడంతో అలికాం, బత్తిలి ప్రధాన రహదారి నుంచి సంగమేశ్వర స్వామి కొండ దిగువన జరిగే జాతర వద్దకు చేరుకునేందుకు యాత్రికులకు చాలా సమయం పట్టింది. చీకటి పడినప్పటికి జాతరకు యాత్రికుల రాక తగ్గలేదు. చివరిరోజు కావడంతో భక్తులు కొండపై నున్న సంగమేశ్వరస్వామిని దర్శించుకునేందుకు యాత్రికులు క్యూలైన్‌లో బారులు తీరారు. జాతర ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జాతరలో ఎగ్జిబిషన్, ఆట వస్తువులు, ఇతర సామాగ్రిలు ఏర్పాటు చేయడంతో వ్యాపారం లక్షల్లో జరిగినట్లు చర్చించుకుంటున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

వీరఘట్టం, జనవరి 17 ప్రభాతవార్త

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 18వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రవేశ పరీక్ష జరగనున్నట్లు పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ గర్భాన శ్రీనివాసరావు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ కేంద్రంలో 249 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. శనివారం జరగబోయే ఈ పరీక్ష ఉదయం 11.30 నుంచి 1.30 వరకు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన చెబుతూ 11.30 గంటల తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు తమ వెంట అడ్మిట్ కార్డు, ఆధార్‌కార్డు, నీలము లేదా నలుపు రంగు పెన్నులతో పరీక్షకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## భక్తులకు ప్రసాదం పంపిణీ

ఆముదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ముక్కనుమ సందర్భంగా గురువారం నిర్వహించిన జాతరలో అయ్యప్పస్వామి ఆలయం వద్ద కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది జాతరలో ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా చేపట్టారు. ముందుగా అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకపూజలు నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఆలయం ప్రాంగణంలో ఉంచారు. అనంతరం జాతరలో వందలాది మంది భక్తులు పాల్గొనడంతో ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వీకరించారు. కార్యక్రమంలో వేద పండితులు ఆరవెల్లి భాస్కర్‌శర్మ, ఆలయ అర్చకులు మురపాక రాంబాబు శర్మ, కమిటీ సభ్యులు మొదలవలస మల్లి మాస్టర్, భిర్లంగి శివన, సీపాన నాగం, కిల్లి రామారావు, కిల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

కొత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఒండ్రుజోల గ్రామ పంచాయతీ పరిధిలోని ఒండ్రుజోల, గులివిందలపేట గ్రామాలకు చెందిన నిస్సహాయ స్థితిలో ఉన్న 30 నిరుపేద కుటుంబాలకు ప్రముఖ సామాజి కవేత్త బామిడి రాజు తన సొంత నిధులతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన ధాతృత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా నిరుపేద కుటుంబం నుంచే వచ్చానని పేదల ఆకలి సమస్యలు తెలుసునని అన్నారు. పండగ పర్వదినాన పది మందకి ఏదైనా సాయం చేద్దామన్న ఆలోచనతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నిత్యాసవర సరుకులతో ఆయా కుటుంబాలు నాలు పూటలు కడుపు నింపుకుంటాయన్న ఆలోచనతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బామిడి రాజుతో సహా పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## యువత క్రీడలు పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

కంచిలి, జనవరి 17 ప్రభాతవార్త



యువత క్రీడలు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం కంచిలి బల్యాపుట్టుగ కాలనీలో కంచమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలు పట్ల కూడా ఆసక్తి కలిగి ఉండాలని క్రీడల్లో రాణించి మంచి స్థానంలో నిలవాలని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు క్రీడల్లో రాణించిన వారికి మంచి గుర్తింపుతో పాటు ఆర్థిక సహాయం కూడా చేస్తుందని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 20వేలు మద్దిల ఆనంద్, ద్వితీయ బహుమతి 10వేలు ఇప్పిలి కృష్ణారావు ఇస్తామని ప్రకటించారు. బంగారు కురయ్య, ఎంపీడీఓ తిరుమలరావు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై సర్వే

రేగిడి, జనవరి 17 ప్రభాతవార్త



కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై 14 రోజులు పాటు సర్వే ప్రతి గ్రామంలో జరుగుతుందని బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎస్.చలమయ్య,రీనా చౌదరిలు మరియు మండల అభివృద్ధి అధికారి శ్యామలాదేవి తెలిపారు. శుక్రవారం ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కార్యకర్తలకు కుష్టు వ్యాధి నిర్మూలన కర్యాక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ శరీరంపై స్పర్శలేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, నొప్పిలేని బుడిపెలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు, కాళ్ల చేతులు తిమ్మిర్లు మొదలగు లక్షణాలు ఉన్న వారిని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు గుర్తించి ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టువ్యాధి మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని సూచించారు. కుష్టు రహిత సమాజం కోసం సిబ్బంది అందరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి రాధాకృష్ణ, పిహెచ్ ఎన్ సావిత్రి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




సిక్కోలు డ్వాక్రా బజారుకు కంచిలి మండలం నుంచి మహిళలు స్వయంగా తయారుచేసిన డ్వాక్రా ఉత్పత్తులు పంపించి ప్రోత్సహించినందుకు అభినందిస్తూ పీడీ ఆర్డీఏ పి.కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఏపీఎంగా శ్రీకాకుళం ప్రశంసాపత్రం అందుకున్నారు. (ప్రభాతవార్త-కంచిలి)

# శ్రీకాకుళం వార్త



## 1400 లీటర్లు బెల్లం ఊటలు ధ్వంసం

వీరఘట్టం, జనవరి 17 ప్రభాతవార్త



మండలంలోని బట్టిగూడ గ్రామ సమీపంలో 1400 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేసినట్లు ఎస్సై జి.కళాధర్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని వీటిని పూర్తిగా ధ్వంసం చేశామని ఆయన తెలిపారు. ఎవరైనా నాటుసారాను తయారు చేసినా, విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీలో పర్లాం ఫస్ట్

జలుమూరు, జనవరి 17 ప్రభాతవార్త



నరసన్నపేట మండలంలోని సుందరాపురం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి సందర్భంగా నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లాస్థాయిలో 20 టీంలు పాల్గొన్నాయి. జలుమూరు మండలంలోని పర్లాం గ్రామానికి చెందిన యూత్ టీం ప్రథమ స్థానం కైవసం చేసుకుని సంక్రాంతి టోర్నీ కప్‌ను కైవసం చేసుకున్నారు. పర్లాం క్రికెట్ యూత్ టీమ్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు రూ.11,500 కోట్ల ప్యాకేజీ

### కేంద్ర మంత్రి రామ్మోహాన్‌నాయుడు హార్షం

శ్రీకాకుళం, జనవరి 17 ప్రభాతవార్త



వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ప్యాకేజీని మంజూరు చేసినట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఈ విజయం కేవలం ఒక ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదని, ఇది వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజయం, ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వం, పట్టుదల, నిబద్ధత యొక్క శక్తికి నిదర్శనమని అన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార్ స్వామిలకు రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల అచంచలమైన స్ఫూర్తికి ఆయన ప్రశంసలు కూడా తెలిపారు. గత ఐదేళ్లలో వైజాగ్ ప్లాంట్, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సమస్యలను పార్లమెంట్‌లో అవిశ్రాంతంగా లేవనెత్తినట్లు రామ్మోహన్‌నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు కేవలం ఒక వారం వ్యవధిలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ వంటి రెండు ప్రధాన విజయాలను సాధించామని ఆయన అన్నారు. ఈ విజయం ప్రతి తెలుగువారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఐకమత్యం, సంకల్పంతో పోరాడిన ఈ విజయం ప్రతి తెలుగు వారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

### మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్

శ్రీకాకుళం, జనవరి 17 ప్రభాతవార్త



సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి అని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్చి జంక్షన్‌లో ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించి 38 మందిపై కేసులు బుక్ చేశారు. ఈ సందర్భంగా వాహన చోదకులను ఉద్దేశించి మాట్లాడుతూ చోదకులు రహదారిపై భారీ వాహనాలను నడిపేటప్పుడు ఏకాగ్రత మరియు ఇతర వాహన చోదకుల గమనాలను గమనిస్తూ తద్వారా భద్రతతో కూడిన ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణీకులకు కల్పించాలని కోరారు. విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ హెల్మెట్ డ్రైవ్‌లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిరీష, సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 17 ప్రభాతవార్త



కక్షిదారులతో చర్చలు జరిపి రాజీ మార్గం ద్వారా కేసులు, సమస్యలను పరిష్కరించుకోవాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జూనియర్ న్యాయమూర్తి బిఎం ఆర్.ప్రసన్నలత అన్నారు. ఆమె శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కక్షిదారులతో మధ్యత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని న్యాయవాదులు, కక్షిదారులకు అర్థమయ్యేటట్లు వివరించాలని ఆమె సూచించారు. ఇన్‌చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శాంతి, సంతోషి, ఏజీపీ ఎస్.తిరుమలరావు, న్యాయవాదులు లఖినేని శ్రీనివాస్, బి.నారాయణరావు, కవిటి మన్మధరావు, పూజారి వాసుదేవరావు, తదితరులు ఉన్నారు.

## కృష్ణసాగర్ చెరువును అభివృద్ధి చేయండి

ఇచ్ఛాపురం,జనవరి 17 ప్రభాతవార్త



బెల్లుపడకు చెందిన కృష్ణసాగర్ చెరువును అభివృద్ధి చేయాలని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. 11వ వార్డులో కృష్ణసాగర్ చెరువు పిచ్చిమొక్కలతో నిండిపోయిందని మరమ్మతు చేయించాలని రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీరపు హేమయ్య, ఉప్పాడ సత్తయ్య, రంగాల సత్తయ్య, ఉప్పాడ ధర్మ, జగదీష్, కూర్మారావు, దుక్క జోగారావు, మేఘనాథం, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ఆదుకున్న గిరి

ఇచ్ఛాపురం,జనవరి 17 ప్రభాతవార్త



పలాస శ్రీసాయి శ్రీనివాస్ ఆసుపత్రిలో లోలమ్మ అనే గర్భిణీ ఎ నెగిటివ్ రక్తం అత్యవసరమైంది. దీంతో ఇచ్ఛాపురం ఎంతోటూరునకు చెందిన పాతిర్ల గిరిబాబురెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నారు. గిరిబాబును ఇచ్ఛాపురం జిఎస్ ఫౌండేషన్ అభినందించింది.

## కుత్తుమ పాఠశాలలో సమావేశం

కంచిలి, జనవరి 17 ప్రభాతవార్త



మండలం కుత్తుమ గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో పునర్జీవానికి గ్రామ సర్పంచ్ సనపల సరళ కామేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాల విద్య విస్మరిస్తున్నారని అన్నారు. గ్రామస్తులందరూ కలిసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపసర్పంచ్ ప్రతినిధి కర్రి మోహనరావు, ఎస్ఎంసి చైర్మన్ సంగారు త్రినాథ్, గ్రామపెద్దలు, స్థానిక ఉపాధ్యాయులు మరియు ఉద్యోగ వర్గం సమావేశమై పాఠశాల పునరుజ్జీవనం కోసం కొన్ని తీర్మానాలు చేశారు.

# మనల్ని మనం నమ్ముకుంటే విజయం



భర్త వ్యాపారంలో నష్టాలొచ్చి కుటుంబం రోడ్డున పడింది. ఏడాది పాప, కడుపులో మరో బిడ్డతో దిక్కుతోచని స్థితి ఆమెది. కానీ, చిన్నప్పుడు నేర్చుకున్న కుట్టు నైపుణ్యాలతోనే కుటుంబాన్ని నిలబెట్టుకుంది. రూ.5వేల అప్పుతో బొటిక్ ప్రారంభించిన ఆమె... ప్రస్తుతం దుస్తులను విదే శాలకూ ఎగుమతి చేసే స్థాయికి చేరింది. ఆమె పెద్దపల్లి జిల్లా హనుమంతుని పేటకు చెందిన పోలు సంధ్య. ఆ ప్రయాణాన్ని మనం తెలుసుకుందాం. బాగా చదువుకోవాలి, ఉద్యోగం చేయాలనేది నా కల. అమ్మానాన్నలు టైలరింగ్ చేసేవారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇంటర్‌తో నా చదువు మాన్పించి పెళ్లి చేశారు. ఆయనకు వ్యాపారంలో ఊహించని విధంగా పెద్దఎత్తున నష్టం వచ్చింది. అప్పటికే మాకు ఏడాది పాప మళ్లీ గర్భిణిని, ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయారు. వారంలో ఒకసారి వచ్చి చూసి పోయేవారు. కుటుంబ పోషణ భారమయ్యింది. నాలో నేను చాలా మథనపడే దాన్ని. ఓ చిన్న దుకాణం లో దుస్తులకు చేతి పనులు చేసేందుకు చేరా. రోజంతా పని చేస్తే రూ.100 ఇచ్చేవారు. అలా చేస్తుండగానే బాబు పుట్టాడు. ఆదాయం సరిపోదని రాత్రుళ్లు పూలజడలు కుట్టేదాన్ని, ఉదయానికల్లా అందిస్తే రూ.150 ఇచ్చేవారు. అలా కొన్నాళ్లు కష్టపడి కొంత నగదు దాచా. దానికి అదనంగా మరో రూ.5వేలు అప్పు తీసుకుని కుట్టుమెషీన్ కొనుక్కున్నా. క్రమంగా దుస్తులు కుట్టడం ప్రారంభించా. ఒక్కరోజులో 10 డ్రెస్‌లు కుట్టి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. చెప్పిన సమయానికి కుట్టి ఇస్తుండడంతో ఆదరణ పెరిగింది.

**విదేశాలకు పంపిస్తూ...** పిల్లలను చూసుకుంటూనే అన్నీ చేసేదాన్ని. ఈ 'నీ వల్ల కాదు... వదిలెయ్' అంటూ నిరుత్సాహపరిచినవారూ ఉన్నారు. కానీ నన్ను నేను నమ్మాను మా ఊరిలో మొదటగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ చేసే షాపు ప్రారంభించా. మగ్గం వర్కులూ చేసేదాన్ని, ఆర్డర్లు ఎక్కువ వస్తుండడంతో మరికొంతమందికి కుట్టులో శిక్షణ ఇచ్చా. ప్రస్తుతం 150 మందికి ఉపాధి కల్పిస్తున్నా. ఇన్‌స్టా వేదికగానూ వ్యాపారాన్ని విస్తృతం చేశా. కర్ణాటక, అమెరికా, లండన్‌లకూ ఎగుమతి చేస్తున్నాను. పేద విద్యార్థులు, ఒంటరి మహిళలకు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇస్తున్నా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సరే... మనల్ని మనం నమ్మి ముందడుకు వేస్తే విజయం తప్పక వరిస్తుందని నమ్ముతా. □

# మెనోపాజ్ సమస్యకు టాబ్లెట్!



మెనోపాజ్... వైద్యశాస్త్రంలో చాలా నిర్లక్ష్యానికి గురైన అంశం. ఈ దశలో అనేక సమస్యలు వస్తున్నాయి. ఇతర వైద్యశాస్త్రాలు పరిష్కరించని ఈ సమస్యలను ఆయుర్వేదం ద్వారా తగ్గించ దానికి నిరూపిస్తున్నారు డాక్టర్ వందనా సింగ్. ఆ పరిశోధన వివరాలు ఆమె మాటల్లోనే...మాది వారణాసి. అక్కడే బీఏఎమ్ఎస్ఎస్. కేరళలోని ఎర్నాకుళం ప్రభుత్వ కాలేజీ నుంచి ఆయుర్వేదంలో ఎండీ పూర్తిచేశా. మన పురాతన శాస్త్రాలపైన, సాహిత్యంపైన నమ్మకమే నన్ను ఇటువైపు నడిపింది.

ప్రాక్టీసు చేస్తూనే... ఓ కాలేజీలో బోధించేదాన్ని. వేదాల్లో, సంస్కృత గ్రంథాల్లో పేర్కొన్న ఆయుర్వేద అంశాలను పరిశీలించేదాన్ని. నా దగ్గరకు మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు వివిధ సమస్యలతో వచ్చేవారు. వారికి ఆయుర్వేద ఔషధమైన ఓ రకం గడ్డి నుంచి తీసిన రసాన్ని మూలికలతో కలిపి ఇచ్చేదాన్ని. బాగా పనిచేస్తోందంటూ, మళ్లీ మళ్లీ ఆ రసం కావాలనేవాళ్లు. అప్పుడే లోతుగా పరిశోధన చేయాలనుకున్నా. మెనో పాజ్ సమస్యలకు అల్లోలలో హార్మోనల్ రిప్లెస్మెంట్ థెరపీ (హెచ్ఆర్టీ)ని సూచిస్తారు: ఇవి ఎక్కువ కాలం తీసుకుంటే కాలేయ సమస్యలు, రక్తస్రావం, గుండె జబ్బులు, పక్షవాతం వంటివి వైపు చూపే ముప్పు ఉంది. ఈ సమస్యల్ని ఆయుర్వేదంలో నాన్ హార్మోనల్ థెరపీ (ఎన్‌హెచ్ఐటీ)తో పరిష్కరించాలనుకున్నా. రుగ్వేదం, అధర్వణ వేదంతో పాటు చరక, సుశ్రుత సంహితల్లోనూ ఈ గడ్డి ప్రస్తావన ఉంది. కాకపోతే ఇతర వ్యాధులకు మందులను సూచిస్తోంది. పారాసిటమాల్ మాదిరిగా దీనికి ప్రసిద్ధ తేవాలనుకున్నా. అందుకు అనుమతి పొందా లంటే వైద్య సంస్థల దగ్గర శాస్త్రీయంగా నిరూపితం కావాలి. ఆ ప్రయత్నంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ నా పరిశోధనాంశాన్ని దరఖాస్తు చేసుకోగా అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ కాలఫార్మా జిస్ట్, సీనియర్ సైంటిస్ట్ డా.దినేష్కుమార్ సహకారంతో పేటెంట్ ఉండే ఫార్ములేషన్ కోసం అయిదేళ్లగా ప్రయోగాలు చేస్తున్నా. ఈ పరిశోధనలకు అనుమతి నెలకు రూ.50వేలు అందుతోంది. నిజానికి ఆదివరకే నాకు రూ. లక్ష వరకూ వచ్చేది. అయినా దీనివల్లమహిళలకు కలిగే మేలుని దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేశా.

**ఎన్ఐఎన్‌కూ మొదటి పేటెంట్ :** కోల్‌కతాలోని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఈ గడ్డి మొక్కకు శాస్త్రీయ గుర్తింపును తీసుకున్నా. నైపర్(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ అండ్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్), మొహాలీలో ప్రొటోటైప్ టాబ్లెట్‌ని తయారుచేశా. దీంతో మెనోపాజ్ దశలో కనిపించే ఆస్టియోపొరోసిస్, ఫ్యాటీ లివర్, మెటబాలిక్ సిండ్రోమ్... మొదలైనవాటికి పరిష్కారం దొరికినట్టు నిరూపించాం. ఈ మందులో క్యాన్సర్ కారకాలు లేవు. ముడిసరుకుగా ఉపయోగించే గడ్డి భారత్‌లోని అన్నిచోట్లా ఏడాది పొడుగునా లభిస్తుంది. కాబట్టి తక్కువ ధరకే అందించవచ్చు. క్లినికల్ ప్రయోగాలతోపాటు వివిధ దశల్లో నాణ్యతా ప్రమాణాలు, నియంత్రణ సంస్థల అనుమతులతో నియంత్రణ ఫార్ములేషన్ సిద్ధం చేశాం. దీనితో ఈ మందుకు పేటెంట్ కూడా సాధించా, ఎన్ఐఎన్ చరిత్రలో ఇది మొదటి పేటెంట్. యూరోపియన్ సొసైటీ ఆఫ్ గైనకాలజీకి అందించే 'అలైస్ అండ్ ఆల్బర్ట్ నెటర్ ప్రైజ్‌కు నా పరిశోధన షార్ట్‌లిస్ట్ అయింది. ఎయిమ్స్ ఢిల్లీలో జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో నా పరిశోధనా పత్రానికి ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి. ఈ సూచన టీఆర్ఎల్ 7 దశను దాటి పేజ్3 ఆమోదం పొందింది. తయారీ సంస్థలు: ఆసక్తి చూపితే త్వరలో దీన్ని మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం. ప్రపంచ వ్యాప్తంగా 2000 నాటికి 120కోట్ల మంది మెనోపాజ్ దశలో ఉంటారు. కాబట్టి దీని అవసరం ఎంతైనా ఉంది. మన వేదాల్లో చాలా ఆరోగ్య సమస్యలకు అద్భుత పరిష్కారాలున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక అల్లోపతి, ఇతర వైద్య విభాగాల పరిష్కారం చూపలని మరో అంశంపైన దృష్టిపెడతా. □

# పట్టుకు కొత్త లుక్కు!

ఫ్యాషన్ ఫ్యాషన్

సంప్రదాయ వేడుకలేవైనా పట్టు లంగా, ఓణీలు, చీరల్లో కుందనపు బొమ్మల్లా మెరిసిపోయే అమ్మాయిలదే హవా. ఎంత మోడరన్ అమ్మాయికైనా పట్టు తెచ్చే వన్నే వేరు మరి! అలాగని పాత పద్ధతుల్లోనే ఎందుకు కొనసాగాలి? కొత్తదనం అద్దేద్దామంటోంది యువతరం. అందుకే ఆధునిక హంగులను అద్దేస్తోందిలా. పరికిణీలు పట్టువే! వాటికి పెప్లమ్, రఫెల్ జాకెట్లు, లాంగ్ స్లీవ్ టాపులను జోడిస్తున్నారు.లేదంటారా కాంట్రాస్ట్ బ్లౌజు.. నెట్, జార్జెట్ ఓణీలను జత చేసి స్టైల్ లుక్ తెచ్చేస్తున్నారు. అయితే ఇందుకు వారి ఎంపిక పట్టు చీరలే. కంచి, నారాయణ పేట, ఆరణి, బనారస్..నచ్చిన పట్టు చీరను ఎంచుకొని, ఆ చీర మొత్తాన్నీ పరికిణీ చేసేస్తున్నారు. మెచ్చిన విధంగా చిన్న, పెద్ద కుచ్చిళ్లతో డిజైన్ చేయించు కుంటున్నారు.







# అవాంఛిత రోమాలా?



'చపాతీ పిండితో... అవాంఛిత రోమాలు మాయం'... ఈమధ్య ఇన్‌ఫ్లుయెన్సర్లు అందరూ చెబుతున్న చిట్కా ఇది. ఇంట్లోనే చేసుకునే సులువైన చిట్కా కదా... అందరూ పాటిస్తున్నారు. దీంతో ఇది కాస్తా వైరలైంది. నాలుగు చెంచాల గోధుమపిండికి పావుచెంచా పసుపు, స్పూను వెన్న లేదా నెయ్యి, తగినన్ని పాలను కలిపి ముద్దలా చేసుకోవాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి ఈ ముద్దతో మృదువుగా రుద్దుతూ వెళితే చాలు. గోధుమపిండి, పసుపు స్క్రాబ్ల పనిచేస్తూనే.. అవాంఛితరోమాలను తొలగిస్తాయి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఆరోగ్యాన్నిస్తూనే యాక్నేని తగ్గిస్తాయి. పాలల్లోని లాక్టిక్ యాసిడ్, వెన్న/ నెయ్యి పోషణనివ్వడంతోపాటు తేమనూ అంది స్తాయి. ఎన్ని లాభాలో కదా! ఇంకేం ప్రయత్నించేద్దాం అనుకుంటున్నారేమో! కొన్నింటిని గమనించుకోవాలి. నిపుణులు అంటున్నారు. గోధుమపిండి సహజ స్క్రాబ్ల పనిచేస్తుందన్న మాట వాస్తవమే కానీ... సున్నిత చర్మతత్వం ఉన్నవారు దీన్ని తరచూ వాడితే సమస్యలనూ తెచ్చిపెడుతుంది. పసుపులోని ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ పోరాడతాయి. అయితే కొందరికి ఇది పడదు. దురద, అలర్జీలకు కారణమవుతుంది. తేమనందించే వెన్న, నెయ్యి.... యాక్నే ఉండేవారికి అవి మరింత పెరిగేలా చేస్తాయి. కాబట్టి, వీటిని గమనించుకోండి. తరవాతే ప్రయత్నించండి. □

ఆరోగ్య భాగ్యం

# ప్రైమరీ కాంప్లెక్స్



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది పిల్లల్లో కన్పించే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్. ఇది మైకో బ్యాకీరియం వల్ల వచ్చే క్షయవ్యాధి అని చెప్పవచ్చు. దీన్ని చైల్డ్‌హుడ్ టి.బి. లేదా డిస్‌పర్స్డ్ టిబి ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది గాలి ద్వారా తుమ్మినపుడు, దగ్గినపుడు వెలువడే తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది. ప్రైమరీ టి.బి. : టి.బి. బాసిల్లై శరీరంలో ప్రవేశించిన తర్వాత సబ్ ఫ్లూరల్‌గా లంగ్ టిస్యూలో ఛేంజ్స్ ఏర్పడి త్వరగా కొన్ని గంటల్లో ఇది రీజనల్ లింఫ్‌నోడ్స్ అయిన పల్మోనరీ లింఫ్ గ్రంథుల్లోకి పోయి సెటిల్ అవుతాయి. సబ్ ఫ్లూరల్ ఏరియాలో శ్వాస నాళాల చివరి భాగంలో మధ్య లోబ్‌లో ఎక్కువ బాసిల్లై రోజు నోడుల్ ఏర్పడతాయి. 12వ రోజుకి కొన్ని నోడుల్స్ ఏర్పడతాయి. 3-6 వారాల తర్వాత ట్యూబర్‌క్యులిన్ సెన్సివిటీ ఏర్పడి నోడ్యుల్ మధ్య భాగంలో కేషియస్ నెక్రోసిస్ ఏర్పడుతుంది. ఇది గ్యాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేషన్ యొక్క చిన్న ప్రాంతం అని చెప్పవచ్చు. దీనివల్ల లోబార్ న్యూమోనియా వ్యాధి లక్షణాలేర్పడతాయి. చిన్న ట్యూబర్‌క్యులస్ నోడ్యుల్‌ససపప లంఫాటిక్స్‌లో ఏర్పడతాయి. దీన్ని ప్రైమరీ ఫోకస్, పారెన్‌కైమల్ డిసీజ్, లింఫ్‌నోడ్ డిసీజ్ అని అంటారు. ప్రైమరీ ఫోకస్, ట్యూబర్‌క్యులస్ లింఫా ఆజైటిస్, రీజనల్ లింఫా డినైటిస్ మూడింటిని కలిపి ప్రైమరీ కాంప్లెక్స్ అంటారు. 95% ప్రైమరీ కాంప్లెక్స్ లంగ్స్‌లో ఏర్పడితే మిగిలిన 5% ఫారింక్స్, స్కిన్, బవల్‌లో వస్తుంది. దీన్ని మొదట ఆస్ట్రియన్ పాథాల జిస్ట్ ఘాన్ అనే శాస్త్రవేత్త కనుగొవడంతో దీన్ని ఘాన్ ఫోకస్ అంటారు. ఇది 1 సెం.మి డయా మీటరుండి లంగ్స్‌లోని లోబ్‌లో నైనా ఉంటుంది. ముఖ్యంగా ఫ్లూరా క్రింది భాగంలో ఎక్కువ. హైలర్, ఇంట్రాపల్మోనరీ లింఫ్ నోడ్స్, నరటాకియో బ్రాంఛియల్ లింఫ్‌నోడ్స్ ప్రభావితం అవుతాయి. ఇవి ఉబ్బి ఒక దానితో ఒకటి కలిసిపోయి ఒక చిననన చైయిన్ లాగా అతుక్కొని ఉంటుంది. దీన్ని మాటింగ్ అని అంటారు. ఇది చిన్న పిల్లల్లో 5 సంవత్సరాలలోపు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది 5 దశలుగా వ్యాపిస్తుంది. ✦ లోకల్‌గా ఒక భాగానికే పరిమితమవ్వడం కేషియస్ నెక్రోసిస్ వల్ల ఆ భాగం మెత్తబడి నీళ్లగా మారి కేవటీ ఏర్పడుతుంది. ✦ ఈ కేవటీ భాగం పగిలి ప్రక్కనున్న బ్రాంకస్‌లోకి పోయి ట్యూబర్‌క్యులస్ నరబాం కోమ్యామోనియ ? ఏర్పడుతుంది. ఇది బాసిల్లైలో నిండి అకూట్ ట్యూబర్ క్యులస్ న్యూమోనియా ఆ సెగ్మెంట్‌లో ఏర్పడుతుంది. ఇది చీముపడి కేవటీగా మారుతుంది. ✦ ఉబ్బిన లింఫ్ గ్రంథులు బ్రాంకస్‌పై వత్తిడి పెరగడం వల్ల లేదా కేషియస్ సెగ్మెంట్ కొలాప్స్ ఏర్పడుతుంది. ✦ ఇది రక్తం ద్వారా వ్యాపిస్తుంది. ప్రైమరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. దీని వల్ల మిలియరీ ట్యూబర్ క్యులస్ స్పీన్, లివర్ బ్రెయిన్ కిడ్నీలో ఎఫెక్ట్ అవుతుంది. దీన్ని ఆక్టివేషన్ క్షయ, సెకండరీ టిబి అడల్ టిబి ఘాన్స్ కాంప్లెక్స్ ఫైబ్రోసిస్, మరియు కాల్సిఫికేషన్‌కు గురైన పుడు జర్మన్ పల్మో నాలజిస్ట్ కార్ల్ ఎర్నెస్ట్ రానఆయంకే గౌరవార్థం రాంకే కాంప్లెక్స్ అంటారు. దీన్నే ప్రైమరీ టిబి అని కూడా అంటారు. □

# సర్వాంగాసనం..



శరీరంలోని అనేక భాగాలకు ఉపయోగపడే ఆసనం. ముందుగా యోగా మ్యాట్‌పైన విశ్రాంతిగా వెల్లకిలా పడుకోండి. రెండు చేతులని శరీరానికి ఇరుపక్కల ఉంచండి. సర్వాంగాసనం.. ఇప్పుడు నెమ్మదిగా రెండు కాళ్లను 90 డిగ్రీల కోణంలోకి వచ్చేవరకూ పైకి లేపండి. ఆపై రెండు చేతులి నడుము దగ్గర ఉంచి పైకి లేపిన శరీరానికి ఊతం ఇస్తూ నడుమును పైకి పైకి నెట్టండి. కాళ్లను నిటారుగా ఉంచి... శ్వాస తీసుకోండి. ఎలాంటి కుదుపులు లేకుండా 20 సెకన్లు అదే స్థితిలో ఉండండి. తర్వాత నెమ్మదిగా మోకాళ్లను వంచి, తుంటి ఇప్పటికే నేలపైన విశ్రాంతి తీసుకోండి. ఈ ఆసనం శరీరంలో దాదాపు అన్ని భాగాలపై ప్రభావం చూపి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది. ఎదుగుదలకు మంచిది, కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది, సెక్సువల్ సమస్యలను తగ్గిస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. గుండె సర్జరీలు అయిన వారు, తల తిరుగుడు సమస్య ఉన్నవారు, డాక్టర్ సలహాతో చేయాలి. గర్భిణులు, స్పాండిలైటిస్ ఉన్నవాటి చేయరాదు. మెరుగైన ఫలితాల కోసం ఆసనం వేస్తూనే.. కొన్ని ఆహార నియమాలను పాటించాలి.. పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు ఎలా ఉన్నాయో చూడండి. ఉప్పు, పంచదార తగ్గించండి. నీళ్ల ఎక్కువగా తాగుతూ... ఆల్కహాల్, సిగరెట్లకు దూరంగా ఉండాలి. □

# విశ్వమంతా వ్యాపించి..

వామనస్వామి, బలి చక్రవర్తిల కలయిక మహత్తరమైంది. ఆ దేవ దేవుడు అప్పుడు నరసింహుడి రూపం దాలిస్తే.. ఇప్పుడు వామనుడిలా అవతరించాడు. మహాదాత, గొప్ప బలశాలి అయిన బలి.. తన వద్దకు వచ్చిన వామనుడిని సగౌరవంగా స్వాగతించి, సత్కరించాడు. 'బ్రాహ్మణోత్తమా! ఏం కావాలో కోరుకో' అన్నాడు. వామనమూర్తి మూడడుగుల నేల ఇస్తే చాలంటే. అంగీకరించాడు బలి. 'నీ వినాశనం కోసమే విష్ణుమూర్తి మారువేషంలో వచ్చాడు. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకో!' అని గురువు శుక్రాచార్యుడు హెచ్చరించినా మాట తప్పలేదు బలి. అప్పుడు స్వామి ఒక అడుగుతో భూమండలాన్ని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించాడు. మూడో అడుగును ఆ దానశీలి. శిరసు పైనే మోపి, అధఃపాతాళానికి తొక్క టానికి సిద్ధమయ్యాడు. 'వామన జయంతి'ని కేరళవాసులు 'ఓనమ్'గా వేడుక చేసుకుంటారు. వామనమూర్తి బలిని శిక్షించే ప్రదేశానికి చక్రవర్తి ధర్మపత్ని వింధ్యావలి, ప్రహ్లాదుడు, బ్రహ్మ దేవుడు, విచ్చేశారు. బలి తన మనవడే అయినా.. అతడి అహం కారాన్ని అణచివేసిన విష్ణులీలకు ప్రహ్లాదుడు ఆనందించాడు. బలి అర్ధాంగి వింధ్యావలి మాత్రం 'స్వామీ! తాను మాట ఇవ్వకుండా కట్టుబడి, ఎలాంటి సందేహం మూడు లోకాల్నీ ధారదత్తం చేశాడు కదా! మరి అలాంటి నా భర్తను ఎలా శిక్షించావు? ఇది ధర్మమా? అని ప్రశ్నించింది. బ్రహ్మదేవుడు కూడా స్వామీ! బలిచక్రవర్తి సంపదల తృణప్రాయంగా సమర్పించే గొప్పదాత. అటువంటి బలిని శిక్షించటం న్యాయమా? అని సందేహాన్ని వ్యక్తం చేశాడు. అప్పుడా పరంధాముడు ప్రసన్నవదనంతో ఎవరిపై నేను కరుణ చూపాలని అనుకుంటానో.. ముందుగా వారి సకల సంపదలను హరించేస్తాను. సంసార సంబంధమైన మైకంలో పడి ఎవరు లోకాన్నీ, నన్ను దిక్కిస్తారో అతడు అనేక జన్మలెత్తి అవస్థలు పడతాడు. ధనం, వయసు, రూపం, విద్య, బలం, ఐశ్వర్యం, కర్మల వల్ల వచ్చే గర్వాన్ని చుడండి, ఎలాంటి మాలిన్యం లేనివారిని రక్షిస్తాను. నన్ను నమ్ముకున్న ఎన్నడూ లోభం, అభిమానం, సంసారం, వైభవం అనే వాటి వలన చెడిపోరు అని స్పష్టం చేశారు. తాను బంధించినా బలిచక్రవర్తి కోపోద్వేగాలకు లోను కాకుండా నిశ్చలంగా నిలబడటాన్ని చూసి విష్ణుమూర్తి హర్షించాడు. ఆ దానవాగ్రజుని భవిష్యత్తులో దేవ లోకానికి అధిపతి అయిన దేవేంద్రుణ్ణి చేస్తానన్నాడు. బలిచక్రవర్తి దానవుడైన దేవదేవుడిపై అపార భక్తిని చూపినందుకు స్వామి కృపకు పాత్రుడయ్యాడు. అందుకే సప్తచిరంజీవుల్లో అశ్వత్థామ, వేద వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడితో పాటు బలి చక్రవర్తికి కూడా ఆ పరమాత్మ చోటు కల్పించాడు. □

ఆధ్యాత్మికం

# కరకరలాడే ఖజ్రాలు



గుజరాతీల ఖాఖ్రా గురించి విన్నారా! చాయ్ తాగుతూ రెండు ఖాఖ్రాలు తింటే ఆ కిక్కే వేరనిపిస్తుంది. ఇంతకీ క్రిస్పీగా, క్రంచీగా ఉంటే వీటినెలా చేస్తారో తెలుసా.. రెండు కప్పుల గోధుమపిండి, , పావు కప్పుల శనగపిండి ఉప్పు రుచికి సరిపడా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద ఒకటిన్నర చెంచా, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, పావ్‌బాజీ మసాలా టేబుల్‌స్పూన్, మెంతి ఆకుల పొడి, కారం చెంచా చొప్పున, పసుపు.. జీలకర్ర పసుపు చెంచా చొప్పున తీసుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రలో గోధుమపిండి, శనగపిండి, నూనె, తగినన్ని నీళ్ల, పావ్ భాజీ మసాలా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద, ఉప్పు, మెంతి ఆకుల పొడి, కారం, పసుపు, జీలకర్ర వేసి.. చపాతీపిండిలా మళ్లీ మళ్లీ కలపాలి. మెత్తగా అయ్యాక.. ఓ పావుగంట పక్కనుంచాలి. దీనితో పల్చటి రొట్టె చేసి.. దాని మీద టిఫిన్ బాక్స్ మూతతో అవసరమైతే గుండ్రంగా వస్తాయి. వాటిని పెనం మీద నూనె వేయకుండా శుభ్రమైన వస్త్రంతో అవసరం అయితే చక్కగా కాలతాయి. కరకరలాడే ఖజ్రాలు రుచిలో వారెవా అనిపిస్తాయి. ఓసారి చేస్తోంది కదూ! □

# 'హరి హర వీరమల్లు' నుంచి సాంగ్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్. ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న హరి హర వీర మల్లు చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మాట వినాలి అంటూ సాగే



మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే మాట వినాలి లిరికల్ వీడియోతో హరి హర వీర మల్లు సంగీత ప్రయాణం మొదలైంది. వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో మాట వినాలి గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం మరియు వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన మాట వినాలి పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఇక పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హృదయపూర్వకంగా ఆలపించి ఈ పాటకు మరింత అందాన్ని జోడించారు. తనదైన గాత్రంతో మొదటి నుండి చివరి వరకు శ్రోతలను కట్టిపడేసేలా చేశారు. హరి హర వీరమల్లు చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో మాట వినాలి, తమిళంలో కెక్కనుం గురువే, మలయాళంలో కేల్క్కనం గురువే, కన్నడలో మాతు కేలయ్యా, హిందీలో బాత్ నీరాలిగా విడుదల చేశారు. కీరవాణియొక్క అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. హరి హర వీరమల్లుచిత్రం 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అణగారిన వర్గాల కోసంఅన్యాయంపై పోరాడే యోధుడు కథగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు.

# జీవితంలో జ్ఞాపకంలా 'గాంధీ తాత చెట్టు'

దర్శకుడిగా ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్‌ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం యూనిట్ బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు సుకమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ, సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మొహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మూడు గంటలు మనుషులను కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేయగలిగితే ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గిపోతుందని భావిస్తాను. ఎంటర్‌టైన్‌మెంటే మేసేజ్‌గా ఫీలవుతున్నాను. సినిమా అంటే బిజినెస్.. ఇన్వెస్ట్ చేసిన ఏదైనా బిజినెసే.. సినిమా కూడా అంతే.. ప్రేక్షకులను ఆనందింపజేయడమే నా దృష్టిలో సందేశమే. అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా చేయడం అదృష్టం. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, సినిమా చూసిన తరువాత ఇంటెన్సిటి సినిమాల్లో అందరి నటన చూసి ఇది డబ్బులు తెచ్చే సినిమా అనిపించింది. ముఖ్యంగా సుకృతి నటన చాలా బాగా చేసింది. పెద్ద ఆర్టిస్ట్‌లా, అనుభవం ఉన్న ఆర్టిస్ట్‌లా సుకృతి చేసింది. అందరికి చిన్నారి చేతన, లిటిల్ సోల్జర్స్ సినిమాలను గుర్తుచేస్తుంది. ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలతో కలిసి చూడాలి. అందరి హృదయాలను హత్తుకునే సినిమా ఇది. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా లెవల్‌లో రీచ్ అవుతుంది అనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, ఈ సినిమాను ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టకుండా చూశాను. ఈసినిమా నాకెంతో బాగా నచ్చింది. సుకృతి పర్‌ఫార్మెన్స్ ఎక్స్‌టార్డనరీగా ఉంది. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అన్నారు. సమర్పకురాలు తబితా సుకుమార్ మాట్లాడుతూ, సుకృతి ఇంత బాగా నటిస్తుందని నాకు తెలియదు. తాను మంచి సింగర్ అని తెలుసు కానీ నటిస్తుందని అనుకోలేదు. ఈ సినిమాను ఫెస్టివల్స్‌కు వెళితే చాలు అనుకున్నాను. అవార్డులు వచ్చిన తరువాత అందరూ అప్రిషియేట్ చేస్తుండటం చూసి సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్, రవి సపోర్ట్‌తో విడుదల చేస్తున్నాం. సుకృతిలోని నటనను పద్మ వెలికి తీసింది. తొలిరోజు సుకృతి నటన చూసి ఎంతో ఆనందంగా ఫీలయ్యాను. సినిమాలో మిగతా నటీనటులు కూడా బాగా చేశారు. ఇప్పటి వరకు ఈ సినిమాను ఎన్నో సార్లు చూశాను.



# 'ఎసిఇ' గ్లింప్స్ విడుదల

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఎసిఇ' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగిబాబు, బి.ఎస్. అవినాష్, దివ్యపిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలకపాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్ ఫుల్ మ్యూజిక్‌తో 'ఎసిఇ' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీఇచ్చింది. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్, ఆర్ట్ డైరెక్టర్ ఎ.కె.ముత్తు నిర్వహిస్తున్నారు. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది. మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు, విజయ్ సేతుపతి పుట్టిన రోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇది అభిమానులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్‌గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్‌గా నడుస్తూ, హైఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది. ఈ విజువల్స్ ఎంటర్‌టైన్మెంట్, యాక్షన్‌తో కూడిన సినిమాను సూచిస్తాయి, అభిమానులు విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్ పాత్రను పోషించడం ఆసక్తిని రేకెత్తించింది. తన విలక్షణమైన నటనా ప్రతిభకు పేరుగాంచిన విజయ్ సేతుపతి భారతీయ ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడమే కాకుండా చైనాలో కూడా అంతకు మించి భారీ అభిమానులను సంపాదించుకున్నారు.



# అన్నపూర్ణ స్టూడియోస్‌కు 50యేళ్లు

రోడ్లే లేని రోజుల్లో నాన్న ఇక్కడికివచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నిషియన్స్, కొత్త ఆర్టిస్టలు, కొత్త డైరెక్టర్స్‌కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి అన్నారు కింగ్ అక్కినేని నాగార్జున. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 యేళ్లు అయిన సందర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ ప్రత్యేక వీడియోలో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైయింది. నాన్న ప్రతి సక్సెస్ ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ వున్నారని ఆయన బిలీఫ్. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్‌కి వచ్చినప్పుడల్లా అమ్మ నాన్న ఇక్కడే వున్నారని పిస్తుంది. ఇక్కడ ప్రతి ప్లేస్ వారి ఫేవరేట్ ప్లేస్. అన్నపూర్ణ స్టాఫ్‌ని మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు. 50 యేళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత ప్రతి సంక్రాంతికి అమ్మ నాన్న అన్నపూర్ణ ఫ్యామిలీతో కలసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది. లైఫ్‌లో నాకు, మా పిల్లలకు, నాన్న పెద్ద ఇన్స్పిరేషన్. మా ఫ్యామిలీ ఒక్కరికే కాదు బయట చాలా మందిని కలసి నప్పుడు నాన్న గురించి ఎంతో పాజిటివ్‌గా మాట్లాడతారు. ఆయన లైఫ్ పెద్ద ఇన్స్పిరేషన్ అంటూ వుంటారు.



ఏయన్నార్ లివ్స్ ఆన్. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు నాగార్జున.

# 'వాషింగ్టన్ సుందర్' ఫస్ట్ లుక్ పోస్టర్

ఎస్ ఎస్ మూవీ కార్పొరేషన్ పతాకంపై సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రం "వాషింగ్టన్ సుందర్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను జాతి రత్నాలు దర్శకులు అనుదీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సత్య మాట్లాడుతూ, ఇదొక వెరైటి యాక్షన్‌తో కూడిన ఫన్ ఎంటర్‌టైనర్ మా చిత్ర పోస్టర్‌ను అనుదీప్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మా సినిమాను అన్ని హంగులతో మార్చి నెలలో రిలీజ్ చేయాలను కుంటున్నాం అన్నారు. సత్య వినుగొండ, అనుశ్రీ, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: నందన్ రాజ్ బొబ్బిలి, డి ఓ పి: మధు బసిరెడ్డి, ఎడిటర్:శ్రీ మెనుగ, కొరియోగ్రఫీ: గణేష్ స్వామి, ఫైట్స్ :యాక్షన్ మల్లి, నందు మాస్టర్, పి ఆర్ ఓ: బాసింశెట్టి వీరబాబు, కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సత్య వినుగొండ.




# 'సంక్రాంతికి వస్తున్నాం' సూపర్ డూపర్ హిట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరినీ అద్భుతంగా అల రించి, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజ యాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సంద ర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతర సెలబ్రేషన్స్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సంక్రాంతికి వస్తు న్నాం సక్సెస్ వన్ అఫ్ ది హ్యాపీయస్ట్ మూమెంట్ ఇన్ మై కెరియర్. కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువుచేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్, లవ్ చేసిన తెలుగు ఆడియన్స్, ఫ్యాన్స్ సక్సెస్. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకుల విజయం అన్నారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మేము ఊహించిన దాని కంటే సినిమాని ఎక్కువ స్థాయికి తీసుకెళ్ళిన ఆడియన్స్‌కి నా పాదాభివందనాలు. ఈ రోజు నాకు ఎనిమిది సక్సెస్‌లు అంటు న్నారు. ఆడియన్స్ సపోర్ట్ లేకపొతే నాకు ఏ విజయం వచ్చేది కాదు అన్నారు. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులు థాంక్ యూ. ఎన్టీఆర్ ఆర్ట్స్ హరికి థాంక్స్ చెప్పాలి. ఆ రోజు ఆయన పటాస్ సినిమా చూపించకపొతే ఈ రోజు అనిల్‌తో జర్నీ వుండేది కాదు. ఈ సినిమా మా ప్రాబ్లమ్స్ అన్నీ తీరుస్తుందనే షూటింగ్‌లో చెప్పేవారు. ఆయన మాటనిజమైంది. థాంక్ యూ అనిల్. వెంకటేష్ నిర్మాతల హీరో అన్నారు.



## పూజా హెగ్డే న్యూ లుక్



# 'గేమ్ ఛేంజర్' పైరసీ నిందితుడి అరెస్ట్

రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ సినిమాను పైరసీ చేసి ప్రదర్శిస్తున్న ఏపీ లోకల్ టీవీ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పోలీసులకు థ్యాంక్స్ చెప్పారు ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. ఈ విషయంలో పోలీసులు వెంటనే స్పందించడం సంతోషంగా ఉందని, మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేయాలని ఎస్ కేఎన్ కోరారు. గేమ్ ఛేంజర్ పైరసీ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే చిత్ర పరిశ్రమ నుంచి మొదటగా ఎస్ కేఎన్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. కొన్ని నెలలపాటు వేలాది మంది కష్టపడి రూపొందించిన సినిమాను ఇలా పైరసీ చేసి ప్రదర్శించడం హేయమైన చర్య అని,పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ మీద ఆధాపడిన ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ తీవ్రంగా నష్టపోతారని ఎస్ కేఎన్ ట్వీట్ చేశారు. ప్రభుత్వాలు దీనిపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎస్‌కేఎన్ సోషల్ మీడియా పోస్ట్‌కు నెటిజన్స్ స్పందించారు.



# 'పట్టుదల' ట్రైలర్ విడుదల

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకాప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'పట్టుదల' సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ట్రైలర్‌లో తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో చేస్తున్న పోరాటాలు, అజిత్, చార్మింగ్ బ్యూటీ త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బురపరుస్తున్నాయి. మరో వైపు యాక్షన్ కింగ్ అర్జున్ ఓ వైపు జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతరపాత్రల్లో మెప్పించనున్నారు. ఓంప్రకాష్ విజువల్స్ సినిమా లుక్‌ను పూర్తిగా మార్చేయటమే కాదు, బిగ్ స్క్రీన్‌పై సినిమా చూడబోతున్న ప్రేక్షకులకు పట్టుదల సినిమా ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుందనిపించేలా ఉంది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్‌స్టార్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో, బీజీఎంతో ఆకట్టుకున్నారు. ఇప్పటి వరకు పట్టుదల సినిమాపై ఉన్న అంచనాలు ఈ ట్రైలర్‌తో పీక్స్‌కి చేరుకున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్, గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్).







## ప్రతి నెల మూడవ శనివారం

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపును
అందుకుందాం. ప్రతి నెల మూడవ శనివారాన్ని
'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' దినంగా పాటిద్దాం.

పరిశుభ్రం ఆరోగ్యం
ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు

**మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందాం.**





## 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలు

- ఇంటింటి నుంచి 100% చెత్త సేకరణ
- చెత్తను 100% తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడం
- ఘన వ్యర్థాలను 100% శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం
- తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం
- చెత్త కుప్పలు లేని సమాజం
- 100% వాడుక నీటి నిర్వహణ
- 100% ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలు

జారీ చేసినవారు : స్వర్ణ ఆంధ్ర కార్పొరేషన్

**ప్రజలారా రండి! 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాల సాధనలో ప్రభుత్వానికి సహకరించండి**

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.